SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

చలపతిరావు, నందిరాజు

లోకతంత్రము

ఏలూరు, 1919

Record no. 275

Calapatirāvu, Nandirāju

Lōkatantramu

Ēlūru, 1919

Record no. 275

Bibliographic Record Target

చలపతిరావు, నందిరాజు.

లోకతంత్రము / నందిరాజు చలపతిరావు.- ఏలూరు : మంజువాణీ ముద్రాక్షరశాల, 1919.

(1), 157 p. ;18 cm.

Record no. 275

Calapatirāvu, Nandirāju.

Lōkatantramu / Nandirāju Calapatirāvu.- Ēlūru : Mañjuvāṇī Mudrākṣaraśāla, 1919.

(1), 157 p. ;18 cm.

Record no. 275

వచనకావ్యము

లోకతంత్రము.

69

నందిరాజు చలపతిరావు.

ఏలూరు.
మంజువాణీ ముద్రాక్షరశాల,
1919

[వెల రు. ౧.

పీఠిక.

గ్రంథమునకుఁ బీఠిక వ్రాయుట కవిసంప్రదాయమైనది. లోకతంత్రమనఁబడెడు నీగ్రంథము స్వకల్పితమని నాతలంపు. ఇట్టిగ్రంథములాంధ్రవాఙ్మయమునకు ముఖ్యాలంకారములని నాయూహ.

ప్రజాధర్మబోధక గ్రంథములావశ్యకమందురేని లోకతంత్ర మట్టిదని నానమ్మకము. సాంఘికపరిణామవిమర్శన మావశ్యకమందురా లోకతంత్రమాపనినిఁజక్కగా నెరవేర్చినదనియే నాతలంపు. వాఙ్మయముహాస్యరసానుప్రాణితము కావలెనందురా లోకతంత్రమందది యౌచితి మీరకుండఁ బోషింపఁబడినదని నేనందును. కవులకు స్వతంత్రత యేనమ్రితయందురా నేనును సంతసించెదను.

ఇదినవలయా, కేవలగద్యప్రబంధమా, మిశ్రమా, యిది యేదోక్రొత్త ఫక్కిగానున్నదందురా, నేనేమియుఁదర్కించను.

గ్రంథమందలి 4 ప్రకరణములు జదివి యింకను రుచిగొల్పుట లేదందురా, కడదాఁకఁ జదువమనను.

ఓపికలేక గ్రంథమసలు చదువకుండఁగనే బాగుండలేదందురా, నానమస్కారము. ఇదియే పీఠిక.

ఇట్లు సుజనవిధేయుఁడు,
నందిరాజు చలపతిరావు.

లోకతంత్రము.

ఆకసమున చిల్లులుపడునట్లు మ్రోతలిడుచు రైలు గంటకు నలుబదియైదు మైళ్ళవేగమునఁ బర్వెత్తుచుండెను. గవాక్షములనుండి చూచినకొలఁది దగ్గరనున్న చెట్లు చేమలు, గిఱ్ఱున తిరుగుచు రైలు వేగమునఁ దారుమారులగుచుండెను. క్రింద వంతెన వచ్చుటచేతఁ గాఁబోలు క్రొత్తఁగా గఱ్ఱుమని ధ్వనియొకటి వినవచ్చెను. అప్పుడు రైలులో నొకరిమాట మఱియొకరికి వినఁబడదు. ఇట్లనుకొనునంతలో రైలు మంచిప్రదేశమున నడచుటకారంభించెను. అప్పుడదివరకు స్థలముచాలక త్రొక్కిటలాడుచుండు వారెట్లో యొదిగికూరుచుండిరి. నాప్రక్కనున్న ప్రకాశరాయుఁడొకఁ డొయ్యారముగా లంకపొగాకు చుట్ట నంటించెను. ఆయనకు దక్షిణమునఁ గూర్చుండిన కాశీయాత్రకై బయలుదేరిన పూర్వసువాసినియొకతె ‘నాయనా, నాకు పొగపడదు, నీవు యిలావస్తా, బాబూ’ అని వినయముగా ననఁగానే యాతఁడు “పోనీలేండి ఆర్పివేస్తాను. మునుపు నాకిది అలవాటే లేదు. ఈమధ్య మన్యములో కలపవర్తకమునకుఁ బోయినప్పుడచ్చటి వారు మన్యపుజ్వరమునకు విఱుగుడుగా దీనిని నేర్పినారు. ఇది మంచిఅలవాటుగాదు” అని చుట్ట పారవేసెను. అందులకావిడ ‘బాబూ, నీకెంతకష్టముగానున్నదో!” అని తనమాటలో

నుండి గోధూమప్రసాదమును కమికేఁడు చేతఁబెట్టెను. అతఁడు దానిని దోసిట గ్రహించి కన్నుల నద్దుకొని దగ్గిర గూరుచుండి యున్న పదిమందికిని పంచిపెట్టుచుండఁగా నొక స్మార్తుఁడది గ్రహించి మఱియొకనికిఁ బెట్టెను. "మీరేల తినరాదని" ప్రకాశరాయఁ డడుగఁగా నాస్మార్తుఁడు చెప్పుచున్నాఁడు. "నేనెప్పుడు రైళ్ళమీద ప్రయాణముచేసినను స్నానసంధ్యాది. నిత్యవిధులు దీర్చక మంచినీళ్ళైన ద్రావను. ఇందులోఁ జండాల సంపర్కమున్నట్లుగూడ ననుమానముగా నున్నదనెను" ఆమాటలను కొంచెముదూరమునఁ గూర్చుండి యప్పుడే భగవద్గీతాపారాయణమును ముగించిన యొక నవనాగరకుఁడువిని మెల్లఁగా లేచి వచ్చి యీస్మార్తున కభిముఖముగాఁ గూరుచుండి జేబులోనుండి తీసి యొక కరపత్రమాతని కేలనిడెను. అదిచూచి యాతఁడు "లోకము భ్రష్టమయిపోవుచున్నది. ఇంకనెప్పుడో యనుకొనిన వర్ణసాంకర్యమిప్పుడే జఱుగుచున్నది" అనెను. అందులకా నవనాగరకుఁడు మందస్మితముసేయుచు "శాస్త్రిలవారూ ఇప్పటికి పదియేనువత్సరములక్రిందటనే పంజాబురాష్ట్రమున నిమ్నజాత్యుద్ధరణ సంఘములు బయలుదేరి యెంతో మహోపకార మొనర్చుచున్నవి. మన యాంధ్రదేశ మన్నిఁటికంటె వెనుకఁబడియుండుటచేత నేఁటికట్టి సంఘమొకటి భగీరథప్రయత్నమున స్థాపింపఁగలిగినారము. తమబోటి పెద్దల సానుభూతి యావశ్యకము. తోచినంతచందా నీయవచ్చును. నిర్బంధములేదు" స్మార్తుఁడా యీపల్కులువిని "నాయనా, నిమ్నజాతులనఁగా ఛండాలురేనా" అని రోషకషాయితేక్షణుఁడయి యడిగెను. శాంతమనస్కుఁడై మందస్మితము జేయుచు నాగరకుఁ డిట్లనుచున్నాఁడు. "ఛండాలురనగా మాలమాదిగలు మున్నగు నంత్యజులు, వీరిని

మనముద్ధరింపవలయును వారికి విద్యాబుద్ధులు చెప్పి వారిని బాగుచేయవలయునను ధృఢసంకల్పముతో నొకసంఘమును సంస్థాపించితిమి. నేనిప్పుడా దైవసందేశమును వ్యాప్తిజేయుటకొఱకే బయలుదేరితిని" స్మార్తుఁడు 'కలౌ పంచసహస్రాణి, జాయతేవర్ణసంకరః' అను కారికను పఠించి 'నాయనా, నీవె వరిచిన్నవాఁడవు' అని ప్రశ్నించెను. అందుకా నాగరకుఁడు తాను నియోగిశాఖాబ్రాహ్మణుఁడనియు, చెన్నపురీరాజధానీ విశ్వవిద్యాలయపు పట్టపరీక్షయందుఁ గృతార్థుఁడయి గవర్నమెంటు ద్యోగమునుండి యుపకారవేతనమును గొనుచుండెననియుజెప్పఁగా నతఁడు "నాయనా మీరేల యిట్టిపనిని పైబెట్టుకొంటిరి. అంత్యజాతులనుండి వెలువడు మాంద్యము మనల నావరించియుండు పరిధిని మైలపఱచును" అని మొగము చిట్లించెను.

పయిని బల్లపై గూర్చుండియున్న వార్ధిరుఁడొకఁడీ ప్రసంగమును వినుచున్నవాఁడు గావున "అయ్యా, శాస్త్రిలవారూ, విద్యావివేకాదులు లేనిహేతువున నిమ్నజాతులకుత్తేజము కొఱవడియున్నది. వారిని కొంచెముకొంచెముగా నభివృద్ధిలోనికిఁ దెచ్చితిమేని, వారును సన్మార్గులగుదురు. వ్యవసాయముచేయు బ్రాహ్మణులు మాలపాలేరు లెగరవేయు కుప్పకట్టలు చేతఁగొనుచున్నారు. శిష్టులై త్రికాలసంధ్యావన్దనాదులచే పవిత్రీభూతులనుకొను వైశ్యులు మాలవానిచేతిలో వెచ్చము వేసి వానిచేతినుండి నాణెములను గొనుచున్నారు. ఏనాఁడు కలియుగాది 5000 నిండినవో మార్కండేయమహామునియొక్క యమోఘవాక్కు ఫలించినది. వర్ణసాంకర్యము కానేమైనది. ఇది సాంకర్యముగాదు. సాంఘికసమ్మేళనము. పాఠశాలలలో నేండ్లతరబడి వర్ణవిచక్షతలేక యనేకులు కలసిమెలసి కూర్చుండి వర్ణహీనుఁ

డయినను బుద్ధివిలసితుఁడగు గురువుదగ్గర శుశ్రూషఁజేయుచున్నారు. ఆసుపత్త్రిలలో నందఱేకవిధమున మందునీళ్ళను ద్రాగుచున్నారు. రైళ్ళలో గంటలకొలఁదిగా నన్నిజాతులవారు కలియికగాఁ గూర్చుండి ప్రసంగించుచున్నారు. అందఱునేలు జార్జిప్రభు వొక్కఁడే, ఎల్లజనులు మాటలాడుభాష యింగ్లీషు. ఇట్లు వివిధవర్ణముల నేకముజేయు సాంఘికాచారములు దైవబలమున నట్లు నిర్వ్యాఘాతముగాఁ గొనసాగుచుండ నాఘాటి నాపఁగలవాఁడెవ్వఁడు. ఇంక నీశాస్త్రిలవారు కొంచెము బింకముగా నున్నారుగాని మావయిపులశాస్త్రిలందరు చల్లచల్లగా మాతోపాటువారైనారు'' ఈపల్కులు విని యాస్మార్తుఁ డిట్లనుచున్నాఁడు.

అవునయ్యా, ఇప్పుడింగ్లీషు చదువుకొనువారి యూహాలన్నియు నిట్లేయున్నవి. ఏవాడచిలుక యావాడపల్కులు వలుకును. మేమందఱము చదువుకొనిన చదువునుబట్టి మాతలంపులు, మాయాచారము లేర్పడుచున్నవి. మాచదువులతోపాటాచారములుగూడ గురూపదిష్టములుగా నుండెను. ఇప్పటివారికి చదువువచ్చినను, సత్ప్రవర్తనముమాత్ర మలవడుటలేదు. ఇందువలని నష్టములు ముందుముందుగాని మీకు తెలియవు. మాబోంట్లను ఛాందసులని మీరు వేళాకోళముచేయుటయు, మీరు పరమచ్ఛాందసకృత్యములు చేయుచుండుటయుఁ జూడఁజూడ మీరు మాటకును జేఁతకును గల నిర్బంధైక్యమును బాటించనట్లు తోఁచుచున్నది. మాబోటివారే నవద్వీపమునకో పోయి 25, 30 వత్సరములు వచ్చుపర్యంత మచ్చట విద్యావ్యాసంగమొనర్చి, అటుపైని గురుదక్షిణ సమర్పించి, స్వగృహమున కేగి, అప్పుడు పెండ్లియాడి గార్హస్థ్యమును యథాశక్తి నిర్వర్తించుచున్నారు. ఇక మీరో 12, 16 వత్సరముల ప్రాయముననే పెండ్లాడి 20

వత్సరములకే సంతానవంతులై లెక్కలేనియినుముల గుడుచుచున్నారు. మీకు కోపమువలదు గాని, మీకిప్పుడు 30 సంవత్సరములకంటె నెక్కువవయస్సులేదుగదా, అప్పుడే మీతల యేకువలె తెల్లఁబడెను. ప్రాణములు నేత్రాబ్జములయందు గూడుకట్టుకొని మాబోంట్లను బరిహసించుటకే నిలిచియున్నవి, ఇఁక మీరు చెప్పు నీతులు, చేయు గంభీరోపన్యాసములు జూడఁగా కోటలు దాటిపోవును. స్త్రీలకు బాల్యవివాహనిషేధము, విధవలకు పెండ్లి, స్త్రీలకు రజస్వలానంతరవివాహము, ఇంతే. పురుషులనుగూర్చిన నిబంధన లిచ్ఛాపథ్యములు. ఏటేట సభలు తీర్మానములు, తీర్మానగ్రంథములు, ఆచరణములో పెట్టుటకు మునులమ్మకు లొంగినవారు కొందఱు, అభిప్రాయములు మార్చుకొన్నవారు కొందఱు, ఉదాసీనభావము వహించినవారు కొందఱు, ఎక్కడనయిన నాబోటివారిని జూచిన పరిహాసములుచేయుటలోమాత్ర మేకీభావము. నాయనా, నాకీచిత్రములన్నియు దెలియును నన్నేల కదలిపెద్దరు.

శ్లో॥ సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్యచ
పతంతిపితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః॥
శ్లో॥ దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః
ఉత్సాద్యంతేజాతిధర్మాః కులధర్మాశ్చశాశ్వతాః॥

ఈభగవద్గీతా శ్లోకములు వర్ణసాంకర్యము కులధ్వంసమునుగూర్చి చెప్పఁబడినవి. వీనితత్త్వము నాలోచింపుఁడు. ఇప్పటియాచారలోపములు కొన్ని నిర్వర్తింపదగినవియేకాని, మీనూతనాచారములు పునాదిలేనివై, ప్రాచీనాచారములు నిలిచినంతకాలమైన నిలుచునట్లుగాలేవు. "శాస్త్రిలవారూ! మీరు

ప్రాచీన నవీన పద్ధతులను పరిశీలించువారుగా గాన్పించుచున్నారు. తమ నివాస మే గ్రామము" అని వాగ్ధీరుఁ డడిగెను.

"మాది అమరావతి. నాపేరు బులుసు కృష్ణయ్య అంటారు' అని చెప్పునప్పటికి నచ్చటివారందఱు 'నేడు సుదినము, తమదర్శనము ప్రాప్తించినది' అనిరి. నిమ్నజాత్యుద్ధారకుఁడు మందహాస సుందర సదయావలోకంబున, "శాస్త్రులవారూ, తమవలన భగవద్గీతా భాష్యమును విన కుతూహలము గలదు. మీరు మాగృహము పావనముచేయవలయునని" ప్రార్థింపఁగా, నాతఁడు నేనిప్పుడు బరోడా సంస్థానమునకు బోవుచున్నాను. ఇప్పుడచ్చట వివాహవిషయమునుగూర్చిన మహాజనసభ యొకటి జఱుగనయియున్నది. అదిగో నేనిప్పుడు దిగవలసిన స్టేషను సమీపించుచున్నది.

అనునంతలో "చుట్ట, బీడి, సిగరెట్, పొడుము, అగ్గిపెట్టెలు" అని ఇంజనువయిపునుండి యొకఁడును 'కమలా రే, కమలా" అని యొకఁడును "అరఁటిపండ్లు, అరఁటిపండ్లు, సోడా, లిమనేడ్, జింజరేలు, తాజామిఠాయి, గరమ్, గరమ్, లాడూ పకోడీలు," అని వివిధవిధధ్వను లొక్కపెట్టున కోలాహలముగా వినఁబడెను. శాస్త్రులవారు లేచి చేతిసంచి తీసికొని శాలువ సవరించికొని, పాదరక్షలు గొడుగుఁ గొని బండిదిగెను. వారిరాకకయి నిరీక్షించియున్న వారాయనను కుశలప్రశ్నపూర్వకముగ స్వాగతమిడుచుఁ దోడ్కొనిపోయిరి.

రెండవ ప్రకరణము.

మాబండిలోనివారిలో ననేకులు దిగిరి. క్రొత్తవారనేకు లెక్కిరి. నిమ్నజాత్యుద్ధారకుఁడు కానుపించలేదు. రైలు బెడబొబ్బలువెట్టుచు మదగజఘీంకారములతో త్రాచుపామువలెఁ బర్విడసాగెను. నేను కూర్చుండియున్న బల్లకెదురుగా నొకబాలికయు, ఆమెదరి నొక వయోవృద్ధుఁడు వచ్చికూర్చుండిరి. ముత్తెములవంటి యాబాలిక పలువరుస యామె మందహాస సుందరవదనారవిందమున కెంతయు వన్నెవెట్టుచుండెను. సోగదేఱ కలువకన్నులు కాంతివిలసితములయి చూపఱనాకర్షించుచుండెను. "ఈమె లేజవరాలు" అని తెలుపు ప్రచురపత్రికవలె యావచ్ఛరీరము నూతనవికాసముతో వికసించుచుండెను. ఈ 'సొగసుగత్తె యెవ్వతెయో' యని యాలోచించుచున్న వాఁడుబోలెఁ బయిబల్లమీఁదనున్న వాగ్ధీరుఁడు క్రిందకి దిగి యామెవంకఁ దేఱి పాఱజూచెను. ఆమెయందే దృష్టియుంచిన నాపయి నొకక్రీఁగంటి ప్రసారమును గటాక్షించి [illegible] చుఱచుఱ పాఱజూచి, యోచిన ప్రేమతో మఱల నొక్కసారి యాయిందీవరాక్షివంకఁజూచి వెనుకకు వెడలి యామె కెదురుగా నుండునట్లు గూరుచుండెను. నాకు సమీపముననేయున్న యాత్రార్థిని యామెను తనదగ్గరఁ గూర్చుండబెట్టుకొని 'అమ్మాయీ, నీపేరేమి' అని యడిగెను. అందులకా యర్ధేందునిటల 'లలిత' యని బదులు చెప్పి యూరకుండెను. ఆకారమునకు వన్నెవెట్టు పేరుగూడ వినుటకు మనోజ్ఞముగానుండెను. ఇట్టి పేరు పెట్టఁగల జననీ జనకులు నాగరకులయియుందురని తలంచితిని.

'ఆయన నీ కేమి కావలె' నను వృద్ధాంగన కా లలితాంగి 'మా పినతండ్రిగారు' అని ప్రత్యుత్తర మొసంగి యూరకుండెను. అవ్యక్తమాధురీధురీణములయిన యాకల్కి పల్కులను వినవలెనను కుతూహల మచ్చటివారి కందఱకు నొక్కుమ్మడి యుద్భవించినట్లు వారి మొగము కవళికలనుబట్టి తెలిసికొంటిని కాని యామె మితభాషిణిగా నగపడెను. అదిగాక యిదివర కడుగఁబడిన ప్రశ్నములు దీర్ఘవచోమృతధారలను గురిపించు నవకాశము గలిగించునవి కావు. వాగ్ధీరుఁడు లలిత పినతండ్రితో 'అయ్యా, మీ కొమార్తెకు హూణవిద్యను జెప్పించినారా' అని యడుగఁగా నాతఁడు 'లేదు, సంస్కృతాంధ్రములు చెప్పించుచున్నాము. ఇంకను యింగ్లీషు చెప్పింపలేదు. కొలఁదికాలముక్రిందటనే మాయూరిలో నున్నత స్త్రీవిద్యా పాఠశాలను స్థాపించినారు. స్త్రీవిద్యాసమస్య చాల చిక్కులతో గూడి యున్నది. కొన్నియెడల విద్యావ్యాప్తి సౌఖ్యప్రదముగా లేదు. ఇది సందిగ్ధసమయముగా నున్నది. సాంఘికపరిణామకాలము లట్లేయుండును. స్త్రీలవిద్య వారి యత్తవారింటి సంప్రదాయమును బట్టి లాభనష్టములను పొందుచున్నది. బాలికను గాన విద్యారహస్యవేదినిఁ జేసితిమా, పురుషుఁడందులకు విముఖుఁడా యేని నావిద్య కంతరాయము కలుగును. కవిత్వప్రచారమున నారితేరిన స్త్రీలు, పతి కందు రుచి లేదేని యెంతయో ఖేదభాజను లగుచున్నారు. అదిగాక నవీన విద్యామార్గము దుష్పథముగా నున్నది. పురుషులకును స్త్రీలకు నేకపాఠపుస్తకములు, ఏకశిక్షావిధానము లెన్నటికిని పనికిరావు. గర్భధారణము, సత్సంతానమును గనుటయే స్త్రీకి పరమావధిగానుండని దేశముల

యందు గల ముప్పు లిప్పటి ప్రపంచ వార్తాపత్రికా పాఠకులగు మీకు విశదమేగదా"

ఈపల్కులను పినతండ్రి చెప్పునప్పుడు లలిత వినయభారముచేత వంగిపోయిన దీమె యనునట్లు తల కొంచెము వాల్చి నిశ్చలదృష్టితో జూచుచుండెను. స్త్రీవిద్యా విషయమును గూర్చి యిట్టి సదాలోచనములు దేశమెల్లెడలఁ గలుగుచుండుట వలన భావికాలము శుభదాయకముగా నుండఁగలదను నాశతో నేను శ్రద్ధగా వినుచుంటిని. అమాయికునివలె నున్న లలిత పినతండ్రి మహాధీశాలి యని యచటివారెల్ల చిటికెలోఁ గనిపెట్టిరి. తత్క్షణమే యాతఁడు గూర్చుండుట కెక్కువ తావొసంగఁబడెను. వాగ్ధీరుఁడాతని పల్కులను శ్రద్ధాళువయి వినుచు 'అయ్యా, తమ పల్కు లతిమధురముగా నున్నవి. తాము ప్రాక్ పశ్చిమ ఖండములయందలి విద్యాప్రణాళికను పరీక్షించినవారుగాఁ దోఁచుచున్నారు. అవధానులము. ఇటు తిరిగి, ఉండండయ్యా, అనవకండి, వారు మహోపన్యాసము జేయుచున్నారు. అని ప్రజల నదవు చేయుచుండెను. అంతట నా లోకజ్ఞుఁ డిట్లనుచున్నాఁడు.

"స్త్రీవిద్యా సమస్య, వివాహసమస్య పయి నాధారపడియున్నది. అది యెంతచక్కగా, సులువుగా, పూర్వోత్తర విరోధములు లేకుండఁ దీర్పఁగలిగిన, విద్యాశాఖ యంత సులువుగా జేనలు బారలు వేసికొని యెదుగును. వరాన్వేషణము, తలిదండ్రులనుండి కొంత తప్పించి వధువుపయిఁ బెట్టవలయుననియు, దాన సౌఖ్యము గలదనియు, అది న్యాయ్యమనియుఁ గొందఱి మతము; నవయౌవన వికారముచే కామపరాధీనయగు బాల, తదితర విషయములనుగూర్చి విచారించునంతటి యనుభవశాలి గాఁజాలదు గావున తల్లిదండ్రులే దేశకాలపాత్రముల నారసి వర

నిశ్చయము సేయవలయుననియు నదియే సౌఖ్యప్రదమనియుం గొందఱమతము;' వాగ్ధీరుం డిట్లనుచున్నాఁడు. 'పెండ్లిబాలికకు గదా, ఆబాలిక తనయావజ్జీవము పొందు కష్టసుఖముల కాధారమైన పురుషునిం దాను నిర్ణయించుకొనవలెనుగాని యెవ్వరో నిశ్చయించిపెట్టుట సమంజసముగా లేదు' లోకజ్ఞుఁడనుచున్నాఁడు. అయ్యా, మీరిప్పుడు చెప్పిన మాటలు నేనిదివరకు 30 యేండ్లనుండి వినుచున్న నవనాగరక వాదములోనివేగాని క్రొత్తవిగావు' దేశకాలమునుబట్టి ఆమాటలయందు వెనుకనున్నంత గౌరవమిప్పుడు లేదు. ఎవరో నిర్ణయించుటయని చెప్పితిరిగదా. ఎవరో యనఁగా నూఱిలోనివారా, కారు, కనిపెంచిన తలిదండ్రులు, వారికా బాలికయందుండు ననురాగము వర్ణనాతీతము. దైవకటాక్షమునకు తరువాతిప్రేమ తలిదండ్రులదియని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. వారు విచారించునప్పు డనేక విషయములనుగూర్చి యోజింతురు. అట్టిచో నెప్పుడైన ప్రమాదములుగలిగిన స్వయంవరములలోను గలుగవచ్చును. ఎల్లస్వయంవరములు సౌఖ్యప్రదములుగా నుండునని నిశ్చయించి చెప్పఁగలమా.'

ఈప్రసంగమును బల్లపై పండుకొనియున్న శ్రీమంతుఁడు విని లేచి, దృష్టి జాడ్యపరిహారార్థము కాఁబోలు ధరించియున్న సులోచనములు సరిఁజేసికొని, కత్తిరింపుజుట్టును గోఁకగీరుకొని, కొంచెము పొడుముపట్టుబట్టి చిఱునగవుతో నిట్లనియెను. "ఏడాదిపిల్లను, వేలకొలఁదిరూపాయిలకమ్ముకొను నరమాంస విక్రేతలగు తలిదండ్రులు గుదిర్చిన సంబంధములకంటె నెల్లవిధముల స్వయంవరములుత్తమములు" అని బల్లగ్రుద్దుచుఁ జెప్పి, జఱ్ఱున మఱలఁ బొడుము పీల్చి ప్రత్యుత్తరము నిరీక్షించుచుండెను. లోకజ్ఞుఁడా నవయావనునిఁజూచి 'అయ్యా! మీరేమి ఛదువుచున్నారని' అడి

గెను. శ్రీమంతుఁడు నేను, బి, యే పరీక్షకై జదువుచున్నాను, అనెను. "నేనట్లే తలంచితిని" అని లోకజ్ఞుఁడను నప్పటి కేలకో నవయావనునియందు ప్రకాశము దగ్గెను. 'అయ్యా! ఏడాదిపిల్లకు పెండ్లిజేసిన తల్లిదండ్రులెందరుగలరో మన యాంధ్రదేశమునఁ జెప్పగలరా.' అని లోకజ్ఞుఁడడుగఁగా నాతఁడు 'నేను లెక్కపెట్టలేదు' అని చెప్పుచు నొక్కవివాహమట్టిది చాలదా యని యెదురుప్రశ్నవేసి వాదజయమునువహించిన ముఖాబ్జముతో దిశలు విలోకించుచుండెను. లోకజ్ఞుఁడాతనితో 'ఒక్కవివాహము చాలదు'. అని యూరకుండెను. 'స్వయంవర వివాహములందిన స్త్రీలు మహాపతివ్రతలై యొప్పుచున్నారు. సీత పతివ్రత' అని శ్రీమంతుఁడనఁగానే? ఔను, సీతాచారిత్రము స్త్రీలకుత్తమాదర్శముకాని, సీతావివాహము మాత్రము మీరనుకొనినట్లు స్వయంవరముగాదు. అను లోకజ్ఞునితో "కాకేమి సీతరాముని వరించలేదా?" అని శ్రీమంతుఁడడిగెను. "వరింపకతప్పదు. ఆవిషయమున సీతయొక్క పితృభక్తి కొనియాడఁదగినది. జనకమహారాజు గూడ దుష్కరముగు వరనిర్ణయమును జేయఁజాలక మహాసత్త్వసంపన్నుఁడే యెత్తఁగల శివధనుస్సు నక్కడపెట్టి దీనిని విరిచినవానికే సీత నిత్తుననియెను. సీతాదృష్టఫలమున రాముఁడా విల్లెత్తెను గాని మఱియెవ్వరెత్తిన వానికే సీత భార్యగావలసియుండెను. అది యదృష్టవివాహముగాని మీరనుకొనిన స్వయంవరముగాదు.

రైలిప్పుడు అరణ్యప్రదేశమునఁ బోవుచుండెను. ప్రసంగవశమున నున్నవారందఱెదుట దూరముగాఁ గాన్పించు కార్చిచ్చును జూడసాగిరి. మహారణ్యములు చెట్లయొరయికచే గాలునని కొందఱు, బాటసారులు చుట్ట గాల్చివేయుటచే గాలునని కొం

దఱు బొగ్గులకై కాల్చెదరని కొందఱు, ఎవరికితోచినట్లు వారు చెప్పిరి. చంద్రమతీదేవి దాఁటిన కార్చిచ్చిట్టిదే గావలయునని కొందఱనుకొనిరి. ఇచ్చట రైలు గంట కరువదిమైళ్ళవేగముతో బోవుచుండుటచేత నామాటలిల్లె యదృశ్యమయ్యెను. శ్రీమంతుఁడు లోకజ్ఞునితో నిట్లనుచున్నాఁడు. 'మీరు చెప్పుచున్న యమృతవాక్కులకు కార్చిచ్చడ్డము దగిలినది. దమతో ప్రసంగింపవలెనను కుతూహలము చాలగలదు తమరెచ్చటదిగుదురో చెప్పుటకు వీలుకానిపక్షమున నింక కొంతసేపైన నుండెదరా, అదిగో స్టేషను సమీపించుచున్నది.' అనునంతలో రైలు నిలిచిపోయెను.

తేలు, తేలుమందూ, తేలుమందూ, అని యొక మహమ్మదీయుఁడును కొంచెము హీనస్వరముతో మజ్జిగ, మజ్జిగ, అనుచు నొక గొల్లభామయు కాఫీ, కాఫీ, అని యొక అరవబ్రాహ్మణుఁడును, వడలు, వడలు, అని యొక బ్రాహ్మణ వితంతువును తమలపాకుల బీడాలు, మొగలిపువ్వులని యొక వైష్ణవుఁడను కారుభారుగా చెవులు గింగురుమనునట్లు తిరుగఁజొచ్చిరి. రైలు ఇంజను నీరు ద్రాగుటకై యెత్తుగా నమర్చబడియున్న ఇనుపగాబుల దగ్గరకు పోవుటచే నిర్భయముగా బండిలోనివారు శ్రమదీర్చుకొనుటకై బయలకుఁబోయిరి. కొంతసేపటికి నొకరొకఁడు గంటకొట్టెను. ఆధ్వనివిని బయలకుఁబోయినవారు దడబడలాడుచు వచ్చి బండిలోఁబడిరి. రెండవగంట కొట్టునప్పటికి పఱుగెత్తుకొని క్రొత్తవారెవ్వరో వచ్చి మాబండిలో నెక్కిరి. మూడవగంట కొట్టకముందే బండి బయలుదేరెను.

మూడవ ప్రకరణము.

వరదలకు కొట్టుకొనిపోయిన హేతువుచేతఁ బొగబండి క్రింది భాగమున వేయఁబడిన తప్పపట్టాలమీఁదినుండి మిక్కిలినెమ్మదిగా నడచుచుండెను. క్రొత్తగానెక్కిన లక్ష్మయ్య స్నేహితుఁడగు వెంకయ్యతో “జాతివాడి తమాషాలు చూచినావా? నిప్పు నీళ్ళతో నీబండిని అత్తెసరుపయిని సిబ్బివలె నెల్లెగర గొట్టుచు ఆఘూల మేఘాలమీద నడుపుచున్నాఁడో”

వెంకయ్య—వాడి ప్రజ్ఞ కిదియొకలెఖ్ఖా! తుఫానులో దారితెలియక పగిలిపోయే ఓడలకు యెటుత్రిప్పినా ఉత్తరధ్రువమునే చూపు “కంపాసు” కనిపెట్టి లక్షలకొలది జనులను సంరక్షించినాఁడు. విద్యుచ్ఛక్తి యొకటి పుట్టించి దానిని బానిసవలె త్రిప్పి సమస్తపనులు చేయిస్తున్నాఁడు. ఓ దీపాలా ఓ మఱలత్రిప్పుటా, ఓ నీళ్ళుతోడుటా, పంకాలా, తంతివార్తలా, వాడిప్రభ వెలుగా యెన్నెన్నిపనులయినా చేయిస్తున్నాఁడు. నిన్న మొన్న సేతువుపయి వంతెనగట్టి పొగబండి నడుపుచున్నాఁడు,

లక్ష్మ—సేతువారధిమాటకేమిలే, అది భక్తత్రాణపరాయణుఁడు సకలాభీష్టఫలప్రదాతయునగు శ్రీమదాంజనేయులు కట్టిన సేతువుపయి నిర్మించినారు కాని కాకున్న సముద్రము వీరి కెడమిచ్చునా?

ఆంజనేయుల నామోచ్చారణము సేయునప్పటికి యాత్రార్థిని రెండులెంపలు రెండుచేతులతో వేసికొనెను. వాగ్ధిరుఁడు కన్నులు మూసికొని, అంజలిబంధము ఘటించి.

శ్లో॥ అంజనానందనం వీరం జానకీశోకనాశనం।
కపీశమక్షహంతారం వందే లంకాభయంకరమ్।
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసం।
రామాయణమహామాలా రత్నం వందేనిలాత్మజం॥

శ్లో॥ మనోజవం మారుతతుల్యవేగం। జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం
వాతాత్మజం వానరయూథముఖ్యం। శ్రీరామదూతం శిరసా నమామి.

అని రయిలుబండి వేగము కంటె శీఘ్రవేగమున బిగ్గరగా జదివి ఓం అని ప్రణవముచ్చరించి యేవియో బీజాక్షరములు కాంబోలు లోలోన గొణుగుకొనెను.

శ్రీమంతుఁ డీవింతను గోరుదెఱచుకొని చూచి వాగ్ధీరునితో ననుచున్నాఁడు. "ఇంగ్లీషుభాష నభ్యసించిన మీరుగూడ పామరజనముతో పాటాంజనేయునిపేరు చెప్పుటతోడనే వివశులయి యిట్లు వెఱ్ఱిధోరణిలో బడినారేమి" వాగ్ధీరుఁడు చెప్పుచున్నాఁడు. "మీరింకను విద్యార్థిదశలో నున్నారు కావున లోకానుభవములేదు. అంతేగాని ఇంగ్లీషుభాష నభ్యసించినంత మాత్రమున దైవభక్తి వీడవలసిన యావశ్యక మేమికలదు.

ద్రావిడులనేకులు హైకోర్టుజడ్జిపదవినందినను బండిలో బోవునప్పుడు పిళ్ళారికోవెల కానుపించెనేని నందులోఁగూర్చుండియే యూఁగులాడెదరు. ఎవరినిఁజూచిన వారి ననుకరించుట మన యాంధ్రులలోనే మునిఁగినది. దక్షిణదేశమున కత్తిరింపు తలలవారెందరో కళాశాలలలో జూచినారా?

ఎంతకాల మార్యరక్త మీ శరీరనాళములయందుఁ బ్రవహించుచుండు నంతకాలము మనమందఱము హిందువులమే. ఎంతకాలము హిందువులముగానుందుమో యంతకాలము "శ్రే

యాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్" అనునట్లు కించిద్ గుణముగలవియయినను స్వధర్మ మనుష్ఠింపవలయును. మానుఁడు భాషాపాండితికయి ఉర్దూభాష నేర్చికొనినవారెల్లరు తురకలయిపోవలయునా? ఇప్పుడు మీ కళాశాలలలో మతాచారములను మూఢభక్తియని చెప్పి మనసులు కలఁగించి యేమతభక్తులుగాని నాస్తికులనుగా జేసినారు. పశ్చిమఖండ వాసులలోని విజ్ఞానధీరులిప్పుడిప్పుడా సిద్ధాంతములను తప్పులనియు మూఢవిశ్వాసములనఁగా నిప్పటి విజ్ఞానశాస్త్రదుర్జ్ఞేయము లని దిద్దుకొనుచున్నారు. నీ కాంజనేయ ప్రభావము జూడవలెనని కోర్కెగలదేని త్రికరణశుద్ధిగా సుందరకాండ పారాయణమును జేయుము. చేసి ఫలితమనోరథుఁడవు కావేని నన్నడుగుము, నేనొంటిమిట్టలో నుండెదను" ఇట్లనుటచేత నేను సంఘసంస్కార ప్రియుఁడను గాననుకొనకుము. సంఘసంస్కారులు కొందఱు విపరీతాభిప్రాయములు గలవారుగానున్నారు. ఈపల్కులు విని విద్యార్థి "ఔనౌను, ఇప్పుడొక్క సంఘసంస్కార విషయమేగాదు. అనేక విషయములలో నభిప్రాయభేదములు గలిగినవి. సంఘసంస్కారముల జడిలేని శాంతిపద్ధతులమీఁద నిర్వర్తింపఁబడవలెనని యొక ప్రముఖుఁడొక సిద్ధాంతమును బ్రవేశపెట్టినప్పటినుండియు నదివఱకు దాఁకవాక్శూరులుగానుండి కార్యమువచ్చినప్పుడెల్లఁ దెల్లఁబోవుచున్నవారా నూతనసిద్ధాంతమండఁగాఁగొని యొక్కపెట్టున ననేకులందు బ్రవేశించిరి. అప్పుడే సంఘసంస్కారసంఘము మిక్కిలి బలహీనపడినది" అని చెప్పఁగానే, అదివఱకు లలితకు కరుబూజాకాయలను చెక్కుదీసి పెట్టుచున్న లోకజ్ఞుఁడిట్లు పలుకఁజొచ్చెను. "సంఘసంస్కార విషయములు మార్పు జెందవలసియున్నవి. అందనేక శాఖలు గలవు. ఇంక నెల్లప్పుడు గొన్ని క్రొత్తవి పుట్టుచుండును.

మతమును మార్చుట యొక సంస్కారము. మతము నట్టుండమని మతమునకు సంబంధించిన యాచారములు మార్చుట యొకసంస్కారము. బాలికల కున్నతవిద్య కావలయు ననువారొక శాఖీయులు, బాలికావివాహనిరాసకులు కొందఱు, ప్రౌఢాంగనావివాహాసక్తులు కొందఱు, శిఖాయజ్ఞోపవీత విసర్జకులు కొందఱు, లలాటాలంకారమాత్రనిషేధకులు కొందఱు, సర్వజాతిసహపంక్తిభోక్తలు కొందఱు, మధుమాంసాహారభక్షకులు కొందఱు. ఇట్లందరన్ని విధముల నుదారభావముతో దేశసేవఁ జేయుచున్నారు. స్వసంగపరిత్యక్తులగు పవిత్రబ్రాహ్మమతస్థులు, సర్వసంగలంపటులయిన బ్రాహ్మణమతస్థులను సంఘసంస్కారులు కాదనరాదు. ఈ సంస్కారమునకు హద్దులేదు, నేఁడు కానుపించని సంస్కారము రేపు కాన్పింపవచ్చును. అందువలన నొకరినొకరు గౌరవించుకొనుచు సంఘాభివృద్ధికయి పరస్పరసహాయులు కావలయును. ఇట్టి సమత్వ మభివృద్ధిఁ జెందిననేగాని సంస్కారము జక్కగాసాగదు''

శ్రోత్రపీయూషములగు నీవాక్యములను విని వాగ్ధిరుఁ డారంభించెను. ''నే నొకప్పు డొక సంఘసంస్కారసభకు పోతిని. ఆనాడు వందలకొలఁది ప్రేక్షకులు సభనలంకరించిరి. ప్రౌఢవివాహముకాఁబోలు నుత్పాదించిరి. తరుణవయస్కుఁడగు నొక కవి కొన్నియంశములను ముచ్చటించెదనని సంఘాధ్యక్షునకుఁ జీటి వ్రాసెను. మిక్కిలి జాగరూకతగల నాయధ్యక్షుఁడదిచూచి 'ఈ విషయమున కానుకూల్యమును గోరువారే యిచ్చట ప్రసంగింపవలయును' అని చెప్పఁగా నాయుత్సాహి నాడేమిచెప్పినాఁడో వింటిరా 'సంఘసంస్కార మొకని సొమ్ముగాదు, అందఱు సంఘోన్నతినిఁ గోరువారే. వాదప్రతివాదములు వినఁదగినవి. ఎవ్వరో నలు

గురుగూడి సభలో గుసుగుసు గుంచములాడిన నవి యెన్నేండ్లకయిన గుంటపూవులు పూయఁదగినవిగానే యుండును. అది యేమిపాపమో గాని సంఘసంస్కార పక్షమున కాంధ్రదేశమున మొట్టమొదటినుండియు నీయప్రతిష్ఠయే సంభవించినది. విషయగౌరవ మొకవయిపు, విషయావశ్యకత వేరొకవయిపున సంఘము నట్టూఁతలూపుచుండ నీ రహస్యములతో పనియేమి'' అని కోరఁబడకయే మహోపన్యాసముచేసి సభనుండి లేచిపోయెను.

శ్రీమంతుఁడిప్రసంగము లొకటికంటె నొకటి తీక్ష్ణతరములుగా నుండుటయు తనయూహలన్నియుఁ దారుమారగుచుండుటయు ముఖము పెదవి విఱుపులచేత దెలియఁజేయుచుండెను. విద్యార్థిదశ వీడినపిమ్మట దేశోన్నతికయి పాటుపడవలయునను సంకల్పమును ముప్పిరిత్రాళ్ళతో పేనుచున్నాఁడనునట్లు సంధించిన బొమముడి వీడకుండఁ దదేకదృష్టితో నాకాశమును జూచుచుండెను.

వీరిట్లు దేశోద్ధరణమునకయి ప్రాచీనాచార సాంఘిక వరిణామములనుగూర్చి హోరాహోరిగాఁ బోరుచుండఁగా లలిత క్రొత్తగాబండియెక్కిన సుందరమ్మగారితో ప్రసంగించుచుండెను. అదివరకెంతయో సంభాషణము జరిగియుండునుగాని, ''అక్కా, అది న్యాయముగాదు'' అను లలితపల్కులే యందఱునాకర్షించెను. సుందరమ్మ చెప్పుచున్నది. "అమ్మాయి! నీకు తెలియదు. మావాడి మామగా రెట్టివాఁడనుకున్నావు, వీఁడు కుఱ్ఱపాడిగట్టు, అప్పుడే మామగారినిచూచి మురుస్తున్నాఁడు. మేము తనకువలె ఉంటే రు 2000 ల వరకట్నము, రు 400 లు కరకచ్చీలు, ఆడుబిడ్డల లాంఛనాలు, 5 రోజులు 5 పెద్దకానులు, వెండికాటుకకాయలు, వెండిపల్లుదోము పుడకలు, వెండి కుంకుపుభరిణలు

అన్నీ జాబితాప్రకారము తెప్పించి ఏరోజునకుబడితే ఆరోజు ఒక గండముగా వారు తహతహపడేటట్టుచేసి పెండ్లి మిషమీఁద రు 2500 లు చేర్చి అవి రు 1-8-0 వడ్డీకివేసి యీ నాగమ్మచకువుకు పంపిస్తున్నాను''

లలిత కివి కర్ణకఠోరములుగాఁదోఁచి ‘‘తమకు కోపము వచ్చునేమో నాకు తెలియదు గాని, వరశుల్కము వచ్చిన పిల్ల మగనిపయి నధికారము చేయును. అదిగాక మీబంవరు వయిపు వారి లాంఛనములతో పడలేమని మావయిపువాండ్రు చెప్పుకొనుచున్నారు.

‘‘పసుపుటకేమున్నది అనుకున్న మాటప్రకారము జరిపితే ఏ నిష్ఠూరములు రావు పెండ్లికని కక్కూరితి మాటలాడి చివరకియ్యకపోతేమాత్రము మావయిపులవాండ్లూరుకోరు. మావూళ్ళో ఒక డిప్యూటీకలెక్టరు తనకుమారునికి కట్నముగాక యిస్తామన్న నాలుగుఎకరముల మాగాణిభూమి, యిచ్చి రిజష్టరీచేసిన దాకా లగ్నమాపి తరువాత పెట్టుకులగ్నము పెట్టి పెండ్లిచేయించినాఁడు. ఇప్పుడాయన పోయినాఁడు. ఆ కుఱ్ఱవెధవకు చదువబ్బనదిగాదు, చివరకా నాలుగు ఎకరముల భూమియే గతియయినది. తండ్రిసంపాదన సవతితల్లి మాయముచేసినది. మావాండ్లు కొంచెము పట్టుదలగలవారే'' అని మట్టెలచప్పుడు గళ్ళుగళ్ళుమన లేచి కొంచెమొయ్యారముగా నొడలువిఱుచుకొనుచు మెడలోఁ బుస్తెలనానునకు గట్టిన తాళముచెవులతోఁ బయిఁపెట్టిన ట్రంకు తాళముదీసి చేతులోనున్న యొడ్డాణమును పెట్టెలోఁ బెట్టు సుందరమ్మనుజూచి యాత్రార్థిని లలితతో ‘‘ఆవిడ గడసరి, నీవామెతో మాటలాడగలవా'' అనెను.

ఎప్పుడొక స్త్రీగాని పురుషుఁడుగాని సంఘపుకట్టుబాటుల ననుసరించి ప్రాయికముగా నాచారముగా వచ్చుచున్న మర్యాదల నతిక్రమించి నడచునో యప్పుడు వారితరులవలన జుల్కనగాఁ జూడఁబడుదురుగదా! సుందరమ్మ వైఖరి గనిపెట్టి వార్ధిరుఁడామె పుత్త్రుని పరిచయునిఁ గావించుకొను తలంపుతో ‘‘బాబూ, నీవేమి చదువుచున్నావు''అనెను. బాలుఁడు వినయవినమితగాత్రుఁడయి ‘‘నేను ఫోర్తుఫారము చదువుచున్నానండి'' అని బదులుచెప్పెను. వార్ధిరుఁ డట్లయిన సుందరమ్మను ప్రసంగములోనికి దింపవలెనను కుతూహలముతో ‘‘ఇంత చిన్నవయస్సులో నీకుఁ బెండ్లిచేసినారేమి'' ఆమాట నంటుకొని సుందరమ్మ ఖంగుమను కంఠముతో నదరు బెదరులేని చూపుతో ‘‘గడ్డాలు, మీసాలు వచ్చినతర్వాత చెయ్యమన్నారా యేమిటి?'' వార్ధిరుఁడు కొంచెము జంకి, యెలుఁగు మార్చి ‘‘కాదు లెండి, మేము సభలలో బాలుర వివాహ వయస్సెక్కించుచున్నాము. మీరింట మఱింత క్రిందకిదించితే సంఘసంస్కార మెట్లు కొనసాగుతుంది'' నవ్వుచు సుందరమ్మ ప్రత్యుత్తర మొసంగుచున్నది. ‘‘మీరు సభలలో వయస్సెక్కించుట కాటంక మిప్పుడును లేదు. మేమో సంసారమునుబట్టి నడువవలసినవారము మీరుమాత్రము మీస్నేహితులనో, ఉద్యోగస్థులనో, అధికారులనో మెప్పించుటకు సభలలో వయస్సెక్కించెదరేగాని యింట వీలునుబట్టి నడచుచునేయున్నారు. ఊరక నోరులేని స్త్రీలపయి నీలాపనింద కట్టెదరుగాని మీకుమాత్రము డబ్బుచేదా, కాకపోతే మీయధికారి ఒకవేళ అడిగితే ‘‘ఏంచెయ్యనండి మాయింట్లోవాళ్ళ పోరు పడలేనండి'' అని తప్పించుకొనుటకు, అటుపయిని నలుగురుచేరి అవును పాపమాయన అమాయికుఁడే, ఆడవాండ్లు విద్యరానివాం

డ్లు అని యేదేదో అతికీలతకని కబురులు నాలుగు చెప్పుకొని పరిపెట్టిరి. ఏ సంస్కారాలెఱుఁగని పల్లెటూళ్ళలో 11, 12 సంవత్సరముల వయస్సు వచ్చినదాకా పిల్లలకు పెళ్లిచేయరు, బస్తీలలో 8 వ ఏటినుండే మాపిల్లకు పెండ్లి. 10 ఏండ్లు వచ్చినదాఁకా చెయ్యవనుచు షలాసివారి కియ్యమనుచు నేవేవో నిరంతరము ప్రసంగములు జఱుపుచుందురు, అబ్బాయి, పెట్టెదించుమనుము దిగవలసిన స్టేషను వచ్చినట్టుంది. చూడూ మన గుడిసెబండి వచ్చిందేమో, రామిగాడు స్టేషనుకు వచ్చివుంటాఁడు" అనుచుండఁగనే టక్కుమని బండి యాగిపోయెను.

తన్నీ, వాటరు, పానీ, జలము, మంచినీళ్ళు అనుచు మధ్యమధ్య పూరువాటర్, పూరువాటర్ అని కేకలువేయుచు జందెమును పనివెసలుబాటునకయి బొడ్డులో దోపుకొనుటచేత బ్రాహ్మణుఁడుకాఁడేమో యని సందేహమును గలిగించు బ్రాహ్మణుఁడొకఁడు గుఱ్ఱములకు దాణాపెట్టు పెద్ద బోల్చినిండ నీళ్ళుపోసికొని రుంజుకొనుచు తిరుగుచుండెను. మడతవిసనకఱ్ఱలు, మంచివిసనకఱ్ఱలు, అనుచు నొక కిణీభూతహస్తుఁ డొకచెంతను, పాలోయమ్మ పాలనుచు చిన్ననాటి వీధిభాగవతమును జ్ఞప్తికి దెచ్చుచు గొల్లభామలును సందడిగాఁ దిరుగుచుండిరి. పేపరయ్యా, పేపర్, హిందూ, మద్రాసు మెయిల్, న్యూ ఇండియా, కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక, గృహలక్ష్మి అనుచు నింక యేవియేవియో పేపర్లపేరులు కాబోలు చెప్పుచు బోయెను. రొద వలనను దూరముగా బోవుటవలనను తక్కిన పేరులు వినబడలేదు. మా బండిలోనివారెవరో కొన్ని పేపర్లు కొనిరి

*

*

నాలగవ ప్రకరణము.

బండి సాగుచుండఁగనే గుబుక్కున బండిలోని కొకసాదు వచ్చి నిలువఁబడియుండెను. పంగలుగాఁ జీల్పఁబడి యిత్తడిపొన్ను వేయఁబడి చిరకాలము వాడుటచేఁగాఁబోలు నరవళ్ళుదేలిన యొను పకఱ్ఱయొకటి చేతఁబూని, చిన్నముచ్చటముడి వేసిన గడ్డము నేవియుఁ దోఁచనప్పుడెల్ల రెండవచేతదువ్వుచు, మోఁకాలుదాఁటిన యతుకులబొంతఁదొడుఁగుకొని, గంజాయి విస్తారముగాఁ దాగుట చేత నల్లవారిన పెదవులు, సోగదేరిన మొగముతో దరిద్రదేవత గారాబుసుతుఁడువలెఁ గాన్పించు నాతఁడు జనులనెల్లర నొక్క సారి కలయఁజూచెను. ఈతఁడట్లు జూచుటకేదియో కారణముండవలయునని నేననుకొనుచుండఁగనే యాకఱ్ఱ చంకక్రిందికిజొప్పించి రెండుచేతుల చిటికెలువేయుచు, తన్మయత్వమును నటించు, తల త్రిప్పులతో నిట్లు పాడఁదొడంగెను.

"గూటచిలుకేదిరా చిన్నన్నా గూడుచినబోయెరా"

ఈ పల్లవిని ఒకసారిఁ గూనిప్లుత మెక్కించియు, మఱియొక సారి టాకు దీర్ఘమిచ్చియు, నొకసారి ముందునకూగియు, నొకసారి కుడికాలుపై హంగుచేసియు, నొకసారి మోఁకారించియు, కన్నులరమోడ్చియు, ఊర్ధ్వదృష్టి నిగిడ్చియు చాలపాట్లుపడి మధ్య మధ్య ఆచిలుక తనదైనట్లును, అదిపారిపోయినట్లును హస్తాభినయమునకు హంగుగాఁ గ్రిందిపెదవినిఁ బైపండ్లతోఁ గొఱికియు, తలత్రిప్పియు నెట్లయిననేమి యచ్చటవారి నందఱి నాకర్షింపఁ గలిగెను.

బద్దలల్లిన గూడు కాదుర భగవంతుని మాయరన్నా
గూటనున్నా రామచిలుకా గుట్టలాపాలాయెరన్నా ॥గూ॥

వాగ్ధీరుఁడీపాటవిని యానందాబ్ధినోలలాడుచు లోకజ్ఞు వంక దిరిగి చెప్పుచున్నాఁడు. "ఆహాహా! ఏమిపాటండి, ఎంత మనోహరముగానున్నదో వినుఁడు. తమరు కవిశ్రేష్ఠుఁడగు రవీంద్రనాథుని గీతాంజలి చదివినారా, ఎన్నాళ్లు మనదేశమందున్నను ఆమహామహునకు పేరుప్రతిష్ఠలు రాలేదుగద, చూడుఁడు ఒక్కసారి సీమకుఁబోయినాఁడు లక్షయిరువదివేలు నోబిలు బహుమానము. స్వకపోలకల్పనా చక్రవర్తియని హెచ్చరింపులు"

లోకజ్ఞుఁ డిట్లనుచున్నాఁడు "ఒక్క వంగదేశమందే గాదు, హిందూదేశమందన్నిప్రక్కల నసాధారణ మేధావిలసితులగు కవులుగలరు. వేదప్రకాశకములగు నుపనిషద్రహస్యముల నెఱింగిన మనవారికి పరమార్థ తత్త్వవిచారము సహజప్రకృతి గదా"

ఎక్కరానీపర్వతాలకు వేయినూరునిచ్చెనాలు
ఎక్కిజూచితె చిలుకజాడ ఎక్కడా లేదాయెరన్నా॥గూటచిల్క॥

బాబూ, ఓనాతండ్రుల్లారా! ఈదీనుడికి ధర్మంజెయ్యండి, నాయనలారా తలా ఒకడబ్బు, ధర్మదాతలు, మహానుభావులు అనుచు వేషుబైరాగికి యాత్రార్థిని యొక డబ్బిచ్చెను. అది పుచ్చుకొని వాఁడు "సుభోజ్జయంగావుండాలి, మాఅమ్మా నీయిల్లు ఒక్కంటికి వేయిండ్లుగా వర్ధిల్లాలి, హేరామబ్రహ్మాం.

గూటిపైన బండివాలె గూడురెండూ చెక్కలాయె,
గూటనున్న రామచిలుకా గుట్టలాపాలాయెరన్నా॥గూ॥

అని పాడి బిక్కమొగము వేయునప్పటికి నెవరికిఁ దోఁచినది వారిచ్చిరి. లలితయుఁ దనకొంగుననున్నడబ్బు తీసి యిచ్చెను. అవియన్నియుఁ దీసికొని సాధువు శ్రీమంతునికడకు వచ్చెను.

విద్యార్థి కోపముతో నిట్లనుచున్నాఁడు. "నీవు ధృఢకాయుఁడవు, ఎక్కడనైన కూలిచేసికొనక, యీప్రకారముగా మమ్ములను బాధించెదవేల" గాయకుఁ డిట్లనుచున్నాఁడు. "రాత్రిపగళ్ళీప్రకారంగా పాడి జీవించమని గుర్వాజ్ఞ. ఇచ్చేవాడిచ్చేది, పుచ్చుకొనేవాఁడు పుచ్చుకొనేది అంతా ఒక్కటే. అదే సత్తు, అదే చిత్తు, అదే ఆనందం, హేహేరామబ్రహ్మాం" వికారముగా నవ్వుచు "ఇచ్చేవాఁడెవఁడు, ఇప్పించేవాఁడెవఁడు పుచ్చుకొనేవాఁడెవఁడు, అంతా ఒక్కటే.

"అంతానాదమయం ఈజగమంతా బ్రహ్మమయం"
అండాండంబులు పిండాండంబులు, అండపిండబ్రహ్మాండములెల్లను"అంతా॥

అని మఱలమఱల పాడుచున్నాఁడు. విద్యార్థి వాగ్ధీరుని వంకదిరిగి తనప్రశ్నమునకుఁ బ్రత్యుత్తరమును నిరీక్షించినట్లు కానుపించుట నాతఁడు కనిపెట్టి "ఈప్రకారముగా దైవమహిమను గూర్చికూడ పాడుచుండెడివారుగూడ సంఘమున కావశ్యకమే, ధృఢకాయులందఱకుమాత్రము కూలిగలదా, నాలుగుసంవత్సరములనాఁ డొకప్పుడు తమగృహములు పరశురామప్రీతియైనవని యేబదిమంది జనులు, దృఢకాయులేవచ్చి తమకేమైన నియ్యుమనిరి. నేనప్పుడు కళాశాలనుండి క్రొత్తగా వచ్చియుండుటచేత వారినిఁజూచి యిప్పుడు మీరన్నట్లే యనునప్పటికి వారు చిన్నబుచ్చుకొని అయ్యా! యాచ్ఞావృత్తికి మేమలవాటుపడినవారము కాము. ఏదైన కూలిచూపుఁడు పనిచేసెదమని పట్టుపట్టిరి. అంతట వారినిఁదీసికొని యూరంతయుఁ దిరిగిన నందఱకుఁ గూలిదొఱకినదిగాదు. తుదకు సిగ్గుపడి నాకుఁదోఁచినది వారికిచ్చి పంపునప్పటికి దుర్ఘటమైనది. జపాను, అమెరికాలకుబోయి యిండస్ట్రీలు నేర్చుకొనినచ్చిన మనవారికి పనులు దొఱకక చిక్కు సంభవింప

లేదా. నాగరకతబలసిన దేశములలో కారుఖానాలుకట్టి సోమరిపోతుల నందులోఁబెట్టి పనిచేయించెదరు. దానకగు వ్యయము ప్రజలు పన్నురూపముగా నిచ్చెదరు. మనదేశమం దుదారబుద్ధితో దానమని కొలఁదిమందిమాత్రమే యిచ్చుచున్నారు. ఇంతేభేదము. మనశాస్త్రములయందు దానమహిమ వేయినోళ్ళ పొగడఁబడియున్నది. మనగృహములలోఁ దెల్లవారునప్పుడు మేలుకొలుపులుపాడు బుడబుక్కలవానితోఁ బ్రారంభించిన ముష్టి, రాత్రి 10 గంటలకు సంధ్యామాధుకరపువాని హృదయభేద మొనరించు కేకలతో నంత్యమగుచున్నది. ఇందులో బూటకులులేరని నేననఁజాలను, కాని, ఒకపాత్రుని కనుఁగొనుటకై నూరుగురు బూటకులకైనఁ బెట్టవచ్చును. నేనాపోశనముఁబట్టి భోజనము చేయుచున్నప్పుడెవరైన వచ్చిన మాయింటిలోనివా రాదరించి యన్నము పెట్టెదరు. దొరలయిండ్లలో, సీమలోనిమాట లెందునకుగాని, మనదేశములోమాత్రము వారికి ముందుగా తెలియఁజేయక వచ్చినచో భోజనము కుదరదు. అన్నదానమువలన విస్తారవ్యయము కాఁజాలదు. నలుగురు భోజనముచేయు నింటిలో మఱియిద్దఱకుఁ బెట్టుటకై నెక్కువ వ్యయముకాదు. అనుచుఁ జెప్పుచుండఁగా నాంధ్రపత్రికను జదువుచున్న లలిత పినతండ్రిదిక్కు మొగమై చూచినారా ఎట్టిఘోరము సంభవించినదో అనెను.'' ఏమియేమని లోకజ్ఞుఁడడుగఁగా, లలిత చదువుచున్నది. స్నేహలతా ప్రాణాహుతి వరశుల్కమున కర్పింపఁబడిన వీరబలి మేడపైని నగ్నిశిఖలువలగొని ప్రజ్వరిలుచుండగా స్నేహలత చిఱునగవుతో వాని నాహ్వానించుచుండెను'' వార్ధిరుఁడీపల్కులు చెప్పఁబడఁగానే తనధోరణి నాపెను.

బండిలోనివారెల్ల సాధువుగూడ నైశ్చల్యమును బ్రకటించిరి. వార్ధిరుఁ డడుగుచున్నాఁడు. "అమ్మాయీ, ఏమి ఆఘోరవార్త, ఒక్కరయినఁ గనుఁగొని మంటలార్పలేకపోయినారా" లలిత యిట్లు చదువుచున్నది. 'అనేకులు మేడపైకిఁబోయి మంటల నార్పుచుండఁగా నాచిన్నది వలదని కేలుసైగలుచేసెను' విద్యార్థి నిర్విణ్ణుఁడై "వరశుల్కము లినివరకే యనేకులను జీవశల్యములనుగాఁ జేసినవి. ఇప్పుడు నిండుప్రాణమునే బలిగొన్నవి. ఈఘోర దురాచారమునుండి మనదేశ మెప్పుడు ముక్తిగాంచును" అని విసుఁగుఁదలను దెల్పు మొగము ముడతతో నేమియో నాలోచించుచుండెను. లలిత చదువుచునేయున్నది. స్నేహలతచే నచ్చట ప్రజ్వాలింపఁజేయఁబడిన యగ్ని, వైశ్వానరాగ్ని రూపమున ప్రతివాని హృదయసీమలయందుఁ బ్రజ్వలించుచున్నదేమో అనునట్లు బండిలోని వారి మొగములు వివర్ణములయ్యెను. అదివరదాఁక ముక్కద్దముల మూలమున భగవద్గీతను జదువుకొనుచున్న యాత్రార్థిని సులోచనములుదీసి లలిత చదువుదానిని శ్రద్ధాళువై వినుచు నిట్లనెను. 'ఆసుపత్రికి దీసికొనివెళ్లి చికిత్సజేయుట వెఱ్ఱిపని, ఈవరశుల్కాలనే దిక్కుమాలినపని ఆపటానికై ప్రాణత్యాగముచేసిన ఆపిల్లకు మందిస్తేమాత్రము బ్రతుకుతుందనా, ఇప్పటివాళ్ళకిదోవెఱ్ఱి' లోకజ్ఞుఁడందుకొని 'ఎంత తెంపరితనముతో ప్రాణదానము చేసిందో చూడండి' అని ఆశ్చర్యపడుచుండఁగా యాత్రార్థిని చెప్పుచున్నది. "అమ్మా, ఆడవాండ్రమనస్సు మిక్కిలి సున్నితముగా ఉంటుంది, కాని విరుద్ధమైన సంగతులు సంభవిస్తేమాత్రం గిఱ్ఱున తిరిగిపోతుంది. తన తండ్రియిల్లు తాకట్టుపెట్టుట. చివరకది అప్పులవాండ్లపాలవుట. తనవలన తలిదండ్రులకిల్లులేకపోవుట. స్నేహలతకు వ్యగ్రతగాదోఁచెను. ఒక్కలిప్తకాలములో మనస్సు మళ్ళినది

మనస్సు వస్లితే ప్రాణము గడ్డపరక, నాపెనిమిటి పోయినరోజున నేను నూతిలో పడ్డాను. బలవంతాన తీస్తుండగా మళ్లీ పడ్డాను మళ్లీ నలుగురు నూతిలోనికి దిగి మంచములోవేసి కట్టి లాగేరు. నాపైన పదిమంది కాపలాగావున్నారు. ఉంటేమాత్రం నన్ను మళ్లీలోకంలోకి దింపగలిగేరా. ఇప్పటికి 16 సంవత్సరములక్రిందట ఎక్కిన రైలు, ఇంకా ఎక్కుతూనేయున్నాను. మాతండ్రి బలవన్మరణముచేయనని ప్రమాణికం జేయించుకొన్నాఁడు. అందుకని యిలాతిరుగుతూనే వున్నాను. ఇక నాజన్మ యింతే నాపెనిమిటినే సదాధ్యానం జేస్తున్నాను. ఆయనను ఎప్పుడు కలుసుకుంటానో అప్పుడే మనశ్శాంతి. కాబట్టి ఒక్కసారి మనస్సువిఱిగితే యిక అతకదు. అమ్మాయి చూశావా ఔషధములు వద్దని సైగచేసింది'అని ఏకధాటిగా వీరావేశముతో మాటలాడెను. లలిత వంచినతల యెత్తక చదువుచునేయుండెను.

శ్రీమంతుఁ డనుచున్నాఁడు. "ఇఁక నేను చదువను స్నేహలతా స్మారకచిహ్నముగ వరదక్షిణను మనదేశమునుండి కూఁకటివ్రేళ్ళతో పెల్లగించిగాని యీగడ్డము తీయను" అని హస్తప్రమాణమును చేసెను. రైలు నిలచుటగూడ నెవ్వరు గుర్తింపలేదు.

ఇది అటవీప్రదేశ మగుటచేత స్టేషనులో నేమియు దొఱకదు. నలుగురు కూలీలను ముందిడికొని యెవ్వఁడో జరీతలపాగా చుట్టుకొనిన నల్లనివాఁడొకఁడు మాబండిలోని కెక్కెను. ఇంజను నీళ్ళుపీల్చుకొని రివ్వున వెడలెను.

---

*

ఏదవ ప్రకరణము.

పేటీలు దీసిజుట్టిన గువ్వకన్ను కోరజరీతలగుడ్డ బండిలోని కెక్కినప్పుడు తలుపుతగిలి యూడిపోవుటచే మఱలఁ జుట్టుకొనుచుండిన యాజానుబాహుఁడగు నాతఁడందఱి దృష్టి నాకర్షించెను.

మీసములకు నిగనిగలాడు తుమ్మెద రెక్కలవంటి నల్లని రంగువేసినను కుదుళ్ళదగ్గిర రంగు చక్కగా నంటకపోవుటచేత కొంచెము తెల్లపొడలు కానుపించు మీసములనుబట్టి యాతఁడు ఏఁబదియేండ్లు దాఁటినవాఁడని యూహించితిని.

కాయపారు శరీర మగుటచేతఁ జూచుటకుఁ బడుచువానివలె నుండెను. ఆతఁడు మాటలాడుచుండునప్పుడెల్ల కణఁతలనరముల నాడించుచుండును. ఈతని యెదుట నలువురు మనుజులు మన్నుదిన్న పాములవలెఁ గూరుచుండిరి. శ్రీమంతుఁడగు విద్యార్థి యెట్లు కనుఁగొనినాఁడో కాని కోరజరీతలపాగా ధరించినవానిని కూలిజనులను వలసకు బంపువానినిఁగా, అచటి నలువురట్లుకొనిపోఁబడు వారుగా గ్రహించి వాగ్ధీరునితో ననుచున్నాఁడు. 'అయ్యో' మనదేశమునందు జఱుగుచున్న కొన్ని యక్రమములను గూర్చి తలంచినప్పుడెల్ల నాప్రేగులు తఱుఁగుకొనిపోవును. మానవజన్మమెత్తిన వాఁడెవ్వఁడిట్టి యక్రమముల సహింపగలఁడు. ఈపలుకులువిని వాగ్ధీరుఁడనుచున్నాఁడు 'నిజమే' ధీరుఁడయినవాఁడట్టివి తన కంటఁబడెనేని, చేతనయినంతవట్టు సదుపాయము చేయవలెను. నే నొక్కఁడను. ప్రపంచము విశాలమయినది. దురాచారము చిరకాలనిష్ఠము తన్నిర్మూలము జనకంటకము. అని ఆలోచింపరాదు. ఉడత సేతునిర్మాణమున కుపయోగించినట్లితో ధిక

శక్తితో సంస్కరణముచేయుటయే పురుషకారము. ఈపల్కులచే
నుత్సుకుఁడయిన శ్రీమంతుఁడను చున్నాఁడు. ఇప్పుడు నాహృద
యమును ఛేదించిన దురాచారమేదియో మీకుఁజెప్పెదను.
ఇదిగో, ఈనలువురు వలసకు గొనిపోఁబడుచున్నవారు. ఈతఁడా
పనివలన జీవనముచేయు నుదారపురుషుఁడు. గుడికి వేఁటపోతును
గొనిపోవునట్లు వీరి నాతఁడు గొనిపోవుచున్నాఁడు. అక్కడ వీరికి
స్వర్గముగలదని చెప్పియు, అధికధనము సమకూర్పనగునని యొ
ప్పించియు, పరిశ్రమవిలాసములఁ జూడనగునని భ్రమకల్పించి చెప్పి,
అదివరకిందులకై దీలుగా నిర్మింపబడిన వజ్రకఠినహృదయు
లచే ప్రబోధనములు చేయించి యెట్లో వలలోఁ బడవయిచి వారి
నీ పుణ్యభారత భూమినుండి వెడలఁగొట్టు మహానుభావుఁడాతఁడే.
ఈమాటలువిని వారల యధికారి కుపితుఁడై యిట్లనుచున్నాఁడు.
"అయ్యా మీరెవ్వరో నే నడుగలేదు. మీవ్యాపారమునుగూర్చి
నేనుగుర్తింపలేదు. నాజోలిమీకేల?" లోకజ్ఞుఁడీ పల్కులువిని
వానిదిక్కు మొగమై అబ్బీ! విశాలమైన యదిగో రైలుమార్గ
మునన్న తరువికసిత ప్రదేశములఁ జూడుము. అవిగో నిరంతర
జలధారాసేచనమొనరించు నాసెలయేర్లఁ జూడుము. ఇంత
భూమి తన్ను వరించు మొనగాఁడు లేక పరితపించుచుండ, మన
దేశస్థుల నితర ఖండములకుఁ బంపనేల? వీరేమి యచ్చట రాజ్య
ము లేలుదురా? కూలీలుగాగద పోవుచున్నారు. వీరుపోవు దేశ
ములు స్వాతంత్ర్యాధికారము గలవి. అచ్చటి చట్టములు వేరు.
వానినిఁగూర్చి మీ కూలీలకుఁ దెలియదు. వానినిఁ దెలుఁగులో
వ్రాసినవారెవరును లేరు. భారత ఖండమున కపఖ్యాతిగా వీరిని
పశుతుల్యులు, వధ్యులనియే పంపెదవు. వీరిని పంపినందులకు
నీకు వచ్చు ద్రవ్యమున కాశపడిగదా నీవు వారిగొంతులు గోయు

చున్నావు. వాగ్ధీరుఁడను చున్నాఁడు. అయ్యా! వలసకు కూలీ
లను లాగువారు చేయుకుతంత్రములు మీలో నెవరికిని తెలిసినట్లు
లేదు. నేను చెప్పెదను వినుఁడు.

రాజధానీనగరములయం దీపనినిఁ జేయువారికి నేనుగూడ
కూలీలను బంపఁగలనని వ్రాసి వారివలన నాజ్ఞాపత్రమును బడ
యుదురు. అటుపైని నొకయిల్లద్దెకుఁ దీసికొని 'దీనిలోని కితరులు
రాకూడదని' తాటికాయలంత యక్షరములతో బల్లవ్రాసికట్టును
ఇఁక లోపలిచిత్రములు దైవమునకెఱుక. ఒకసారినే నొకవలస
వానితో స్నేహముచేసి లోనికిఁబోతిని. అప్పుడే యొకనినిఁ గ్రొత్త
వానినిఁ దెచ్చినారు. వానివీపుమీఁదఁ జెయివేసి యధికారి 'యేమో
యి! నీదారిద్ర్యము విచ్ఛిత్తియగురోజు నేటికివచ్చినదా, దిక్కుమా
లిన దేశము మనది. ఇదిగో నీవుపోవు దేశము జూడు" అని రంగుల
తోనున్న పెద్దపటమునుజూపును. ఇఁక వానికానాఁడు క్షురకర్మ
ము నూతనవస్త్రధారణము. మాంసముతోఁగూడిన భోజనము
త్రాగుటకుచుట్ట. ఎప్పుడుపెట్టుదురో ఏమిపెట్టుదురో ఆదేమైక
ములో బడిపోవును. ఇఁక వానిపనిసరి. మరునాఁడు వానినిఁజూచి
తివా? భీతి, నేలచూపులు, మందకొడిగానుండును. ప్రతిదినము
క్రొత్తవారిని వ్యాధుఁడురులుబన్ని పిట్టలనుబట్టినట్లు పట్టుదురు.
ఈవృత్తి మిగుల హీనమైనది. నేనొకగంటకంటె నెక్కువకాల
ముండలేకపోతిని. ఇప్పటికినే నానాఁడు చూచినది తలఁచుకొనిన
శరీరముగగుర్పాటుఁజెందును.' శ్రీమంతుఁడీపల్కులువిని చెప్పుచు
న్నాఁడు. హిందూదేశపు పక్షపాతి మహానుభావుడు హార్డింజిప్ర
భువు మనకిప్పుడు వైస్రాయి ఆఫ్రికాలో మనవారికి గలిగిన పరా
భవమునకు నొచ్చుకొని భారతీయులను కాపాడుచున్నాఁడు. ఇది
వరకే "మనగవర్నమెంటువా రిందులకు మిక్కిలి మంచికట్టు

బాట్లు చేసినారు. రాజధానీనగరములయందీ కూలీలను పరీక్షించు నధికారి నొకని నేర్పాటుసేసినారు. ఇచ్చట వీరెన్నిబాధలొ నరించిన నచ్చట నాయధికారియెదుట నీవలసనిర్బంధము నాకిష్టములేదు. నాపిల్లలకు దూరమైపోఁజాలను. అచ్చటి యేరయూపాయికూలి నాకిచ్చటనే దొఱకును. అని చెప్పినచో వారినోడ యెక్కనీయఁడు సరియేగదా తిరిగి వారితావులకుఁ బంపెదరు. మందుమాకులచేతమనుజులవివేకమును మాటుఁబఱచుటపాపము' ఇట్టి పలుకులచేత తనమనుష్యులెక్కడ పారిపోవుదురోయని భయపడుచున్న వలసయధికారి కోపోద్దీపితుఁడై "ఇందాఁకటినుండి మీయిష్టమువచ్చినట్లు మీరు మాటలాడుచుండఁగా నాకెందులకని యూరకుంటిని. ఇట్లు నామనుష్యులను బెదరించి వీడదీసినందులకై మీపై నభియోగముఁ దెచ్చెదను. మీబోఁటివారి నెందఱనో చూచితిని' అనఁగా 'నీతలఁదన్నినవారినిఁజూచితిమి. చెన్నపట్టణమున నలువదిమంది కూలీలజట్టునంతయు నోడ నెక్కనీయకుండ వెనుకకుఁబంపిన శ్రీమంతుఁడనునేనే. ఇఁకనీప్రగల్భములు కట్టిపెట్టు. నాకంటఁబడిన వలసకూలీలెవ్వరు నోడనెక్కరు." ఈ మాటలువిని యాతఁడు పట్టరానియాగ్రహమును గప్పిపుచ్చుచు "ఇచ్చట పెట్టముసరియేగదా. ఎచ్చటికైనను పోయి యేరుకొని తిననీయరా, అమ్మ తానుపెట్టదు అడుగుకొని తిననీయదన్నట్లు మీరు చెప్పినది మిక్కిలి బాగుగనున్నది!"

శ్రీమంతుఁడనుచున్నాఁడు 'ఈమాటలు, సరిగా వలసమాటలే. వలసవారి కందఱకు వచ్చినవి ఒక్కమోస్తరుమాటలే. చాలు, చాలు, ఇట్లబద్ధములఁజెప్పి యెందఱికొంపలు దీసినావు.'

వలసవాఁ డదరిపడి 'వెంకటస్వామి, వీరుచెప్పమాట లబద్ధములు. మీరు నమ్మకుఁడు.

శ్రీమంతుఁడాపల్కులువిని తన తోలుసంచినుండి యొక పత్త్రిక దీసి యిట్లు చదువుటకు ప్రారంభించినాఁడు.

'సింహళద్వీపమందలి న్యూరావారాఇలియాలో అరవకూలి యొకఁడు తన యధికారియగు దొర యూక్సుకఱ్ఱతో కొట్టినాఁడని ఫిర్యాదుచేసెను. దండనాధికారి తన యజమానునిపయి అబద్ధము చెప్పినందులకు రు 50 ల జరిమానా లేనిచో నెలదినములు ఖయిదు విధించినాఁడు. స్వల్పముగా గొట్టినాడనిన దొరకు రు 5 లు జరిమానా.

రత్నపురములో నొకకూలివాఁడు పారిపోయిన తనభార్యను వెదకుకొనుటకై పోయినందులకు వాని యజమానుఁడాతఁడు పని లోనికిరాలేదని పిర్యాదుచేయఁగా దండనాధికారి యొకనెలశిక్ష విధించెను.

దక్షిణాఫ్రికాదేశమున కూలీలను కొరడాలతో నెత్తురుకారునట్లు కొట్టుట వారిపెండ్లాలను వారిపిల్లలను వారసులుగా నెంచకపోవుట, తలపన్ను, దాసీత్వము మున్నగువిషయములతో లోకము మారుమ్రోతలు మ్రోగిపోవుచున్నదిగదా.

కనడాదేశమునకు వలసపోయిన 'కామగాటమారా' యోడగతి యేమయినదో తెలిసినదా. ఆసిక్కులలో నొక్కరినయినను భూమిపయినిఁ బాదము పెట్టనియ్యలేదు. ఇట్టి సంగతిసందర్భములను దెలుపక, కప్పిపుచ్చి మోసముచేసి యీనోరులేని గొడ్లను బరదేశములకుఁ దోలెదవా. ఇట్టి నరమాంసవిక్రయకృత్యమును జేయుచు నింకను గారులఱచెదవా, చాలు, చాలు, కూలీలదిక్కుమొగమై మీరేయుటాకెకి పోవుచున్నారు.' అని యనఁగఁగా కూలీలలో నొకఁడు ప్రత్యుత్తరమియ్యఁబోఁగా నా

యజమానుఁడు వానిపయి గ్రుడ్లెఱ్ఱచేసి కొట్టబోఁగా నాతఁడూరకుండెను.

ఈపాపకృత్యము లోకజ్ఞుఁడాదిగాఁగల సమస్తజనులకు మహాఘోరమనిపించి నాతనితో జగడమాడుచుండిరి. శ్రీమంతుఁడీసందడిలో నాకూలీల ముక్కులదగ్గిర నేదియోమందు వాసన చూపునప్పటికి వారు మైకమును విడిచి, యచ్చటి సంగతిసందర్భములను దెలిసికొని వలసవానిని ధిక్కరించి శ్రీమంతుని చేరువ వచ్చి గూర్చుండిరి.

నిర్విణ్ణుఁడై వలసదారుఁడు మిన్నుఁ జూచుచు నప్పుడచ్చటనున్న వారందఱపయి నభియోగములఁ దెచ్చెదనని బెదరించుచుండఁగా స్టేషను సమీపించుటచేత రయిలుబండి నిలిచిపోయెను.

కాఫీ, వాణుం, అయ్యా, కాఫీ, పకోడా, లాడ్డూ, పాన్‌రోటీ, బిస్కట్, అని అఱచుచు, నొక అఱవ పోవుచుండెను. లక్కచెట్లు అయ్యా లక్కచెట్లు అని కేకలువేయుచు నొకబాలుఁడు ప్రతిబండిదగ్గరకు వచ్చుచుండెను. గొట్టములోనుండి యెగిరిపడు నీటిధారలతో మొగమద్దుకొనుటకయి సుకుమారులు కొందఱు బండిఁదిగి పోవుచుండిరి. కూలీలను వలసదారుఁడు లాగినను వారు పోలేదు. వలసదారుఁడు మఱియొకగదిలోనికి బోయెను. శ్రీమంతుఁడుగూడ బండిదిగి స్టేషనుమాష్టరుతో నేమియో మాటలాడి వచ్చెను. తత్క్షణమే మాష్టరు గార్డును తీసికొనివచ్చి యీనలుగురినిఁ జూపెను. మాష్టరు వారితో "మీకు టిక్కెట్లు లేకపోయినను భయములేదు. మీవలసదారుఁడేఁడీ చూపుమనఁగా వారు దిగి బండ్లన్నియు వెదకి యాతని జూపిరి. అధికారు లంతట నాతఁడున్న బండి కీలుకు తాళము వేసిరి.

ఆఱవ ప్రకరణము.

బండి కదలెను. నేను దీపపుపొయ్యి పయికిఁదీసి తుడిచి లోపలి కిరసనునూనె నంటుకొనుటకయి గాటుసారాచుక్కలు నాలుగు పోసి నిప్పుపుల్ల నంటించితిని. అది భగభగ మండుచుండెను. ఆమంటతోఁ జమురుమంట ప్రజ్వలించెను. మాబండిలోనివారెల్ల దీనిపయిపుననే దృష్టియుంచిరి. చేతిసంచిలోనుండి చిన్న గిన్నెతీసి యీమంటపయినిఁబెట్టి గిన్నెలో నీళ్ళు కొంచెము పోసితిని. ఆనీళ్ళు కాఁగుచుండెను. లలితగూడ దీపమును జూచుచున్నది. కాని లోకజ్ఞుని నడుగుచున్నది. 'బాబయ్యగారు, ఆగిన్నె మసికాదేమి.' లోకజ్ఞుఁడు ప్రత్యుత్తరమిచ్చుచున్నాఁడు. 'అమ్మా! మనయింటఁగల మామూలుపొయ్యిలోఁ గట్టెలువేయుదుముగదా, ఆకట్టెలు నలుగడలఁ గొట్టుగాలిచేఁ గదల్పఁబడుటచేత మంట తక్కువయుఁబోగ యెక్కువయు వచ్చును. ఆపొగ తిన్నఁగా మండని కట్టెల మసి. నిప్పు బాగుగామండిన తరువాత మంచిసెగ దగులునప్పుడు నిప్పుపయి నేదయినఁ బాత్రమును బెట్టితిమేని విస్తారము మసి గాదు. అప్పుడు కట్టెలవలన మంట (సెగ) యెక్కువయగును. ఈదీపములోఁబోసిన కిరసనునూనె యంతయుఁ గాలి, దీపము వేడిగానే వచ్చుచున్నది. కాలనిమసి యేమియులేదు. అందువలన గిన్నె మసిగాదు" లలిత యీసంగతిని విని మన యింటికిఁబోయినపిమ్మట నిట్టి పొయ్యి యొకటి తెప్పించుకోవలెననెను. నేను దీపముపయిఁ బెట్టినసీళ్ళు పలుసలఁ గాఁగెను. రయిలుప్రయాణకంబె దీపముమంటప్రయాణ మెక్కువగానుండెను. అట్లు కాఁగిన నీళ్ళలో నొక చిన్నబిళ్ళ వేసితిని. తత్క్షణమే తేయాకువాసన మాబండిలోనివారం దఱకుఁగొట్టెను.

ఇంకొకమాత్ర వేసితిని. అది యేమిటని వాగ్ధీరుఁడడుగఁగా శ్రీమంతుఁ డది పంచదారమాత్ర యని చెప్పెను.

పాలడబ్బాతీసి దానిలోఁ గొంత మఱియొకగిన్నెలోఁబోసి నీళ్ళతోఁ గలుపఁగానే యవి పాలాయెను. తేయాకుగిన్నె దింపి మఱల పాలగిన్నె ప్రొయ్యిమీఁదఁ బెట్టితిని. 4, 5 నిముసములలో నవి కాఁగి పొంగువచ్చెను.

పొంగుచుండఁగనే లలిత నేనడుగకుండనే ' అయ్యో, నీళ్ళు చల్లండి" అనెను. నేను కొంచెము నీళ్లు చిలికితిని.

వాగ్ధీరుఁడు తోడనే భర్తృహరిలోని పాలపద్యము నిట్లు చదివెను.

చ. క్షీరముమున్ను నీటికొసఁగెన్ స్వగుణంబులు దన్నుఁజేరటన్
క్షీరమునప్తమై కనిచిచ్చురికన్ వెతచేజలంబు దు
ర్వారసుహృద్విపత్తిఁగనివహ్నిఁ జొరంజనె దుగ్ధమంతలో
నీరముగూడి శాంతమగు నిల్చు మహాత్ములమైత్రి యీగతిన్.

శ్రీమంతుఁడదివిని ఏనుగ లక్షణకవి ఆంధ్రీకరణమునకంటె ఎలకూచి బాలసరస్వతి పాలపద్యమే బాగుగానున్నదని యిట్లు చదివెను.

మ. మునుతన్గూడిన నీళ్ళకున్ నిజగుణంబుల్పాలిడున్ బాలు గ్రాఁ
గు నెడ న్వాదిన దించియజ్జలము గ్రాఁగున్ దానతమ్మిత్రతా
శనమున్గాని వహ్నిఁ జూచిఁ జఱఁ జాల్యాంతం బొనర్చున్ జలం
బునయుంచిట్టివి సఖ్యముల్సురభిమల్లా నీతివాచస్పతీ.

లోకజ్ఞుఁ డీరెంటినివిని ' అమ్మా లలితా, యేపద్యము ముద్దుగానున్నది. లలిత 'బాబయ్యగారు, రెండవపద్యములో 'సురభిమల్లా నీతి వాచస్పతీ ' యను అంత్యనియమము మీఁద

నుండుటచేతఁ గవికి స్వాతంత్ర్యము తగ్గినది. మొదటిపద్యములోఁ గవికట్టి నిర్బంధము లేదు. అందువలన ధారాళముగా నున్నది. ఇదిగో యీశ్లోకము భర్తృహరి మూలము.

శ్లో. క్షీరేణాత్మగతోదకాయహి గుణా దత్తాః పురా తేఽఖిలాః
క్షీరోత్తాపమవేక్ష్య తేన పయసా స్వాత్మా కృశానౌ హుతః
గన్తుం పావకమున్మనస్తదభవద్దృష్ట్వా తు మిత్రాపదం
యుక్తం తేన జలేన శామ్యతి సతాం మైత్రీ పునస్త్వీదృశీ.

అవ్యక్తమాధురీధురీణములై యమృతప్రాయములయిన నానుడతిపలుకు లచ్చటివారినెల్ల నాకర్షించెను. ఇంత లేఁతవయస్సున నీమె యింతవిద్య యెట్టులనేర్చెనని యచటివారాశ్చర్యపడిరి. శ్రీమంతుఁ డనుచున్నాఁడు భర్తృహరిమూలముకూడ కొన్నిచోట్ల రుచిగాలేదు.

లలిత ' బాబయ్యగారు మన మిప్పుడావిమర్శచేయుచున్నామా ' యనెను.

వారిట్లు భాషావాఙ్మయవిమర్శ చేయుచుండఁగా నేనొకకొనక తేనీళ్ళలోఁ గాఁచినపాలు పోసి చల్లార్చుచుంటిని. లోకజ్ఞుఁడు నావంకఁ జూచియుఁ జూడనట్లు బండిగవాక్షమునుండి తల బయటఁబెట్టి చూచుచుండెను. వాగ్ధీరుఁడుమాత్రము నావంకనే చూచుచుండెను. నేను తీసిన నాలుగుగిన్నెలలోఁ గాఁచిన తేనీళ్ళు సమముగాఁబోసి లోకజ్ఞున కీయఁబోఁగా నాతఁడు 'వలదు, వలదు, వారు పుచ్చుకొనుఁడు' అనెను. నేను మాటమాటాడక వారు పుచ్చుకొనక తప్పదని సూచించునట్లు తలయూఁచితిని. అతఁడంగీకరించి కైకొనెను. రెండవది వాగ్ధీరున కొసంగితిని. అతఁడేమియు మాటలాడక కైకొనెను. మూఁడవగిన్నె తీసి శ్రీమంతున కీయఁ

బోఁగా నాతఁడు 'అయ్యా, నాచిన్నమనవి వినుఁడు, మీరు పెద్దలు. సాధుసత్కారము నిరాకరింపఁదగదు. అయినను నేను పుచ్చుకొన్నట్లే యెంచి మీరీపాత్ర నాచిన్నదానికిండు పద్యములు శ్లోకములు చక్కఁగాఁ జదివినది. మీరు వినలేదు కాఁబోలు' అని వినయవినమితగాత్రుఁడై వేడుకొనెను. నేను లోకజ్ఞునియెడలఁ బ్రవర్తించినట్లే ప్రవర్తించితిని. శ్రీమంతుని మాటలాడక పుచ్చుకొమ్మని వాగ్ధీరుఁడు నిర్బంధించెను. నాలుగవపాత్ర దీసితిని. శ్రీమంతుఁడు నావంకఁ జూచుచుండెను. నేను పాత్రను గ్రిందపెట్టితిని. ఆతనిదృష్టియుఁ గ్రిందికివాలెను. అంతట నాపాత్రలో మఱియొక చక్కెరయుండవేసి గరిటెతోఁ గలిపితిని. శ్రీమంతుని మనస్సు చల్లఁబడెను. వెంటనే నేనాపాత్రదీసి లలిత కందిచ్చితిని. ఆమెయు 'వలదు, వలదు, మీరు పుచ్చుకొనుఁడు, కష్టపడి కాఁచితిరి. మీరు సగము పుచ్చుకొని సగమైన నాకియ్యండి, బాబయ్యగారు మీరు చెప్పండి' అనెను.

లోకజ్ఞుఁడు 'అమ్మా నీవు పుచ్చుకొనుమమ్మా,' వారికి మనస్సు చిన్నబోవు' ననెను.

లలిత గిన్నె పుచ్చుకొని చప్పరించెను. శ్రీమంతుఁడంతదాఁక తాను దేనిన్నను జల్లార్చుచున్నట్లుండినవాఁడిప్పుడు తానును బుచ్చుకొనెను. ప్రక్కనే గూర్చుండియున్న యాత్రార్థిని 'బాగుగనున్నది. రత్నములు బంగారముతోఁ జేరినఁ జూచువారికి ముద్దుగానుండును' అని యూరకుండెను. యాత్రార్థిని యిట్లు పల్కుచున్నప్పుడు మాబండిలోని ముసలివాఁడొకఁడు బొక్క కుదురుపట్లు దగ్గుటచేత నామెమాట లెవరికిని వినఁబడలేదు. దగ్గు నెమ్మదిపడినతరువాత నామె మఱల నాపలుకులను బల్కలేదు. నేనుమాత్ర మామాటలను వింటిని. లలిత శ్రీమంతునివంకఁ జూ

డనేలేదు. లోకజ్ఞుఁడు తనపాత్ర తొలిచియిచ్చెను. లలితయుఁ దనపాత్ర తొలిచి పినతండ్రిచేతికిచ్చెను. వాగ్ధీరుఁడు శ్రీమంతుని పాత్రఁ గైకొని తొలిచియిచ్చెను. నేను మఱలఁ బాత్రలో నీళ్ళుపోసి పొయ్యిమీఁదఁ గాఁగఁబెట్టితిని.

లోకజ్ఞుఁడు వాగ్ధీరునితో 'అయ్యా, పూర్వము మనవారు సోమలతారసమును బానముచేసెడువారు. ఈ కాఫీ తేయాకు లప్పుడు లేవు. వీనినిఁ ద్రావుటవలన నగ్నిమాంద్యము కలుగునని చెప్పుచున్నారు' వాగ్ధీరుఁడందుకొని 'తాము సెలవిచ్చినమాట నిజమే, సోమలతాపానము గొంచెము మత్తుగలిగించునేగాని యజీర్ణము మున్నగు వ్యాధులను గలిగింపదు. నేనొకసారి కలకత్తాప్రాంతముల నున్నప్పుడా లతను దెప్పించి కాఁచి పుచ్చుకొంటిని. విస్తారము శ్రమపడువారు శ్రమనివారణార్థము సోమలతాపానము చేయవలసినదనియే నాయభిప్రాయము తేనీటికంటె కాఫీ కొంచెము మెఱుగు. నేనిప్పుడు తేఁద్రావితినిఁగదా యిఁక నాకీరాత్రి నిద్రరాదు దీనియందీ జబ్బుగుణమున్నది'' అనఁగానే శ్రీమంతుఁడనుచున్నాఁడు. 'తేనీటిని నేనెప్పుడు పుచ్చుకొన్నను విరేచనతీవ్రత గలుగును. [illegible] మనదేశమందే పైరుచేయఁబడుచున్నది. సింహళద్వీపమందును, నీలగిరి కోయంబత్తూరు ప్రాంతములను, కలకత్తాప్రాంతములయందును, మైసూరురాష్ట్రములోను, తే, కాఫీలు పయిరుచేయఁబడి, ఇంగ్లాండు, జర్మనీ, ఫ్రాన్సు, అమెరికా మున్నగుదేశములకు ఎగుమతి చేయఁబడుచున్నది. తేనీటికంటె నే నింటనున్నప్పుడు శుంఠికషాయములోఁ బాలు పంచదార బోసి పుచ్చుకొనెదను. అది యెంతేనింపుగానుండును. ఈమధ్య నొకవార్తాపత్రికలోఁ బెన్నేరుగడ్డల కషాయము మిక్కిలి ప్రయోజనకారి యని వ్రాయఁబడియున్నది. టీ,

కాఫీలు ద్రావువారు సరియయిన వేళకు వానిం ద్రావరేని కణతల దరుసట్లు తలనొప్పివచ్చును. పైనిఁజెప్పఁబడిన రసాయనము లట్టి విగావు" వాగ్ధీరుఁ డీపల్కులకు సలరి యిఁకముందీ టీ, కాఫీలను ద్రాగకుండుటకయి ప్రయత్నించెదనని చెప్పెను.

పాత్రలోనినీళ్ళు కలసలఁ మఱగుటచేత టీబిళ్ళ వేసి, పాలు కాఁచిపోసి, పంచదారమాత్రవేసి దింపి కొంచెము కొంచెముగా చప్పరించితిని. లలిత లావుపాటి యరఁటిపండొలిచి తేనెలోముంచి నాకిమ్మని పినతండ్రిచేతికిచ్చెను. లోకజ్ఞుఁ డామె సమయజ్ఞతకుఁ బ్రీతుఁడై నాకాపండఁ డిచ్చుచు "అయ్యా, అరఁటిపండ్లు విక్కిలిబలముచేయును. ఇప్పుడిప్పుడీ యరఁటిపండి విశేషము లకెంతేఁ బోవుచున్నది. అచటివారు దీనితో ననేకవిధములైన పిండివంటలుచేసి మనకే పంపుచున్నారు" అని చెప్పెను.

నేను తేఁద్రావి దీపమార్పునప్పటికి రైలు నిలిచిపోయెను.

మామిడిపండ్లు, మామిడిపండ్లు, లక్కపిడతలు, లక్కచెట్లు, పువ్వులు మొగలిపువ్వులు, అని కేకలుపెట్టుచు మనుష్యులు దిరుగుచుండిరి. ఇచ్చట యెక్కువారుగాని, దిగువారుగాని విస్తారముగా లేరు. నాలుగువ్రేళ్ళకుంగరములు పెట్టుకొని మధిరఅంచు ఎఱ్ఱతలగుడ్డ వదులుగాఁ జుట్టుకొని కావడితో వెంట చాకలిరాఁగా, నెవ్వరో యొక గృహస్థు మా బండిలోనికి వచ్చెను.

ఏడవ ప్రకరణము.

రైలుసాగెను బండిలోనికెక్కిన జమీందారీ యుద్యోగి కూడ బండినెక్కిన చాకలివంకఁ జూచెను. చాకలి రత్నకంబళము విప్పి బల్లమీఁద పఱచుటకై ప్రయత్నించెనుగాని యచటనే గూర్చుండియున్న వాగ్ధీరుఁడు తనయజమానునికంటె గొప్పదర్జాగల వానివలెఁ గానుపించినందుననో సులోచనములలోనుండి చూచుచు మెఱయుచున్న శ్రీమంతునిచూపులకు బెదరియో యేలొకో తివాసీమీఁదవేసిన చేయితీయలేదు.

చాకలి మాత్రము "కూర్చోరా అబ్బి నీకేమీభయము లేదని" వాగ్ధీరుఁడెంతచెప్పినను బల్లమీఁదఁ గూర్చుండక క్రిందనే కూర్చుండెను.

జమీందారీ శానేదారునకు నాలుగువ్రేళ్ళకు నాలుగురెండ్లు యెనిమిది యుంగరములును, మణికట్టుదాఁటి ముంజేతులమీఁదఁ బడు సింహాలలాటపు మురుగులును, బంగారు మొలత్రాడు, మొలత్రాటికి వ్రేలాడఁగట్టిన తాళముచెవుల బొరుగొలుసును వాగ్ధీరుని దృష్టి నాకర్షించెను.

నుదుట కుంకుమబొట్టు, దానిక్రింద సన్ననిచుక్కబొట్టు, కనుబొమ్మలసందున పొడిపసుపు పండెట రాజవశ్యమునకై కట్టిన తాయెతులుగల పటాణీవేషమేమో యనునట్లుండెను. ఉంగరములుగాఁ జుట్టఁబడిన గిరజా వెంట్రుకలు తలగుడ్డక్రింద వూఁగుచుగా నుండెను.

మామూలు వాడుకచొప్పున చాకలి కాళ్ళుపిసుకుటకుఁ బ్రయత్నించెనుగాని శానేదారు తానెక్కినబండిలోని వారినిఁ

జూచి చాకలి నాపనిఁజేయనీయలేదు. చాకలి యేదియోయొకపనిఁ జేయకుండరాదని కాఁబోలు యజమానుని దగ్గరనున్న యిత్తడి గొట్టములోని పొగాకుతీసి యుండలు జుట్టుటకుఁ బ్రారంభించెను. ఉండలుచుట్టుట పూర్తికాఁగానే చుట్టచుట్టి ఠాణేదారుగారిచేతి కిచ్చెను. ఠాణేదారు కాల్చక బల్లమీఁదఁ బెట్టియుంచెను. చాకలి తన యజమానుఁడెందులకో మారిపోయినాఁడనుకొని యూరకుండెను.

వాగ్ధిరుఁడనుచున్నాఁడు "పాపము మీకుఁజుట్టకాల్చుట యలవాటుకాఁబోలు ఇదిగో యిటువచ్చి కూర్చుండి కాల్చుకొనుఁడు.

ఠాణేదారు—ఎంతమాట! తమబోఁటి పెద్దలయొద్దఁగూడ కాల్చవలెనా?

శ్రీమంతుఁడు—మీరెంతదూరము ప్రయాణము చేసెదరు.

ఠాణే—ఇక నాలుగుస్టేషనులవరకు వచ్చెదను. తామునాకొక సహాయము చేయవలెను.

శ్రీమం—నేను విద్యార్థిని నేనేమి సహాయముచేయఁగలను.

ఠాణే—మాటసాయము, వ్రాఁతసాయము. మాజమీందారుగారు గవర్నరుగారి ఆఫీసులో మెంబరుకావలెనని ప్రయత్నించుచున్నారు. ఆయనకు మీ "వోటు" యీయవలెను.

శ్రీమం—అదిగో మాలోఁబెద్దలక్కడ కూర్చుండినవారు. వారు లోకజ్ఞులు ఈవిషయమై మీరెంత యాలస్యముగా బయలుదేరినారేమి.

ఠాణే—అప్పుడే యిదివరకెవరైన వచ్చినారాయేమి?

వాగ్ధిరుఁడు—వచ్చినారా యందురేల? ఆప్రక్కబండిలో 12 గురు మనుష్యులిందునిమిత్తమే రెండవసారి ప్రయాణము చేయుచున్నారు.

ఠాణే—మాజమీందారుగారి ప్రకారముగా నుత్తరము లచ్చువేయించి యందఱకుఁ బంపించినారు.

శ్రీమం—(ఉత్తరమునుగైకొని చదువుచున్నాఁడు) అయ్యా లార్డుమార్లే ప్రభువు మనకుదయచేసిన స్వాతంత్ర్యమును వినియోగించుటకై నేను గవర్నరుగారి ధర్మసభలో సభ్యుఁడనుగానుండి మీరుకోరిన విషయములను దేశహితకార్యములను యథాశక్తి నిర్వహించెదను. కాబట్టి నాకట్టి సభ్యతకలిగించుటకై మీసాహాయ్యము నపేక్షించుచున్నాను.

1. నేనిదివరకు దేశహితమునకై యనేకకార్యములను జేసినాను పెద్దమేడకట్టి 8 సంవత్సరము లనేకులను బోషించినాను.
2. పురపారిశుద్ధ్య సంఘములో 3 సంవత్సరములు గవర్నమెంటువారి సభ్యుఁడనుగా నేర్పఱుపఁబడి 300 స్థలాక్రమణములుతీసి వేయించినాను.
3. బీదలైనవర్తకుల కనేకులకు వారిహితమునుగోరి నె 1 కి నూటికి రు 1-8-0 చొ॥ వడీకిచ్చి కొన్నివేలుపుచ్చుకొన్నాను.
4. సంగీతవిద్య నశింపకుండ ననేకులావిద్యాపాటవముకలవారిని బోషించినాను.
5. నాకొక సొంత గుఱ్ఱపుబండికలదు. దానిమీఁదనెక్కి యెంతయెంత పనులనైనఁ జేయఁగలను.

6. 20, 30 వేలవరకు కోర్టువారికి స్టాంపులఫీజు లిచ్చుటచేతను 10, 15 వేలవరకుఁ ప్లీడరులకు గట్నములిచ్చుటచేతను, సివిలు క్రిమినలు చర్యలయందు నాకుగల యనుభవమును మీరు గ్రహింపవచ్చును.

7. ఈమూడుజిల్లాలలో నాకనేకులుమిత్రులు, బంధువులు, ఉద్యోగస్థులు కలరు. వారెల్లరు నాకొఱకై ప్రయత్నము చేయుటవలననే నేను వారికెట్టి యుపకారములు చేసియుందునో సానోట చెప్పరాదు గనుక మీరూహించుకోవలయును.

సభ్యతవచ్చినతరువాత గూడ మిమ్ముల నప్పుడప్పుడు చూచి మీరు కోరినసంగతులను నిశ్చయముగా గవర్నరుగారియెదుటఁ బెట్టగలను. కాఁబట్టి నాకు మీవోటు (అంగీకారచిహ్నము) ఇప్పింపఁగలందులకుఁ గోరుచున్నాను.

వాగ్ధిరుఁడు చక్కఁగానున్నది. ఇఁకొకటిగూడ వ్రాయవలసినది. తాను జీవించియుండుటగూడ ప్రజోపయోగార్థమే గనుక 8 అని అంకెవేసి యావిషయముగూడ వ్రాయవలసినది.

తాణేదారుఁ డీపల్కులను విని చిన్నబుచ్చుకొని "అయ్యా, క్రొత్తసంగతులు వచ్చినవి మనలో మనుధర్మశాస్త్రప్రకారము బ్రాహ్మణుఁడు కీర్తినిసయితమభిలషింపఁగూడదని చెప్పఁబడియున్నది. తానుచేసిన మంచిపనులయినను జెప్పఁగూడదు. ఇట్లుండగా నీవిషయమై ప్రయత్నముచేయునప్పు డింగ్లీషువారిట్లే వ్రాసితే యుదురని యెవరో సలహాయిచ్చుటచేత నాప్రకారము చేసినాఁడు. అయినను మాజమీందారుగారికీపని యెందులకు మేమనఁగూడదుగాని, కావలసినంత యెప్పటికి—ఎవ్వరయినను దమ్మును వచ్చి

దేహీ యని యడుగుదురు గాని వారిట్లు ప్రజలను యాచించుట యేమిటి నేను తాణేదారునే యైనను నన్నుఁ జూచినప్రజలు గడగడ వడఁకెదరు. నేనెవ్వరినిఁగూడ యాచింపలేదు. నేటికి నాకిట్లు సంప్రాప్తమయినది. గవర్నరులతో చేతిలో చేయివేసికొని, చెట్టాపట్టాలు పట్టుకొని తిరుగువారికిఁ దమకిందువలనవచ్చు క్రొత్తగౌరవమేమిటో నాకుఁ దెలియదు. ఇందుక్రింద 6000 వేల రూపాయిలు వ్యయపెట్టుటకు తీసియుంచినారు. ఈకాగితము లేకుండ నుండిన కొంతమేలేమో ఇదివరకాయనదగ్గర ననేకలాభములు పొందినవారే యీవిషయములో వెళ్లి యడుగఁగా సరే లెండు చూతము. ఇట్టివిషయములు మీకుఁ దెలియవు. ప్రమాణము చేయఁగూడదు. అనుట కారంభించినారు. ఉద్యోగస్థు లాయనతో సరే యందురు నాతో "నామాట చెప్ప" అని కొందఱు 'మేమిందులో జోక్యము కలుగజేసికొనఁగూడదని కొందఱు' 'నేను మీజమీందారుగారితో మాట్లాడుదున'ని కొందఱిట్లు పలు పోకిళ్ళు పోయినారు.

వాగ్ధిరుఁడనుచున్నాఁడు 'తాణేదారుగారూ మీరుచెప్పినది సరిగాలేదు. జమిందారుఁడైన మాత్రమున మనుజుఁడుగాఁడా, పురుషధర్మములాయనకు మాత్రము పరమావధిగాదా! ప్రజోపయోగమై స్వార్థమర్పించుటకు వలయు వివేకము, విశ్రాంతి, ధనాదికములు మీజమీందారునికడఁగలవు. నేనాక్షేపించునది మీరిచ్చినకాగితములో వ్రాయఁబడిన వైఖరినిఁగూర్చి. అంతేకాని యాయనయీపని కనర్హుఁడనియుఁ బ్రయత్నము చేయరాదనియు గాదు నాయభిప్రాయము. మీజమీందారుఁడీసారి కాకపోయిన మరియొకసారియైన తప్పక గవర్నరుగారిసభలో నుండఁదగినవాఁడే

మీరిట్లు తిరుగుటయుఁ దప్పుగాదు. మీకీనూతన సాంప్రదాయములు, ప్రజాసేవామాహాత్మ్యతత్త్వము తెలియక యిదియాచనయనుకొనుచున్నారుగాని అదిగో యింకొక ష్టేషనురానిండు చూపించెదను, వెంకటరావుగారికోసమై యెట్లు దివానుబహద్దరులు, రావుసాహెబులు, పండితశిరోరత్నములు, న్యాయవాదులు, తమస్వధనవ్యయముతోఁ గృషి సలుపుచున్నారో యని యుపన్యసించునప్పటికి తాణేదారు చిన్నబుచ్చుకొని చాకలివాఁడీ ప్రసంగము నెక్కడ జమీందారునితోఁ జెప్పునోయని తహతహ పడసాగెను. వాగ్ధీరుని ప్రసంగమువిని లోకజ్ఞుఁడు రైలుసంచినుండి యొకకరపత్రమునుదీసి వాగ్ధీరునికిచ్చెను. శ్రీమంతుఁడుఁ దానినిట్లు చదువఁదొడంగెను.

ఆంధ్రమహాజనులారా! నన్ను మీరో గొందఱెఱిఁగియుందురు. నాకిదివరకు ప్రజోపయోగకార్యములలోఁ గలయనుభవమును వీలగునంతవఱకు ఫలింపజేయుటకుఁ జట్టనిర్మాణసభలోనికిఁ బోయిన బాగుండునని తోఁచి సభ్యుఁడగానుండుటకు నిశ్చయించుకొంటిని. నేనందులకర్హుఁడనని తోఁచినచో సంఘాభిప్రాయబలమును బురస్కరించుకొని నేనుత్సాహముతోఁ బనిచేయవలెనని కోరికగలదు. తక్కినభారముమీఁది, ఇట్లు, విధేయుఁడు.

వాగ్ధీరుఁడు జమీందారీయుద్యోగి దిక్కుమొగమై యిట్లనెను. 'చూచినారా! ఇట్లుండవలెను. ఈచిన్నయుత్తరములో నెంతో యర్థముగలదు. ఆత్మగౌరవము ప్రధానముగానున్నది. ఈ ధీశాలి జయప్రదుఁడైనచో దేశమునకుఁ జాలమేలు గలుగవచ్చును'

తాణేదారుఁ డీయంశములను వినుచు నేమిచెప్పుటకును జేతఁగాక యూరకుండెను.

శ్రీమంతుఁడనుచున్నాఁడు 'మనదేశమున కీపద్ధతి క్రొత్తది ఎట్లు కొనసాగునో చూడవలసియున్నది'

లోకజ్ఞుఁ డీపల్కులాలించి యిట్టిది మనదేశమునఁ బూర్వకాలమునుండియుఁగలదు, ప్రాతినిధ్యమునకుఁ బంచాయితీలే ప్రబలనిదర్శనములు పరిషత్తులు, న్యాయాన్యాయ వివేచనోచిత ధర్మసభలు మున్నగునవి మనదేశమునఁగలవు. కాని యిటీవల నవి విస్మృతములయినవి. ఈ నూతనపద్ధతి జయప్రదముగాఁ గొనసాగుననుటకు సంశయములేదు'

ఇట్లనుచుండఁగనే ప్రక్కబండిలోనుండి యొక న్యాయవాది మాబండిలోనికివచ్చి మాప్రసంగము నందుకొని 'మాగ్లేప్రభువు దూరదర్శిత్వమునకును, విశాలహృదయమునకు నీనూతన సంస్కరణము ప్రబలనిదర్శనము. పిచ్చికుదిరినగాని పెండ్లికాదు. పెండ్లియైనగాని పిచ్చికుదరదను మొండివాదము నటుండమని, దేశాందోళమును లక్ష్యపెట్టక, రాజ్యతంత్రమును సులువుగ్గా, జయప్రదముగా, జనసమ్మతముగా, ప్రభుభక్తిపూర్వకముగా, నడపుమార్గము నుపపాడించినాఁడు. మాగ్లేప్రభువు హిందువులింకను గొప్పపనులను జేయుట కర్హులుకారను వారిలోనివాఁడుకాఁడు.

తాణేదారుఁ డీపల్కులను విని 'మీరిట్లనుచున్నారుగాని మనవారు లంచగొండులు, పక్షపాతముతోఁ బ్రవర్తించెదరు. మాయూరిలోని ప్రజలు పదిదినములక్రిందట మాకుఁ గలెక్టరుగా నొక దొరనుబంపమని మహజరిచ్చినారు. దొరలు న్యాయైకరతులు.

మాకు వెనుకనున్న డిపూ్యటీకలెక్టరుగారి కావకాయజాడీలు పంపలేక నాప్రాణములు కడపట్టినవి. ఇంకొకచోటనున్న డిపూ్యటీకలెక్టరునకు నేతిడబ్బా లెన్ని వెళ్ళినవో మీ రెఱుఁగరు. ఉద్యోగస్థుల లంచములతో జమీందారీలు యింట్లు గుల్లలగుచున్నవి. ఉద్యోగస్థులయిండ్లలో కార్యములైతే జమీందారు లప్పుపత్త్రిములు వ్రాయవలసినదే. దొరలేయధికారులయితే, యిట్టియాపదలులేవు. నేను మాజమీందారుగారికి వోటునిమ్మని యొకదొరగారిదగ్గరకు వెళ్లినాను. ఆయన నన్నుఁజూచి కుర్చీయిచ్చి మర్యాదచేసి 'మంచిది మీరువెళ్లండి, మేము మంచివారికే మా వోటుయిస్తాము. వెళ్లండి, సలాం, సలాం' అని రెండునిముసములలో వారితోఁడిపనిని ముగించినారు. ఇఁకమనవారో—' అనుచుండఁగా న్యాయవాది యందుకొని 'అయ్యా! మీరుచెప్పినది చక్కఁగాలేదు. మనవారందఱు లంచగొండులనియు, మనవారందఱు న్యాయాసక్తులుకారనియు మీయభిప్రాయమా? సీమదేశములో నింతకన్న నసందర్భముగానుండును. ఆరహస్యములు మీ రెఱుఁగరు. మానవస్వభావమన్ని దేశములయందు నొక్కటే విధముగానుండును. దొరలందఱు దేవతాస్వరూపులేయైనపక్షమున వారిదేశములోఁ గారాగృహములెందుకు. అందులోఁ గ్రిక్కిరిసి నేరముచేసినవారలుండనేల? అచ్చట విశేషించి యొకరి నొకరు చంపుకొనుట యెందులకు. అచ్చట లంచములను గొనునధికారులను శిక్షించుట లెందులకు. మనదేశములోనేగదా హరిశ్చంద్రుఁడుపుట్టి సత్యవాక్యమును బరిపాలించెను. ఇచ్చటనేగదా మహాపతివ్రతలుద్భవించిరి. ఇచ్చటి సమ్మితహిందువన్నగమునవే గదా మానవసంతతికత్తేడ మొనసంగఁజాలు నీతిపద్ధతులు కొన్నోల్పఁబడెను. వేలకొలఁది సంవత్సరములనుండి నమ్మఁబడినవాట

లరుగుటచేతఁ బ్రాఁతగిలి యొకప్పుడు కొందఱకు మనోరంజకములుగా నుండవు.

ఇంగ్లాండుదేశము నిన్నమొన్నటిది. ఎన్నోవేల యేండ్లక్రిందఁ గనిపెట్టఁబడిన యనేకాంశములా దేశమున నిప్పుడిప్పుడు కనిపెట్టఁబడుచున్నవి. ఏవిషయమైనను క్రొత్తఁగా నేర్పఱుపఁబడినప్పుడు మిక్కిలి శ్రద్ధతో, భక్తితో, నెఱవేర్పఁబడుచుండును. ప్రాఁతగిలినకొలఁది వానియందలి యాకర్షణము తగ్గును. అంతేగాని మానవజాతి సిద్ధములైన సహజగుణములన్నిచోటుల నొక్కవిధముగానే యుండును. మీరు జమీందారీ యుద్యోగస్థులగుటచేత లంచములు లంచములని పలుసారులు చెప్పుచున్నారు. దానికిఁ గారణము మీరేయని నాయభిప్రాయము. మీజమీందారులు ధర్మపరిపాలనము సేయరు. స్వతంత్రరాజులవలె మీక్రింద నుండు రయితులపై నధికారమును జెల్లింపఁజూచెదరు. మీజమీందారులకు నియమితమైన భూమిసిస్తును వసూలుచేసుకొనుట తప్ప మరియేయితరాధికారమును లేదు. అట్టియధికారము సర్కారువారిదై యున్నది. ఆయధికారమును మీచేతిలోనికిఁ దెచ్చుకొనవలెననియు, నట్టియధికారదండమున రయితుల నాడింపవలెననియు మీకుకాంక్షగలిగినప్పుడెల్ల మీరు లంచములిచ్చి యధికారులనుండి యాయధికారమును గొనుచున్నారు. ఇది మీకక్కఱలే దనుకొనుడు. ఇఁకమీకొకధికారితో నేమిపనిగలదు. ఏపనియును లేక పోయిన మీరెందులకు లంచములిచ్చెదరు. లంచములవిషయమున నిందయ్యలం జమీందారులనియే చెప్పకతప్పదు. తూర్పున నొకగొప్పసంస్థానమున్నది. అచటి మేజిస్ట్రేటు, తహశీలుదారు, మునసబు, సబురిజిస్ట్రారు, పోలీసు ఇనస్పెక్టరు మొదలగు

నుద్యోగస్థులకందఱకు వారికి సర్కారువారిచ్చు జీతములలో సగ
ముచొప్పున నాసంస్థానమునుండి జీతములియ్యఁబడెనఁట. ఇది
రివాజు, సాధుసత్కారమును నిరాకరింపఁగూడదనునట్లు వారీస
త్కారమును నిరాకరింపరు. ఇంకొక జమీదారీగలదు. అచటి
ప్రభువు దుర్నీతిపరుఁడు. వానికంటఁబడిన నేస్త్రీనైనను విడిచిపె
ట్టఁడు. అతని దుష్టచేష్టలను బహిరంగపఱచకుండుటకై పోలీసు
వారికి మేజస్ట్రీటునకు నిరంతరము లంచములిచ్చి పోషించు
చుండెనఁట.

ఇంకొక జమీదారుఁడుగలఁడు. అతఁడెక్కువ సిస్తు వసూ
లుచేయవలయునని బీదరైతులను చిక్కులు పెట్టుటకై యెప్పుడు
నధికారమండలము నాశ్రయించియుండును. ఈయొక జమీదా
రుని నేనెఱుఁగుదును. అతఁడెప్పుడు కోర్టుమందరనే యుండును.
పాపలాబాకీవున్న రైతుపైఁగూడ వ్యాజ్యము వేయును. ఇట్లు
జమీదారులు తమకఖించిన కోర్కెలను గొనసాగించుకొనుటకై
తమకులేని యధికారమును స్వల్పకాలమెక్కువ ధనమిచ్చికొనె
దరు. ఇదియే లంచము లభివృద్ధియగుటకుఁ గారణము. కాఁబట్టి
లంచములను దగ్గించుటయు హెచ్చించుటయుఁ బ్రజలయందు
న్నది. ప్రతివాఁడును న్యాయపక్షమందే నడచుటకు బ్రయత్నిం
చినచో లంచములేయుండవు. ఇట్లనుటచేత లంచములను బరిగ్ర
హించువారివలనఁ దప్పులేదని నాయభిప్రాయముగాదు. వారికిఁ
బ్రోత్సాహము కలిగించువారనఁగా లంచములిచ్చువారు లేనిచో
నదితగ్గును. అదిగాక లంచము లపుచ్చుకొను అధికారులను
బ్రజలు శిక్షాస్మృతికి లోఁబఱచినచో లంచములు తగ్గును.

లంచములు దేశప్రఖ్యాతికి భంగకరములు, వానిని బుద్ధి
మంతులెల్లరడఁచుటకు నిరంతరము ప్రయత్నించవలసినదే. లంచ

మును బయలుపెట్టుటకుఁ గొన్నిచిక్కులుగలవు. వాని నేరములను
గూర్చి నిర్భయముగా వ్యక్తీకరించుట కొక్కవివేకవర్ధని, ఒక్క
వీరేశలింగముపంతులు చాలఁడు. వేలకొలఁది వివేకవర్ధనులు వేల
కొలది వీరేశలింగములు కావలయును. అప్పుడు లంచములు
కొంతవరకాగును. ప్రజలయందు నీతిసంపద వర్ధిల్లవలెను. శాసన
నిర్మాణసభయందీ కల్లోలము గలిగించి, నూత్నశాసనమును బ్రవే
శపెట్టుధీరుఁడే మనకిప్పుడు గావలయును. అట్టివాఁడే యీతఁడు.
ఆయన నాధర్మసభకుఁ బంపుటకొఱకే మేము ప్రజాసమ్మతమును
బ్రార్థించుచున్నారము. మాయూరిలోని న్యాయవాదులందఱము
బయలుదేరినారము. లోకజ్ఞుఁడుగారిందుగలరని యిచ్చటికివచ్చి
నాను. అని చెప్పి జేబురుమాలతో నుదుటిచెమటను దుడుచు
కొనుచుఁ గూర్చుండెను. లోకజ్ఞుఁడా న్యాయవాది వాగ్ధోరణికిఁ
బ్రీతుఁడై యిట్లనుచున్నాఁడు. 'మీ వానిని నేనెఱుఁగుదును కాని
యిట్టివిషయములలో నిప్పుడే యిదమిత్థమని చెప్పుట మంచిపని
గాదు. ఇంకను గాలవిలంబముగలదు. ఎందఱు ప్రయత్నింతురో
పూర్తిగాఁ దెలియదు. వారిలో నెవ్వరెట్టివారో పర్యాలోచించి
తగినవారికి నాసమ్మతి నిచ్చెదనని మీరు గట్టిగా నమ్మవచ్చును'
తాణేదారుఁడీపల్కులకుఁ బెదవివిఱచెను. కాని న్యాయవాది సం
తోషించుచు నట్లయిన మేము విజయులమే. స్వార్థత్యాగముచే
తను, వివేకముచేతను, విద్యచేతను, సంపదచేతను, అధికారి చిత్త
వృత్తి నెఱుఁగుటచేతను మావాఁడు యుగంధరుఁడని చెప్పవ
చ్చును. కాని మీరు మీసమ్మతిని వినియోగించు పవిత్రకాల
మున నేనుజెప్పిన పైవిషయములనేమరక జ్ఞాపముంచుకొనెదనని
వాగ్దానమొనర్చినఁ జాలును.

లోకజ్ఞుడిపల్కులను విని "నాయభిప్రాయము నిదివరకే మనవిచేసితిని, మీకట్టిసందియమేల. విషయవిమర్శనము గావించెదనని మాత్రము మీరు నిశ్చయముగా నమ్మవచ్చు"ననెను. న్యాయవాది ప్రీతుఁడై 'సెలవు సెలవు' అనుచు వెనుకకుఁబోయెను.

ఈసంస్కరణము, ప్రాతినిధ్యము తద్విషయక ప్రయత్నపద్ధతులు ఠాణేదారునకు విస్మయమునుగలిగించి నివ్వెఱపడి చూచుచుండుటను శ్రీమంతుఁడు గ్రహించి యిట్లన మొదలుపెట్టెను.

"ఈప్రయత్నములను జూడవలయునన్న పశ్చిమఖండములలోఁ జూడవలయును. పార్లమెంటు సభ్యతకై ప్రయత్నించువాఁడు కనీసము ముప్పదివేల రూపాయిలైన వ్యయపెట్టవలయును. ఇందులకై ప్రయత్నించుట కుపసంఘములు ప్రతిజిల్లాయందును గలవు. ఒక్కొక్కని గుణాతిశయకథనము సల్పుటకై ప్రత్యేకముగా వార్తాపత్త్రికలు ప్రచురింపఁబడును. ఆదేశమున వార్తాపత్త్రికను జదువనినరుఁడే యుండఁడు. కాఁబట్టి యీపత్త్రికలోని పురుషునిఁగూర్చి వ్రాయఁబడిన సంగతులను జదివి యీమాతనినిఁ బ్రతినిధిగాఁ జేసికొందమనుచుండఁగా రెండవ వార్తాపత్త్రిక యింకొకనిఁగూర్చి వ్రాయును.

సభ్యత్వార్థులు సలుపు విందులు మిక్కిలి వ్యయోపేతములు. అతఁడాదినములలోఁ జేయవలసిన దానధర్మములపరిమితము. ఇందులోఁగత్తులు, పరువునష్టపు వ్యాజ్యములు, దెబ్బలాటలు, ఎన్నో జరుగును.

ఇంక నెన్నియో చిత్రములు జఱుగుచుండును. ఒకసారి తమయంగీకార మీయనని నంతమాత్రమున నచ్చటివారు నిరుత్సాహపడరు. ఒకరితరువాత నింకొక రీప్రకారము సభ్యనియామక సమయమువరకుఁ దిరుగుచునేయుందురు.

ఠాణేదారుఁ డీప్రసంగమును విని "చిత్రముగానున్నదండీ" అనఁగానే శ్రీమంతుఁ డిట్లనుచున్నాఁడు.

"ఇంకను జిత్రములు గలవు. బుద్ధిమంతుల బుద్ధిప్రభావ మెంతవఱకు వికసింపఁగలదో యంతవఱకు నీవిషయము వికసించినదనియే చెప్పవచ్చును. ఉండు, ఉండుఁడు" అని చేతితోలుపెట్టెతాళమునొత్తి యొకగ్రంథమును దీసెను. ఆపుస్తకము పయిభాగమున దీనజనుల నొకఁడు కేలూఁత యొసఁగి పయికిలాగుచున్నట్టుల జిత్రింపఁబడియుండెను.

లోపలిభాగము విప్పిచూడఁగా వందలకొలఁది చిత్రపటములు గలవు. ఇది యింగ్లాండుదేశమందలి పార్లమెంటు సభ్యతకై ప్రయత్నించుచున్న యొక యుదారపురుషునిఁ గూర్చిన గ్రంథము. ఆగ్రంథమునకు వెలలేదు. భాగవతగ్రంథమంత పరిమాణముతో ముద్దులుమూటకట్టు చిత్రఫలకములతో నలరారుచున్నది. ఠాణేదారుఁడా గ్రంథమును దీసి యొకబొమ్మను జూపి "యిది యేమిటి" యని యడుగఁగా శ్రీమంతుఁడు చెప్పుచున్నాఁడు—"అది జనులకోలాహలము. ఆమధ్య నిలుచుండిన పురుషుఁడే పార్లమెంటు సభ్యతకుఁ బ్రయత్నించుచున్నవాఁడు. ఆతనిచేతులు పట్టుకొనినవారాతని నెట్లయిన సభ్యునిగా నుండుమని బతిమాలుచున్నారు. దాని కాతఁడు 'నేననేక దీనజనాశ్రయములు నెలకొల్పవలెనని బద్ధకంకణుఁడనయి సర్వప్రపంచయాత్ర చేయుటకు బయలుదేరఁదలఁచుకొంటిని. ఈసారికి నన్ను విడిచిపెట్టుఁడు.' అని వారితో ననుచున్నాఁడు. ఈపలవఱుపున నున్నవారాతని పరోపకారశీలతకు మెచ్చుకొనుచున్నారు. ఠాణేదారుఁడామాటలాలకించి 'ఏమండీ! నాకుఁ దెలియక నడుగుచుంటిని, ఇం

డఱు బతిమాలిన నెంగులకాబెట్టు. మాజమీందారుగారుందుఁ నంటే యనేకులు ముక్కుమొగము విఱచుచున్నారు.

శ్రీమంతుఁడు చిఱునగవునవ్వి 'ఇదియంతయుఁ గల్పితము. ఇట్టివారినిఁ గొందఱను బ్రోగుచేసి ఫొటోగ్రాఫు దీసెదరు. ఇట్టి గ్రంథశతకములవలన మీవంటివారి ననేకులను భ్రమింపఁజేసెదరు.

కొన్ని వార్తాపత్త్రికలనే యాయాసమయములలోఁ బ్రచురించెదరు. వానికతిస్వల్పమూల్యము నేర్పఱచి లక్షలకొలఁది వెదజల్లెదరు. క్షౌరముజేయు మంగలులకు వందలకొలఁదిగానిచ్చి వారినిఁ దమకు వోటిచ్చుట కర్హులయినవారి కడకేగి భవిష్యత్సభ్యుని గుణవర్ణనము జేయుటకు నియోగించెదరు.

ఇంతవఱకు నాకుఁ దెలియదు గాని, నాలుగేండ్లనాఁడొకసారి పట్టణపారిశుద్ధ్యసంఘసభ్యతకయి ప్రయత్నించు ఘనుఁడొకఁడంగీకారము నీయఁగలజనులకుఁ గొందఱకు సారాపోయించుట నే నెఱుఁగుదును'' అని ఠాణేదారుఁడు వల్కెను.

లోకజ్ఞుఁడదివఱదాఁక లలితతో నేదియో మాటలాడుచుండెను. పట్టణపారిశుద్ధ్యసంఘ మనుమాట చెవినిఁబడఁగానే యాతఁడందుకొని 'మనదేశముఁగూడ నీవిషయములలో పశ్చిమఖండమును మించుచున్నది. ఒకప్పుడొకయూరిలో నొకమనుష్యునకు మునిసిపలుసభ్యత కావలెనని మనసుపుట్టెను. ఆసంగతి నెట్లో మఱియొకనితోఁ జెప్పెను, అది కొంచెము వెల్లడియాయెను. అంతట నలుగురు తంత్రజ్ఞులుచేరి యాతని నెట్లయిన నియమించెదమని ప్రమాణములుచేసి కార్యతంత్రమున కుపక్రమించిరి.

ఏమని చెప్పను! ఓటరుల జాబితా వ్రాసిరి. దానినిఁ బుచ్చుకొని యందులోనివారి గుణవర్ణనము చేసికొని ముప్పదియిద్దరు కనకాంగి మాటలకు లోఁబడువారనియు, ఇరువదియాఱుగురు అడిల్ షాకంపెనీ దాసులనియు, అడిల్ షాకంపెనీలో బ్రాందివిక్రయించెదరులెండి, నలువదిముగ్గురు వీరెసెట్టికి ఋణపడినవారనియు, డెబ్బదిముగ్గురు న్యాయవాదుల చేతిలోనివారనియుఁ బదునలుగురు ప్రతికక్షిబంధువులనియు నయినను వారిని మానిపింపవచ్చుననియు, మిగిలిన నలుబదియెనమండుగురిలో నాఱుగురు డిప్యూటీకలెక్టరుగారి చేతిలోనివారనియు, ఎనమండుగురు మునసబుగారంటే భయపడువారనియు, నలుగురుమాత్రము నాలుగుపదులవారనియు, తక్కినవారిమక్కున కేదోవిధముగఁ ద్రాళ్ళువేయవచ్చుననియు నిశ్చయించుకొనిరి. ఇందులకగు వ్యయమునకయి యెనిమిదివందలరూపాయలు దీసియుంచిరి.

మఱియొకనాఁడు సాయంకాల మానలుగురా గృహస్థునింటఁ జేరిరి, ఆనాఁడు పాటకచ్చేరి. కనకాంగి మేళము. సభ నిండియుండెను. అప్పుడొక దీనుఁడు పెడబొబ్బలు పెట్టుకొనుచువచ్చి అయ్యా రెండురాత్రులనుండి యన్నములేదు. నేను గొప్పకుటుంబపువాఁడను. తుదకు నాగతి యిట్లయినది. నన్ను రక్షింపవలె'నని కోరెను. ఆగృహస్థుఁడు, పరమకారుణికుఁడు 'నాయనా, నీవు యోగ్యుఁడవువలెనున్నావు, ఇదిగో! ఈబ్యాంకిచెక్కు తీసికొనిపోయి యేదయిన వ్యవహారముఁ జేసికొని జీవించు' మని యిచ్చెను. ఆచెక్కు నాబీదవానిచేతిలోనుండి యానలువురిలో నొకఁడు గైకొని చూచి 'ఆహా! దానమనిన నిట్లుండవలెను. రు 300 లు యిచ్చినారు' ఆదీనుఁ డిది గైకొని 'అయ్యా మీకు వందనము లనఁ'గానే నా గృహమేధి 'పరాత్పరునికి వందనములు

చేయుదము. సమస్తజనులను గాపాడువాఁడాతఁడే' యనఁగానే యిచటివారెల్ల తెల్లఁబోయిరి.

"ఎంతమంచివాఁడే-యీతఁడు-ఎంతమంచివాఁడే
వింతగాను దానముల-రవంతయైన కొంతలేక
పతితమును జేసిజనుల మంతనములదన్నువాఁడు"

అని కనకాంగి హస్తాభినయములతో గీతమును శ్రుతిరంజకముగఁ బాడఁదొడఁగెను. ఆదాత యీపల్కులను వినక క్షతియేదయినఁ బాడమనుఁడని చేతిసంజ్ఞ చేసెను.

ప్రజలాతని ధార్మికత నెంతయో గొనియాడుచుండఁగా నొక స్త్రీ తాను బిల్లలకుఁ జదువుజెప్పించుకొనుటకయి యీపట్టణమునకు వచ్చితిననియు, మిక్కిలి బీదరాలననియు మనవి చేసికొనెను. నలుగురిలో నొకఁడు వచ్చి గృహస్థుని చెవిలో నేమియో చెప్పెను. తత్క్షణమే యాతఁడా యువతికి రు ౧౦ లిచ్చుట కాజ్ఞయిడెను.

సభ జరుగుచుండెను. కనకాంగి హెచ్చుస్థాయిలోఁ బాట బాడుచుండెను. కేవల సంగీతవిద్యాలోలురు పాములవలెఁ దలలూపుచుండిరి.

అప్పుడు ముఖ్యప్రాణరావుగారు వచ్చుచున్నారని తెలియవచ్చెను. అతఁడు వేశ్యలను జూడఁడు. గృహస్థుఁడాతని మఱియొక గుమ్మమునుండి పిలిచికొనివచ్చి కూర్చుండఁబెట్టెను. అతఁడా పాటవిని పాటబాగుగానున్నది, కాని యది వేశ్యయేనా యనెను.

గృహస్థు—వేశ్య కాదనియే చెప్పవచ్చును.

ముఖ్య—అదెట్లు?

గృహ—వేశ్యయని నలుగుర నుంచుకోలేదు.

ముఖ్య—పోనీ యొక్కరనయిన యుంచుకొన్నదా.

గృహ—పెండ్లి వంటిదే.

ముఖ్య—ఏమో, యేమయినా, యిట్టివిగూడఁ జూడఁగూడదనియే నాయభిప్రాయము.

గృహ—బెంగుళూరి నాగరత్నము వారిపద్ధతి.

ముఖ్య—నాకిప్పుడావిషయములోఁగూడ నభిప్రాయము మారిపోయినది.

గృహ—నాకామాట తమరు సెలవీయలేదు.

ముఖ్య—నిజమే.

గృహ—సెలవిచ్చినట్లయితే నాయభిప్రాయమును జిటికెలో మార్చుకొని యుందును. నాకుఁ దమరెక్కువగాని తక్కినవారా.

ముఖ్య—మీకు మొదటినుండి నాయందట్టి దయయే.

గృహ—సరసులు, బుద్ధిమంతులు, విద్యాసంపన్నులు, మీవంటివారి స్నేహమువలన ననేక లాభములున్నవి.

ముఖ్య—మీసభ్యతాప్రయత్నము లెట్లున్నవి.

గృహ—మీదయతోఁ గూడుకొనియున్నవి.

అంతఁ జిఱునగవుతో నాతఁడు దాంబూలమును బుచ్చుకొని వెడలెను. గృహస్థు కనకాంగివైపుఁ జూచుచుండెను. ఆనాఁడింక నెన్నియో చిత్రవిచిత్రములు జఱిగెను" అని చెప్పెను.

వాగ్ధీరుఁడందుకొని నేను విన్నాను. ఆదినముననే, ఆదినమున చిరుపురీ నలుగురిలో వేషములు ధరించిన యిరువురని తరువాత

తెలిసినది వాస్తవమేనా. లోకజ్ఞుఁడు వాస్తవమే యనునంతలో బండినిలచిపోయెను. తానేడాగుఁడు చాకలితో దిగిపోయెను.

వాతాపిగణపతింభజే-వాతాపిగణపతింభజే-భజేవాతాపిగణపతిం-వాతాపిగణపతింభజే-భజే-వా-ఆ-ఆ-తాఆఆ-అని నోటితో సన్నాయి నూదుచు సమస్తకళలు గురుపించుచు నొక యంత్యజుఁడు ధర్మమునకయి స్టేషనులోని యినుపకఱ్ఱల సందునుండి యఱచుచుండెను. ఆపాటకు జోగుచు ననేకులాతనియద్భుతశక్తికి మెచ్చుకొనుచుఁ దోఁచినధర్మము జేయుచుండిరి.

ఎనిమిదవ ప్రకరణము.

మాబండి నియమితకాలమునకు ముందేకదలి దారినిఁ బోవుటకు మారుగాఁ దప్పుకొను పట్టాలమీఁదికివచ్చి నిలిచెను. తత్‌క్షణమే శ్రీమంతుఁడు బండిఁదిగి బిరబిరనడచుకొనుచు స్టేషను గృహామునకుఁ బోవుచుండెను. మఱికొన్ని బండ్లలోనుండికూడ మఱికొందఱు విద్యార్థులు జోళ్లుతొడుకొనియు, తొడుగుకొనకయు, షర్టులుమాత్రము ధరించి, బిరబిరబయలుదేరుచుండిరి. వారిలోనొకఁడు శ్రీమంతునిఁజూచి ‘ఏమోయి యెప్పుడు బయటకే రాకున్నావు నిద్రపోవుచున్నావా, కాఫీకైనను వచ్చినావు గావు, ఏమిటి బండియిట్లాఁగిపోయినది? ఏదైనాస్పెషలు వచ్చుచున్నదా యేమిటి, అనఁగానే శ్రీమంతుఁడు ‘మాబండిలో సజ్జనగోష్ఠిదొఱకినది. గవర్నరొకవేళ వచ్చుచున్నాఁడేమో’ అని దీర్ఘాలోచనా తత్పరుఁడై చెప్పఁగనే ‘అవునుసుమా. అయినను మాష్టరునిఁ గనుగొందాముపద’ అని యిరువురును బోయిరి.

స్టేషనుఅధికారి గవర్నరు వచ్చుచున్నాఁడనియు, నందులకై యీబండి యాలస్యముగా వచ్చుటచేత నింక నరగంటవఱకాఁగవలసివచ్చునని చెప్పెను. అంతట వారిరువురును నీళ్ళతొట్టిపెట్టెబడు ప్రదేశమునుండి యాకాశదీపస్తంభమువఱకు షికారుతిరుగుచుండిరి. వారివైఖరిజూడఁగా వారిరువురు ప్రాణమిత్రులవలెఁ గానుపించిరి. శ్రీమంతునియందాతని కధికారమున్నట్టులుకూడ నాతనిచూపులు చెప్పకయే చెప్పుచుండెను. “ఈసెలవులలో నీవింటిదగ్గరనే యుందువా? యను హితునిపల్కులకు శ్రీమంతుఁడు ‘ఏమోచెప్పలేను కొండంతపని యున్నది. (కొంచెము పొడుము పీల్చి) వరశుల్కదురాచారమును గూకటివ్రేళ్ళతోఁ బెల్లగింపవలయును. మనదేశములోని ముఖ్యపట్టణములకుఁబోయి సభలు జఱిపి కొంతపని చేయవలయునని యున్నది. వసంత! నీవుగూడ నాతోవస్తే చాలాబాగుంటుంది.’ అనెను అప్పుడు వసంతరావాతనివంక తేరిపాఱఁజూచి ‘ఔనుగాని, ఈసెలవులలో వివాహము నిశ్చయమైనదటగాదూ, మీనాన్నగారు నీకు రు10,000లు 20 ఎకరముల కొబ్బరితోట వరశుల్కముగాఁ బుచ్చుకొని కాదంబరివారి మీనాక్షిని చేస్తామన్నారటగాదూ’ యనఁగానే శ్రీమంతుఁడేదియో యాలోచించుచుండఁగా స్టేషనధికారియే బండిలోనివారు బండిలోనికిపొండు లేవండి యని చెప్పుటచేత నిరువురును మెరాబాదిగి బండిదగ్గరకు వచ్చుచుండిరి. వాగ్ధీరుఁడు శ్రీమంతునిఁజూచి ‘ఏమండోయి, యిదిమీబండియని తలుపుఁదెఱచెను. శ్రీమంతుఁడు తెఱచిన తలుపు బట్టుకొని కూడనున్న వసంతమునుగూడ నందులో నెక్కుమనఁగానే తనప్రశ్నమున కుత్తరము కొఱవయుండుటచేతనో శ్రీమంతుని యందలి ప్రీతిచేతనో మఱియేకారణముచేతనో యాతఁడందులో నెక్కెను.

ఎక్కుట తడవుగా విశాల నేత్రముల తేజఃపుంజముతోఁ జూపఱుల మనసు నరికట్టివేయుచున్న లలిత నాతని దృష్టినాకర్షించెను. కొందఱు స్త్రీల కాత్మ గౌరవముండును. అట్టివారు తమ్మితరులు పదేపదే చూచుటకుసైత మవకాశము గల్గింపరు. లలితయట్టి స్త్రీరత్నము. ఏకారణముననో వసంతము లలిత నొక్కసారిచూచి జంకెను తరువాత నావంకఁ జేరిపాఱఁజూచెను. నేనాతని చర్యలను జూచుచుంటిని. లలితను జూచినచూపుతో శ్రీమంతునిఁ జూచి లోననేమిరో యనుకొనునట్లు కానుపించు వసంతము రూపము కొనియాడఁదగియుండెను. లలిత యుప్పటి కింకను వసంతమును జూడలేదు. శ్రీమంతుఁడనుచున్నాఁడు. "ఇదిగో యిట్లు కూర్చుండుము. నీబండి యింతకంటె విశాలముగా నున్నదిఁ గాఁబోలు" అనినంతనే వసంతుఁడందుకొని లేదు లేదు మాబండిలో ఖయిదీలుగూడ నున్నారు. ఈబండిరెండోగుగనున్నది.' అని కూరుచుండి 'నీవివాహమయిన పిమ్మటనే నోవరశల్కముల విషయమై సభలుజరుపుటకు బయలుదేఱుట!" యనఁగానే శ్రీమంతుఁడు బిగ్గరగ నవ్వెను. లలితయప్పుడు మొగమెత్తి చూచెను. వసంత మప్పుడామెను జూచి శ్రీమంతునితో, ఎవరోయి, యీబాల, కవిశర్మకుఁ గూఁతులవలె నున్నది. కవిశర్మ యీమెనజూచి వ్రాసియుండఁడుగదా" అని మెల్లఁగా నడిగెను. శ్రీమంతునికా వాక్యమమృతాభిషేచముగఁదోఁచి "ఏమో అడిగి తెలిసికొనుము. ఆయన యామెపినతండ్రి. ఆయన లోకజ్ఞులు, అసాధారణ మేధావిలసితులు. వారితోడి సంభాషణ మనేక సద్గ్రంథ పఠనతుల్యము. నీగ్రాంథికవాదమును వారితోఁ జేయుదువుగాని" వసంతమాపలుకులు విని లోకజ్ఞునితో "అయ్యా మేము సహాధ్యాయులము మావాఁడు పేరునకు దగినట్లు శ్రీమం

తుఁడు. సంవత్సరమునకుఁ బదివేలువచ్చును. ప్రసిడెన్సీకి మొదటి వాఁడుగాఁ బట్టపరీక్షలోఁ గృతార్థుఁడగువాఁడని మాగురువుగారని నారు.' శ్రీమంతుఁడందికొని "అయ్యా, అతనిమాటలకేమి లెండు, పరీక్షల పర్యవసానముఁ జూచినదాఁక 'ఇదమిత్థ'మని యెవ్వఁడుఁ జెప్పరాదు" ఈతఁడు మిక్కిలి చాకచక్యముగల వాఁడు. వృక్షశాస్త్రములో నిధి, రాఁబోవు వత్సరమున నితనిని గవర్నమెంటువారే యింగ్లాండునకుఁ బంపెదరు" వసంతమామాటలు విని "పోయిన మేముభయులము సీమకుఁబోయెదము, అతఁడు కలెక్టరు పరీక్షకును, నేను వృక్షశాస్త్రమునకును. లేకున్నలేదు, ఈపలుకులు లలితమనస్సు నాకర్షించెను. లలిత తండ్రి లోకజ్ఞునికంటెఁ బెద్దవాఁడైనను నాకుటుంబమంతయు లోకజ్ఞుని మాటపలుకులలోనే నడచుచున్నది. లలితకు లోకజ్ఞుని దగ్గరనే చనువు' లలిత కిప్పుడొక్కసారి ముఖకాంతి హెచ్చెను. ఆసన్న వయస్కులకు నిండు జవరాండ్రకంటె మనోవైకల్య మెక్కువ. శ్రీమంతునిదివరకుఁ జూచెనుగాని యాతని ప్రయోజకత్వమునుగూర్చి వినలేదు. లలిత సంపన్నకులీనురాలు. ఉత్తమాదర్శములను శాంతి పద్ధతితో నడపు వివేక కుటుంబములోని విద్యావతి. విదేశగమనము నాక్షేపించు కుటుంబములోనిది కాదు.

లలిత సాలోచనయయ్యెను. ఏమనితలంచియుండును. తనను శ్రీమంతుఁడు పెండ్లియాడి సీమకుఁబోయి మోహాలోకల గౌరవించును. కలెక్టరుపరీక్షయందుత్తీర్ణుఁడై తనను స్వారిపై నిడుకొని సుఖసంపదలఁ దులఁదూగించునని యోజించెనా?

శ్రీమంతుఁడెక్కడ, నేనెక్కడ! నాకునతనికి పొత్తెక్కడ. అతనిపెండ్లి యీసెలవులలో నయిపోవును గాఁబోలునని నిరాశఁ జెందుచుండెనా!

కులగోత్ర సూత్రముల నెంచక నేనాతనిఁగూర్చి పెండ్లి తలంపులు తలంచుట పేలపిండి వాని కథవంటిదిగదా యని తలంచునా?

పినతండ్రిమాట కడుగుదాఁటనుగదా స్వయంవర ప్రశంసలకిది తగినసమయమా, దేశకాలపాత్రముల నారయని మనస్సునదవుఁజేయుచుండెనా?

పినతండ్రి శ్రీమంతునియందగపఱచు నపేక్ష తన కార్యానుకూల్యమార్గమని యువ్విళులూఱుచుండెనా? హఠాత్సంభవమైన రైలుప్రయాణము వరనిర్ణాయక రంగమగుటనుగూర్చి యోజించుచుండెనా? విద్యాధికులలో నిప్పుడిప్పుడు కలుగుచున్న స్త్రీలయందలి జాలినిఁగూర్చి విచారించుచుండెనా?

తనపసితనమున సాముద్రిక శాస్త్రపండితుఁడు చెప్పినచొప్పున యధికవిద్యావినయ గంభీరుఁడుదారుఁడు, దేశకార్యరతుఁడు భర్తయగునని జ్ఞప్తికిఁదెచ్చికొని హిందూశాస్త్ర వాఙ్మయసిద్ధికిఁ గృతజ్ఞతను సూచించుచుండెనా?

ప్రేమించినవానిని వివాహమాడుట న్యాయమా? వివాహమాడినవానిని ప్రేమించుట న్యాయమా యను సూక్ష్మతర్కమున కెడమిచ్చుచుండెనా? భ్రూయుగమధ్యమునకుఁ జూపుచేర్చి నాసికాగ్రమును విలోకించుచుండుటచేతఁ గావలయు లలిత మూర్ఛావశురాలయినట్టు కాన్పించెను. ఇన్ని యాలోచనములు నొక్కలిప్తకాలమున గిఱ్ఱున తిరిగెను. వ్రాయుటకింత తడవాయెనుగాని లలితమనస్సునం దీయూహాలు తటిల్లతవలె నొక్కసారి మెఱసిపోయెను. ఔరా! మనోవేగము. మనః పరిభ్రమణమునకిది దూరమిది సామీప్యమను భేదముండనుగదా, తలఁపు

లో నఖండభూతలయమును జాంద్రాయణ మాచరింపఁగలుగును. క్షణములో భూమ్యాకాశములెల్లఁ గ్రుమ్మరిలివచ్చును. భూత, వర్తమాన భవిష్యద్భేదము లనిర్వచనీయవేగముగల మనస్సున కెంతమాత్రము లేవు. కించిదున్మీలితనేత్రయైన లలితసోయగము కవుల కల్పనకుఁ జిత్రకారుల కుంచెలకు నవనవకల్పనలఁ గలిగింపఁ జాలియుండెను.

ఇంగ్లాండునకు విద్యార్జనము నిమిత్తము పోయెదమను శ్రీమంతునిపల్కులు ప్రీతి గలిగించెనా యన లోకజ్ఞునకు నూతన వికాస మంకురించెను. హూణవిద్యాపరిశ్రమమాత్రముచేత నలవడిన పాశ్చాత్యాభిప్రాయముల యొత్తిడిచే సంకుచితమై గిడసబారుచున్న వీరిమనస్సు జాతీయాదర్శములవైపునకుఁ ద్రిప్పుట దేశహితమనుకొని కాఁబోలు లోకజ్ఞుఁడాయుత్సాహవంతునిదిక్కు మొగమై యిట్లనుచున్నాఁడు. 'అయ్యా వారెవరు' శ్రీమంతుఁడా మాటనందికొని 'నామిత్రుఁడు. మేమిరువురము సహాధ్యాయులము. మఱియు నొక్కయూరివారము' అని ప్రత్యుత్తర మొసంగెను. లోకజ్ఞుఁడనుచున్నాఁడు 'మీరిరువురు భారతమాత సుపుత్రులు. భారతీయజాతి ప్రతిష్ఠాపనకుఁ దగినవారలు. దేశోద్ధారణమే యుత్తమాదర్శము. నిలుచునదేదియు లేదు. తనువులు శాశ్వతముగావు. పేరు చిరకాలముండదు. కాని ప్రతిమనుజుఁడును తానుసౌఖ్యపడుచుఁ దనవలన సౌఖ్యమును గూర్పఁదగినంతమందికి సుఖముగలిగించుటయే పరమావధి. అతని జన్మమే యుత్తమము. లక్షలార్జించు హూణులు సైతము 'మాయింగ్లాండు మాయింగ్లాండు' అనుట మీరనేకగ్రంథములయందుఁ జదివియుందురు. మా భారతవర్షమను హిందువే భారతమాతృసత్సంతానమనఁదగును. తనదేశమని యొకటియుండినఁగదా తల

దాచుకొని సుఖము ననుభవించుచు ననేక నుత్తమాదర్శములను ప్రజాసౌఖ్యమునకై ప్రతిష్ఠింపఁగలుగుట.

పక్షులు గూళ్లను, పాములు పుట్టలను, పెద్దపులులు, సింగములు గుహలను, మిక్కిలి జాగ్రత్తతోఁ గాపాడుకొనుచు నిరంతర వాత్సల్యమును జూపుచుండును. అది ప్రకృతిసహజము. అది దైవనియతము. అది యుత్తమాదర్శము. అది ముఖ్యావశ్యకము. తుమ్మెద యెట్లీ పూవాపూవునకు సమస్తపుష్పముల పై కెగిరి సున్నితముగా నందందున్నవాని మకరందమును బీల్చి తన తెట్టెలోనికిఁ జేర్చునట్లే దేశబాంధవుఁడు ప్రతిదేశమునకుఁబోయి యందందుగల విద్యామకరందమును మధుకరవృత్తిని గ్రహించి తనదేశమునఁ జేర్పవలెను. మనవిద్య లుత్పన్నమైనవి. దైవమునకు మనయందుగల ప్రేమాధిక్యముచే మనకు బ్రిటీషుప్రభువులతోడ సంబంధమేర్పఱచి, బాగుపడుటకు దారిఁజూపించెను. ఇప్పుడు సమస్తవిద్యలు పశ్చిమఖండమునఁ దాండవమాడుచున్నవి. విద్యుచ్ఛక్తి మనుజుని బానిసయై సమస్తకార్యములు చేయుచున్నది. మంత్రములు తమరహస్యప్రక్రియను విడిచి యనేకులచే నుపాసింపఁబడి తంత్రరూపమున నెల్లరకుపయోగించుచున్నవి. ఎంతవివేకమును జూడఁగొనఁగలుగుదుమో యంతశాంతి యంత శాశ్వతసుఖము నాకర్షించుటకు వీలుగలుగును. మున్నెన్నఁడు త్రింశత్కోటి భారతీయు లేకచ్ఛత్రాధిపత్యముక్రింద లేరు? ఆసేతు బ్రహ్మదేశపర్యంత మహీతలవాసులు నానాదేశభాషా పరిజ్ఞాతలై రీనాఁడు మతసహిష్ణుత యింతవిశాలమైనది. ఇదియే భారతదేశమునకు దైవము సంప్రసాదించిన మహాభాగ్యము. ఇప్పుడే దేశమభివృద్ధి చెందవలయును. ఇప్పుడే జాతీయ ప్రతిష్ఠాపనలఁ బునరుత్థానము నేయవలయును. ఆర్యావర్తముయొక్క భావ్యభ్యున్నతి

బుద్ధిశాలురగు యువకులయందున్నది. పోఁడిగినంతమంది వివిధ దేశముల కరిగి యచటి నాగరకతను స్వదేశమునఁ బ్రతిష్ఠాపనము చేయుటకు యత్నింపవలయును.

శ్రోత్రపేయామృతములగు నీపల్కులను విని ధనంతమతి సంతోషముతోఁ దనమిత్రునివంకఁజూచి నీవు మాబండిలో సత్కాలక్షేపము గలదనిన కారణమిప్పుడు ప్రత్యక్షముగాఁ దెలిసికొంటిని. వయస్సంతులలో ననేకులు మహామతులు గలరు. లోకజ్ఞుని వైపునకుఁ దిరిగి 'అయ్యా! మీమాట లమృతతుల్యములు. అనేకులవలెఁ దాము సముద్రయానమును నిందింపక యిట్లుత్సాహముతోఁ జెప్పుట నాకమృతాభిషేచనము గావించినట్లున్నది.' లోకజ్ఞుఁడిట్లనుచున్నాఁడు. 'సముద్రయానమెప్పుడును గలదు. హిందువుల సుమిత్రా, జావా, ఈజిప్టు, మున్నగుదేశములయందలి చిరకాల నివాసమే సముద్రయానమును వేనోళ్లఁ జెప్పుచున్నది. పూర్వకాలమున రష్యాదేశమునుండి తిమింగిలపు టెముకలు మన దేశవాసులవలనఁ గొనిరాఁబడినవి. మనవారికిని నౌకాకౌశలముగలదు.'

'అయ్యా, ఇట్లు ప్రబలనిదర్శనములుండఁగా సముద్రయాన నిషేధవాక్యము లెక్కడినుండి వచ్చినవి' అని శ్రీమంతుఁడడుగఁగా లోకజ్ఞుఁడు చెప్పుచున్నాఁడు.

'ఇప్పుడు మీరు విధవావివాహము శాస్త్రసమ్మతమని ధర్మశాస్త్రము కావలెనని పుట్టించినారు గదా అంతమాత్రమున నవి యెల్లెడల ననుష్ఠేయములని తలంపఁదగునా?

ఇష్టమున్నవారు చేసికొనెదరు. లేనివారు మానెదరు. అట్లే నిరతాగ్నిహోత్రులై నిత్యకర్మషట్కమాచరించువారు సముద్రయానాదులవలన విచ్ఛిన్నాగ్నిహోత్రులగుదురనియు

అన్యదేశ వాసమువలన జాతిసాంకర్యమేర్పడుననియు, తలంచి సముద్రయానమును నిషేధించిరి. నిషేధమాత్రమువలననే సముద్రయాన మెంతవాడుకలోనున్నదియుఁ గనుఁగొనవచ్చుననునంతలో రైలు నిలచిపోయెను.

జమీందారీనౌకరులు ఓం, హాం, ఓం, హాం అనుచు సవారీమోయుచు నొక స్త్రీనిఁ గొనివచ్చి రైలులో నెక్కించిరి. దాసీ లిరువదికి పైఁగా సవారీ కిరుపెడలను బరాబరులు సేయుచుండిరి.

తొమ్మిదవ ప్రకరణము.

లోకజ్ఞుని ధోరణి బండిలోనివారి దృష్టినాకర్షించెను. లోకజ్ఞుని పాండిత్యముఁ లోఁతుఁగనుఁగొఁగలవారు లేరని కాఁబోలు శ్రీమంతుఁడు రహస్యముగా వసంతునితో ననుటను నేనువినినట్లే లలితయు వినెను., లలిత మోముఁదమ్మి వికసించెను. అందఱును జమీందారీ నౌకరుల హడావడినిఁ జూచుచుండిరి. సుమారు పదిపదియేను బండ్లసరకు నయిదారు వందలమందిజనులు స్టేషను నిండి క్రిక్కిరిసిరి. బండి యాగవలసినకాల మయిదునిముషములు లేయైనను జనులందఱెక్కువరకు బండి యాగవలసి వచ్చెను. శ్రీమంతుఁడనుచున్నాఁడు 'మనవారికి కాలమువిలువ తెలియదు. పదియైన మరలమరల వచ్చునుగాని కాలముతిరిగి యెన్నఁటికి రాదు. నేనీమధ్య సినోమెటోగ్రాఫు' చూడఁబోతిని. అందొక రయిలుస్టేషను జూపఁబడెను. రమారమి అయిదారువందలమంది

తమసామానులతో నయిదుసెకనులలో బండిలోనికెక్కుటయు, నాలుగైదువందలమంది బండిలోనుండి దిగుటయు, నత్యద్భుతముగాఁ జూపఁబడెను. ఇట్లు బండియాఁగలేదు. జనులంతగాఁ గళవ[illegible]ట్లు గానుపించదు.' అనఁగానే వసంతమనుచున్నాఁడు. 'ఆదేశపుపద్ధతులు వేరు. అచటివారు లేచినదిమొదలు నిద్రబోవువరకు తంతివార్తలవలెఁ గడుచుఱుకుగా నడువవలసినవారు. ఒకరితో నొకరు మాటలాడుకొనుటకు శబ్దగ్రాహిణీయంత్రములు గలవు. ఒకచోటనుండి యొకచోటునకు బోవుటకు మోటారుబండ్లు, మోటారుబైసికిళ్ళు, ఉత్తరములువ్రాయుటకు టైపుప్రెట్టిలు, మేడలెక్కుటకు విద్యుచ్ఛక్తిచే నడుపఁబడునట్లు వంటచేయుటకు విద్యుచ్ఛక్తి,దీపములు విద్యుచ్ఛక్తిచే వెలిగింపఁబడును. నౌకరులఁ బిల్చుటకు విద్యుచ్ఛక్తి, యంత్రములఁ ద్రిప్పుటకు విద్యుచ్ఛక్తి నీళ్ళుతోఁడుటకు విద్యుచ్ఛక్తి, విద్యుచ్ఛక్తి వారికి బానిస, అట్టిదేశమునందట్టిశక్తి నుపయోగించువారెంత చుఱుకుగానుండవలయునో యూహించుకొనుఁడు. అవశ్యకతను బట్టి గుణములేర్పడుట సహజము.

సముద్రతీర వాసులు చేపలను, తిమింగిలములు మున్నగు నీటిజంతువులను బట్టుకొనుటకును దినుటకును నేర్చియుందురు. మెట్టనుండువారు శాకపాకములను నడవిజంతువులను దినుటకు నేర్చియుండెదరు. శీతలదేశమందలివృక్షములు వికాసహీనములు. ఎండకువాడునంత సుస్నిగ్ధముగానుండును. ఉష్ణదేశ వృక్షములు చలికి గడగడవణఁకును. ఇవి ప్రకృతి సహజలక్షణములు' అని గంభీరోపన్యాసముచేసెను. వాగ్ధీరుఁడేదియో చెప్పవలయునని ప్రయత్నించుచుండఁగా మాబండిలోనికిఁ బదిమందిని రైలుమాష్టరు మేమువలదనుచుండఁగా నెట్టితలుపుతాళము వేసెను. అదిదురా

గతమని వసంతమును వాగ్ధీరుఁడు చాలవరకు చెప్పియు ఫలము
కానరారయిరి. వాగ్ధీరుఁడు విసికి తనజేబులోనున్న తాళముచెవి
తో రైలుతలుపు తెఱచి యొనమండుగుఱను వెలుపలికి నెట్టి
యుఱలఁదాళమువేసెను. వారఱచుచుఁ బోయి స్టేషనుమాష్టరుతోఁ
జెప్పిరి. స్టేషనుమాష్టరు మాబండివైపునకు వచ్చి చూచెను.
సులోచనములతో మెఱసిపోవు శ్రీమంతునిఁజూచెను. విశాల
నేత్రములతో నదరిపోవు కణఁతలనరములతో నారితేరిన వాగ్ధీరునిఁ
జూచెను. కోపపూరితుఁడై యేకాగ్ర దృష్టితోనున్న వసంతునిఁ
జూచెను. నన్నును జూచెను. లోకజ్ఞునిఁ జూచెను. లలితను జూ
చెను. అందఱను లెక్కపెట్టెను. మేమెక్కించుకొనిన యిరువురినిఁ
జూచెను. తుదకేమనలేక సరే ఉండండి, మరొకబండి వేయిస్తా
నని యర్థమువచ్చుమాటలను హిందూస్తానిమాటలతోఁ జెప్పెను.
అటులచేయుట మిక్కిలిమంచిది. మీరు న్యాయవంతు లనియు
మీకుఁబదివేల సలాములనియు వాగ్ధీరుఁడాభాషతో జవాబిచ్చెను.
మాష్టరా సలాములందుకొని తిరిగి సలాములుచెప్పుచు. నీల
వేసెను మాబండిలోనివారందఱు వాగ్ధీరుని ధైర్యసాహసము
లకు మెచ్చుకొనిరి. జమీందారీ నౌకరులలో నొక్కతె దాసీది,
యొకడు చిన్న యుద్యోగస్థుఁడుమాత్రమే మాబండిలోనుండిరి.
ఆచిన్నది లలితనుజూచి యధికాదరముతో నామెప్రక్క నొదిగి
నిలుచుండియుండెను. బండిలోనివారినిఁ జూచి కూర్చుండుటకు
సంకోచించుచుండఁగా లలిత నాచిన్నదానినిఁ గూర్చుండుమని
తావిచ్చి బలవంతమునఁ గూర్చుండఁబెట్టెను. భయముతోఁ
గూడిన లజ్జతో నాబిడ లలితదగ్గరఁ గూర్చుండెను. లలిత యడు
గుచున్నది. "మీరేవూరు పోవుచున్నారు, నీపేరేమి" ఆదాసి
చెప్పుచున్నది 'నాపేరు కమల, మేము జమీందారుగారితోఁ బెం

డ్లికి విశాఖపట్టణము పోవుచున్నాము' ఇప్పుడా బురకాలో వచ్చి
నవారెవరన్న లలితకుఁ గమల 'ఆమె మాజమీందారుగారి భార్య'
అని చెప్పెను. వెలమవారెప్పుడుఘోషాగానే యుందురు కాఁబోలు
అను లలితవాక్యము నందికొని శ్రీమంతుఁడు లోకజ్ఞునిదిక్కు
మొగమై పల్కుచున్నాఁడు. అయ్యా, మనదేశమందలి స్వదేశ
ప్రభువులు పాడిబఱ్ఱెలవంటివారు వీరిదగ్గర కావలసినంత ధన
మున్నది. కాని దానిని వారు దేశోపకారమునకై వినియోగిం
పరు. తమ్ము స్తుతించు కవులకు, గాయకులకు, దమతోనుండు
దాసదాసీజనులకు మాత్రమే వినియోగింతురు. వీరికుండవలసి
నంత విద్యలేదు. మనకెప్పుడయిన వలసరాజ్యములతోఁ బాటు
స్వాతంత్ర్య మబ్బినప్పుడీ స్వదేశప్రభువులు మిక్కిలి బుద్ధిశాలు
లుగ నుండవలయును. వీరు దేశయిండస్ట్రీలలోఁ దమద్రవ్యమును
వ్యయపెట్టి తాము లాభము బొందుచు దేశమును సంపద్వం
తము జేయవలయును. సామాన్యజనులలోఁ గదలిక కలిగినదిగాని
యింకను జమీందారీ కుటుంబములలోఁ గదలిక కలుగలేదు.
వసంతుఁడీపలుకులువిని 'మనదేశమందు ద్రవ్యములేదు. ఉన్నద్ర
వ్యము మహమ్మదు గజనీనాఁటనుండియు నలుపఁబడిన దండయా
త్రలవలన శుష్కించినది. ఇంగ్లీషువారు తమధనమును నూటికి
మూఁడురూపాయిల వడ్డీతో యంత్రశాలలను స్థాపించినారు.
మనకు వడ్డి నూటికి తొమ్మిది, పన్నెండు రూపాయల వర
కున్నది. ఈసందర్భములలో మనము వారితోఁ బోటీకాఁగలేము.
ఇందులో గవర్నమెంటువారి తప్పేమియులేదు.' అనఁగానే వాగ్ధీ
రుఁడందికొని 'అయ్యా వసంతంగారూ, మీరనేకులవలెఁ బొర
పడినారు. అది యార్థికనీతికిఁ జాలదూరమైన యూహ. మన దేశ
మునందలి స్వదేశరాజు లెందఱు తమ ధనమును నింగ్లీషువారు

మన దేశమందు స్థాపించిన బ్యాంకులలో నూటికి మూఁడు రూపాయిల చొప్పున వడ్డికి వేసియున్నారో చూచినారా ఆధన మెన్నికోట్లుండునో యొక్కసారి లెక్కింపుఁడు. అదిగాక పోష్టాఫీసు సేవింగ్సు బ్యాంకులలో నెన్నికోట్ల ధనము కొంచెపువడ్డికి దాఁచబడియున్నదో పరిశీలింపుఁడు. ఇంగ్లీషు కంపెనీలలో మన జమీందారు లెంతమంది భాగస్వాములుగా నున్నారో యూహింపుఁడు.

వసంతుఁడు వాగ్ధీరుని బుద్ధికుశలతకు మెచ్చుకొనెను. బండినడచుచుండెను. లలిత, కమలము ముఖకమలము వికసించు నట్లేవియో సంగతులనుగూర్చి ముచ్చటించుచుండెను. కమల యనుచున్నది. 'తాము సెలవిచ్చినమాట వాస్తవమైన పక్షమున నేనీ పెండ్లినుండి తిరిగి వచ్చునప్పుడే దిగెదను' అనెను. లలిత 'నిశ్చయమే. నేనబద్ధము నొక్కనాఁడైన చెప్పనని తెలిసికొనుము. ఆమహారాజుగా రిందుక్రిందఁ గొంతమూలధన ముంచినారు. అతఁడు పుణ్యపురుషుఁడు' కమలమీపల్కులువిని కృతజ్ఞతను సూచించు చూపులతో 'ఇదివరకు నావంటివారెవరైనఁ బెండ్లి చేసికొన్నారా' యని యడుగఁగా 'చేసికొన్నారు. ఈప్రకారము పెండ్లిచేసికొనిన వారికుండుటకొకయిల్లు, వండుకొనుటకు సామాను, జీవించుటకు నౌకరీ, పెండ్లిఖర్చులుగూడ నిచ్చుచున్నారని వినియున్నాను.' లలితయిట్లు చెప్పుచుండఁగాఁ గమల 'ఏమిపుణ్యమమ్మా కొందఱు దెలియక మావృత్తిలోనికి దిగెదరుగాని, వివాహబంధములేక యొక్కపురుషుఁడైనను గట్టెక్కించువాఁడుండఁడు. అనుచుండఁగా నాజమీందారీ యుద్యోగస్థుఁడు కమలము నుఁజూచి 'చివరకాకరుకు ఏమేకమలం, చివరకాకరుకు రైలు యెలావుంది చివర' కమలమాతనితోఁ 'బాగానేవుంది లేండి'

వీరిద్ధోరణి వసంతము నాకర్షించెను. ఆతఁడిటుచూచెను లలిత దగ్గర నావడపుకత్తె కూర్చుండుట కాతఁడంగీకరింపలేదు. జమీందారీ యుద్యోగస్థుఁడంత చనువుగా బహిరంగస్థలమున నాదాసితో నట్లుమాటలాడుటకు నంగీకరింపలేదు. అతఁడూరకొందమని తలంచెనుగాని యాతని మనసూరకొననీయలేదు. జమీందారీ యుద్యోగి దిక్కుమొగమై 'ఏమయ్యా, నలుగురిలోఁగూడ నా దాసిదానితో మాటలు' అనునప్పటి కాయుద్యోగి కోపపూరితుఁడై చివరకాకరుకు 'నేనెక్కఁగియున్న మనిషితో చివరకాకరుకు నన్ను మాట్లాడనియ్యరా చివరకాకరుకు యిదేమి చివరకాకరుకు చివరకాకరుకు' అని రెట్టించెను. ఈయూఁతపదపు రెట్టింపువాగ్ధీరుని చెవినిఁబడెను. బండిలోనివారందఱు పక్కున నవ్విరి. ఉద్యోగి చిన్నబుచ్చుకొని చివరకాకరుకు నన్నువేళా-చివరకాకరుకు-కోళము చేస్తే మంచిదనుకున్నారా. చివరకాకరుకు చివరకాకరుకు' అని తన్నుకొలుకు లెఱ్ఱబాఱఁజూచెను. బండిలోనివారందఱు మఱలఁ బక్కుననవ్విరి. సోగకన్నుల లలితమాత్రము నవ్వలేదు. జాలిఁదెలుపు చూపుతో నాతనివంకఁ దేరిపాఱఁజూచుచుండెను. ఆతఁడ నుచున్నాఁడు-'చివరకాకరుకు నాపని నవ్వులపాలైంది చివరకాకరుకు చివరకాకరుకు 'అప్పుడు దాసికమలమనుచున్నది' అయ్యా, వారికిఁ జిన్ననాఁటనుండియుఁ జివరకాకరుకనుట యలవాటు జమీందారుగారితో మాటలాడునప్పుడు సైతమట్లే మాట్లాడెదరు. జమీందారీ నౌకరుల కందఱకు వీరియలవాటు తెలియును. అందుకని యెవ్వరును నవ్వరు. వీరు చాల మంచివారు. ప్రహ్లాదుని వంటివారని లోకప్రతీతి. దాసీలు పెండ్లిచేసికొని గౌరవముగా జీవింపవలసినదని పత్త్రికలలో వ్రాయుచునుండు ప్రకాశరావుగారు వీరే. ఈమాటలా సుదతిపల్కుట తడవుగా వసంతమున కామె

యందు గౌరవము హెచ్చెను. వాగ్ధీరుఁ డనుచున్నాఁడు. 'అయ్యా, ప్రకాశరావుగారూ! తెలియక నవ్వినందులకు క్షమింపుఁడు. మీరు భారతభూమికి శాశ్వతోపకారమును జేయఁబూనినారు. మీసంస్కరణము కొనసాగినచోఁ జాలజమీందారీకుటుంబములు వన్నెకెక్కును. దాసీజనుల దైన్యము వీడును. లోకోపకారము కలుగును. ఆమాటలను విని యుద్యోగి యిట్లనుచున్నాఁడు. 'చివరకాకరుకు ఏఁడాది రెండేండ్లక్రింద చెడిపోయిన నవోఢలగతి చివరకాకరుకు' అని కణఁతలనరము లదర మొగము ముడిచికొనెను.

లోకజ్ఞుఁడదివరదాఁక యేదియో యాలోచించుచుఁ బరధ్యానముఁగా నుండఁబోలు. ఈప్రశ్నను విని సాలోచనుఁడై యుద్యోగినిఁ జూచి 'మీరిప్పుడు వేసినప్రశ్న నేను చిరకాలమునుండి విచారించుచున్నాను. ఏదైన నొకసంస్కారమును బ్రారంభింపవలయునన్న నెప్పుడో యొకప్పుడు మొదలుపెట్టవలయును. అప్పటికున్నవారినిఁ గూర్చి యేమిచేయుటకును వీలులేదు. మోక్షప్రదుఁడగు నేసుక్రీస్తు రాకపూర్వమదివరకున్న జనులకీ సులభమోక్షోపాయము లభింపలేదు. దానికేమిచేయవలయును, మీరిప్పుడేమిఁ జేయవలెననఁగా నిప్పుడిప్పుడు రజస్వలయగు దాసికన్నెలక్కు వివాహమారంభింపవలయును. నలుగురినిఁ బిలిచి యీప్రకారముగా వివాహముచేసికొనకపోయినఁ గులములోఁ దప్పపెట్టెదమని కట్టడి చేయవలయును' అనుచుండఁగా నందుకొని శ్రీమంతుఁడనుచున్నాఁడు.

'కులకట్టడివంటి యమోఘమైన యాయుధము మనదేశమందు మఱియొకటి కానరాదు. ఇందువలన పరిపాలింపఁబడని

యంశమొక్కటియులేదని నేను దృఢముగాఁ జెప్పఁగలను. కాఁబట్టి కులమువారందఱకేకీభవించునట్లు చేయవలయును. వాగ్ధీరుఁ డందికొని యిట్లనుచున్నాఁడు. కులపుకట్టడి యమోఘమైన దనుట నిస్సంశయమే కాని దాసీలవిషయములలోఁ గావలసిన సంస్కరణమువారి దాతలగు జమీందారులు తలపెట్టినకాని కొనసాగదు. జమీందారులే వీరిజీవనమున కాధారులు. ఒక్కొకజమీందారుని దగ్గర 200 మొదలుకొని 400 వరకు దాసీలుందురు. శ్రీమంతుఁడనుగదా "మీరుసెలవిచ్చినమాట వాస్తవమే దాసీజనుల బిడ్డలిప్పుడనేక వ్యాపారములయందుండి యితరులతోఁ బాటు దిరుగుచున్నారు. తమయొక్కబిడ్డలీ నీచవృత్తి నవలంబించుటకు మిక్కిలి లజ్జించుచున్నారు. వారేమనుచున్నారనఁగా జమీందారులు మాదాతలు, మాకుఁదండ్రులవంటివారు మేము పెండ్లిండ్లు చేసికొనిన మాభార్యలు వారికివలయు సమస్తోపచారములు చేయుదురు. ఇతరవర్ణముల స్త్రీలు, కులకాంతలయ్యును నౌకరీచేసికొనుటలేదా? ఈపల్కులనువిని" ప్రకాశరాయఁడుగారూ! మీతలంపు లచిరకాలములో నెరవేరునని చెప్పవచ్చును. యువకులెప్పుడీవృత్తి నీచమని తలంచిరో యప్పుడీకులము పూర్వపురీతిని నడవదు. అదికాక జమీందారులలో ననేకులిప్పుడు దాసీజనులను వివాహములుచేసికొని కులకాంతలుగా నుండవలసినదని నిర్బంధించుచున్నారు. జమీందారులకైనను తమరాణివాసమునఁ గులటలుండుటకంటె కులాంగనలుండుట మేలుకదా. ఎవ్వఁడు పంచదార విడిచిచేదుమేయును' ప్రకాశరాయఁడు చిఱునగవుమొగమున మొలకలెత్త నిట్లనుచున్నాఁడు" చివరకాకరుకు దాసీజనులు పెండ్లిచేసికొని కులాంగనలైతే మనదేశము చాలవరకు బాగుపడును. చివరకాకరుకు వారివలన యువకులు చివరకాకరుకు చెడిపోరు. ఈవి

ధముగా చివరకాసుకు రెండువిధముల లాభములున్నవి చివర కాకరుకు చివరకాకరుకు ఈముక్తాయింపులువిని వసంతమునవ్వఁ జూచెను. కాని శ్రీమంతుఁడాతని నవ్వఁగూడదని మందలించెను. వాగ్ధీరుఁ డనుచున్నాఁడు.

ప్రకాశరాయఁడుగారివలె నూతపదముల నుపయోగించువా రనేకులుగలరు. కొందఱు మాటకు మాటకు మధ్య బూతుల నుపయోగించెదరు. కొందఱు 'ఊఁహూఁ' అనెదరు 'దేవుఁడు చాలా మేలుజేస్తే' అని మాటిమాటికనువా రనేకులుగలరు. 'గోవిందా'అని దైవనామోచ్చారణము సల్పువారు కొందఱుందురు. లోకజ్ఞుఁడనుచున్నాఁడు "మాటలలోనేగాక వ్రాఁతలో సైతము కొన్ని పడికట్టుమాటలను వ్రాయువారు గలరు. కవిత్వమునందు నట్టి యర్థముగాని మాటలను బ్రయోగించువా రనేకులు గలరు. అట్టివానినిఁబట్టియే పేరులేకున్న నాకవిత్వము ఫలానివారిదని తెలిసికోవచ్చును. ప్రకాశరాయఁడుగారి యుద్యమము మిక్కిలి మంచిది. దాసీకులమునకు వారుసేయుచున్న సంస్కరణ మందఱామోదింపఁదగియున్నది"

అదివరదాఁక సొమ్మసిలి నిద్రపోయిన యాత్రార్థిని కనులు నలుపుకొనుచు నిద్రలేచి కూర్చుండెను. ఆమె కూర్చుండుటచేత స్థలము విశాలముకాఁగాఁ గమలము లలిత సద్దుకొని కూర్చుండిరి.

యాత్రార్థిని తా నొకఁగలఁగంటినని యాకల లలితతోఁ జెప్ప మొదలుపెట్టెను. లలిత చిఱునగవుతోఁగూడిన మొగము త్రిప్పుకొనుచు వినుచుండెను.

కొంచెమవతలగాఁ గూర్చుండిన వసంతమీ యాత్రార్థినిఁ జూచి లేచి 'పిన్నిగారెక్కడనుండి' అని చేతులుమోడ్చి నమస్కరించుచు నామెదరికి వచ్చెను. ఆమె లేవఁదీసి చుబుకమును దువ్వి ముద్దుపెట్టుకొనుచు 'బాబూ' పట్నమునుండియేనా, ఎన్నాళ్ళకగుపించినావోయితండ్రి పరీక్షప్యాసైనావా' అని యడిగెను.

వసంతమనుచున్నాఁడు 'ఇది సుదినము. లోకమాతను జూచినాను. అమ్మాయింటికి రావుగదా యనఁగా యాత్రార్థిని వెఱ్ఱినవ్వు నవ్వుచు 'బాబూ' యీశరీరము నాశరీరముతోఁ గలసి యింకెక్కడికి రావడము' ఈవాక్యరాజమునందెంత యర్థముగలదో వసంతమునకుఁ దెలియును గాఁబోలు. కన్నుల నీరు పుల్కరించుచు గిమ్మనకుండెను. యాత్రార్థిని యున్నతకుటుంబమందలి స్త్రీరత్నమని వసంతమును జూచినవారనుకొనక తప్పదు. సుగుణోపేత. వినిర్మలాత్మ. కృతనిశ్చయ. అనిమాత్ర మందఱికిదివరకే తెలియును. ఆవేదాంతరాలునకు సాలునకుఁ బదివేలువచ్చునని కాఁబోలు వసంతము శ్రీమంతునితోఁ జెప్పుచుండుటను లలిత వినెను. 'వసంతము, లేబాబు, నీకెందుకీవిచారము ఇంత చదువుకొన్నను నీకీపామరత్వముపోలేదు. ఏనాఁడు నాయాత్మ నామహాశయున కర్పించితినో యానాఁడే యాయాత్మకిరవగు నాశరీరము నర్పించితిని. ఇఁక నీశరీర మాయన యర్చనయందే వినియోగము. కాని లోకమునందేవస్తువునుజూచినను కాంక్షలేని నాకీలలితయందొక యపారాపేక్ష జనించుచున్నది. ఇది పురాకృతము. ఈచిన్నదానియందు భావిశుభలక్షణము లగపడుచున్నవి. ఈమహిళామణివలన స్త్రీసమాజమునకు గొప్పమేలు కలుగవలసియున్నది. నేనిప్పుడే యొకకలగంటిని. అదియే యీబాలికతోఁ జెప్పుచున్నాను, అని వసంతమువైపునకుఁ దిరిగి

నీవుస్వార్థత్యాగము నవలంబించుచుండుము. నీవు సీమకుఁ బోఁదలంచితివనివిన్నాను. నీకుఁగావలసినకర్చునకై యయిదువేలు పంపించెదను, నీవు చదువుకొనివచ్చి దేశమునకు మేలుచేయవలయును. కాశిహాస్టిలోని సత్రమునుజూచి వచ్చినావాయని యడుగఁగా వసంతుఁ డిట్లనుచున్నాఁడు ఆసత్రమునందు దినమునకు ముప్పది నలుబదిమంది భోజనముసేయుచున్నారు. ఈస్టరుసెలవులలోఁ జూచివచ్చినాను. మీరందువిద్యార్థులకుఁబ్రత్యేకముగాఁ గట్టించుచున్న భవనముఁ జూచినాను.

రైలు నిలిచిపోయెను. మొఁగలిపొట్టలు, మొగలిపొట్టలు, మల్లెపూలు, మల్లెపూలు, దవనం, దవనం, గులాబీపూవులు, గులాబీపూవులు, అని కొందఱును బచ్చిద్రాక్షపండ్లు, తాజామిఠాయి యని యొక కీఁచుగొంతు వాఁడును బరాబరులు సేయుచుండిరి.

పదియవ ప్రకరణము.

యాత్రకు వెడలు జనము స్టేషనునిండఁ గ్రిక్కిరిసి యుండెను. రాత్రి జాగరణభరశ్రాంతిఁ దెలుపు నాయాత్రికులు రైలెక్కడ వెడలిపోవునోయని కుప్పలుకుప్పలుగా వచ్చి బండ్లిలో నెక్కుచుండిరి. మాబండిలోనికిఁగూడఁ జాలమందివచ్చి యెక్కిరి. వాగ్ధీరుఁడేదియో లెక్కపెట్టుకొని యిఁక నెవరిని బండిలోని కెక్కనీయనని చేయి యడ్డుపెట్టుకొనియుండెను. స్టేషనధికారి

వచ్చి బలవంతముగానేఁబదిమందిని వాగ్ధీరుఁడున్న యరలోనికి నెట్టి రైలునడిపించుటకుఁ జేయి యూపెను. రైలుబండి కదలెను. ఈలోఁగా మొగము ముడతలు పడునట్లు వాగ్ధీరుఁడేదియో దీర్ఘాలోచనముచేసి 'కానీ' అని బిగ్గరగాననుకొని శిరఃకంపముజేసి లేచి బండికప్పుదగ్గరనున్న గొలుసులాగెను. కిరకిరమని బండి నిలిచిపోయెను. బండినిలచువరకాతఁడు చేసినపని మాకెవరికిఁ దెలియలేదు. 'ఎందుకింత తొందరపడినారండీ'అని వసంతమనఁగా వాగ్ధీరుఁడు "సావకాశముగా చెప్పుతాలెండి" అనిమాత్రముచెప్పెను. బండినడపుగార్డు వచ్చి 'ఎవ్వరీ గొలుసులాగినవారని బిగ్గఱగా నఱచెను. వెనుకవైపునుండి స్టేషనుమాష్టరునౌకరులు పఱుగెత్తుకొని వచ్చుచుండిరి. మాబండిలోనివా రనేకులు వాగ్ధీరుఁ డెంత పనిచేసినాఁడు. ఎందుకీతొందర' అనుకొనుచుండిరి. 'నేనే గొలుసులాగినది, అని వాగ్ధీరుఁడు గంభీరస్వరముతో ప్రత్యుత్తరమొసంగి యూరకుండెను. స్టేషనుమాష్టరుగూడ వచ్చి 'ఓహో, ఈతఁడా జనమునెక్కించకుండ నన్నుఁ జాలఁ జిక్కులు పెట్టినాఁడు. దొరికినాఁడు. వృథాగా బండిఆపితే యెంతజుల్మానాఅని యున్నదో తెలుసునాయని యుత్సాహపూరితుఁడై యనెను. వాగ్ధీరుఁడు 'తెలుసును' అని యూరకుండెను. పెక్కు బండ్లలోని వారెల్ల నేమిప్రమాదము సంభవించినదోయని తహతహలాడుచు వచ్చి మాబండిదగ్గర మూగిరి. ఎవ్వరికినిఁ గారణము తెలియదు. అప్పుడుగార్డు 'మీపేరేమి, అని యడిగెను. వాగ్ధీరుఁడని జవాబుఁ జెప్పెను. అదివ్రాసికొని బండినెంబరు వ్రాసికొని 'జాగ్రత్త' అని చెప్పుచు మఱలఁ దనబండిలోనికిఁబోయి బండిని నడపించుటకు మొదలుపెట్టెను. రెండుఫర్లాంగులు నడచెను. మఱల వాగ్ధీరుఁడు లేచి గొలుసులాగెను. బండి కిరకిరమని నిలిచిపోయెను. 'ఇదేమి

పిచ్చివని, అని బండిలోనివారందఱనసాగిరి. లోకజ్ఞుఁడు శ్రీమంతుఁడు నివ్వెఱపడి చూచుచుండిరి. క్రోధపరీతమైన మానసము రోషకషాయితేక్షణముల నిప్పుకలు రాల్పఁగా గార్డు చురచురలాడుచువచ్చి వాగ్ధీరునిఁ జూచి "రండి ఇదేమిపని నీకుమతిలేదా" అని పలికెను. వాగ్ధీరుఁడు శాంతుఁడై "నేనురాను, నాకుమతి ఉన్నది" అని ప్రత్యుత్తరమొసంగెను. స్టేషనుమాష్టరు రైలు పోలీసునౌకరులు గుండెలదర పర్వెత్తుచువచ్చిరి. రైలులోనివారందఱు తమతమబండ్లలోనుండి దిగి యింత ధైర్యసాహసముతో మఱల బండినాపిన వాగ్ధీరుని ముఖారవిందమును జూచుటకై వచ్చిరి. జనము క్రిక్కిరిసి యుండిరి. గార్డనుచున్నాఁడు 'నేను నిన్ను ప్రాసిక్యూటుచేయవలెను, వాగ్ధీరుఁడనుచున్నాఁడు 'నేను నిన్ను, స్టేషనుమాష్టరును ప్రాసిక్యూటు చేయకతప్పను. అని ప్రత్యుత్తరమొసంగెను. నీకు మతిలేదాయని గార్డడుగఁగా నేను త్రాగుఁబోతునుకా"నని జవాబుచెప్పెను.

ఈప్రసంగమచ్చటివారి కాశ్చర్యముఁగలిగించెను. గార్డు వానినిఁజూచి 'మీకేమిపని, యని యడిగెను. నేను న్యాయవాదినని యాతఁడు ప్రత్యుత్తరమొసంగెను. ఆమాట చెవినిబడఁగానే గార్డు మొగము దించుకొనిపోయెను. కాని స్టేషనుమాష్టరుమాత్ర మెవరయిననేమి యని యఱచెను.

ఎక్కడివారక్కడకుఁబోయిరి. మఱల బండిసాగెను. పదిబారలు నడచునప్పటికి వాగ్ధీరుఁడు యథాప్రకారముగా గొలుసులాగెను. బండియాఁగెను. మఱల గార్డు కోపోద్రిక్తుఁడై యేమిపని యయ్యా యని యర్థమువచ్చున ట్లింగ్లీషుతో ననియెను. వాగ్ధీరుఁడిట్లనియెను. ప్రమాదము సంభవించునప్పుడీగొలుసు లాగవలయునుగదా.

"ఔను, ఇప్పుడేమి కొంపమునిఁగినదని యిట్లుచేసితివి ఒకసారి లాగితివననేమో తెలియక ప్రమాదపడియుంటివని తలఁచితిని, మఱల నిదేమిపనియని యడుగు గార్డుతో వాగ్ధీరుఁడు చెప్పుచున్నాఁడు.

'మూడవతరగతి బండిలో నెక్కువారుగూడ మనుష్యులే. వారికినిఁ బీల్చుటకు వాయువుగూర్చుండుటకుఁ దావుగావలయునుగదా. నేనెన్నిసారులు జెప్పినను నియమితమైన జనముకంటె నెక్కువమంది నీబండిలోనికి స్టేషనుమాష్టరెక్కించెను. తీర్థయాత్రాజనము తండోపతండములుగా వచ్చి పడుచున్నప్పుడా జనమును లెక్కించుకొని ప్రక్కనేయున్న మఱియొకబండినివేయుట స్టేషనుమాష్టరునకు విధి. ఆప్రకారముచేయుటకుఁ దనకుఁ దోఁచనప్పుడొకఁడు చెప్పఁగా వినవలెను. తనకుఁదోఁచక నొకరు చెప్పఁగా వినుటకు నేర్పులేనివానికి బుద్ధిసెప్పుట గొలుసులాగుటవలన గాక మఱియెట్లు?

ఇదిగాక యేమిప్రమాదమంటిరి. చూడండి, ఒకరిపైనొకరేఁబదిమంది నుప్పువలె నెట్లుగూర్పఁబడియున్నారో కలకత్తా యిరుకుకొట్టు దుర్మరణము జ్ఞప్తికి వచ్చుచున్నది. అప్పుడే కొందఱొత్తిడిచేఁ గలిగిన రాఁపిడిచేఁ దలనొప్పిరాఁగా సోలిపోయినారు. నేనెన్నోతడవులు చెప్పితిని. బతిమాలితిని. ఈగొలుసెందులకు నిర్మింపఁబడినదో నాకుఁ దెలియును. ఇట్టిసమయములలో నారక్షకము నాశ్రయింపవలయునని తోఁచి యిట్లుచేసితిని.

యుక్తియుక్తములైన నాపల్కులువిని గార్డేమియు ననలేక యచటకే మఱలవచ్చి యీప్రసంగమును వినుచున్న స్టేషను మాష్టరుతో 'వేరేబండివేయుము' బండివెనుకకు నడపెదను. 'అనఁగా నామేష్టరు' ఎన్నప్రమాదమయ్యా! నానెందఱినో ముట్టాళ్ళనుజూశాను. రొంబసంకటకం గంజికూడు తాగేవాఁడికిదా బడాయి వారంతా పెద్దమనుష్యులుకారో, ఈసకుదా తలనొప్పి మంగళగిరి కోవెలతీర్థానికి సరకువాగనులోదా మనుష్యులనెక్కించేది. నూపరెంటువన్ను ధ్యాంకుచేసెను, కావలిస్తే చూడండి మీసర్టిఫికేట్టు. ప్లీడరైతే పెద్దక్లాసులో కూర్చుకోలేదా వేరబండిలోకరా. ఇదియెన్నసమాచారం' అని గార్డుప కుత్సాహము కల్పించెను. గార్డుమేష్టరేమియో గుసగుసలాడికొని మఱల బండి సాగించిరి. బండి పదిబారలుపోయెను.

ఈసారి వాగ్ధీరుఁడేగాక మఱికొన్నిబండ్లలోనివారును గొలుసులాగిరి. బండి నిలిచిపోయెను. ఇఁక నీదినమున బ్రయాణమునసాగునట్లులేదని యందఱనుకొనిరి. ముందేమిజఱుగునో యెవ్వరికిన్ని దెలియకుండెను. వాగ్ధీరుఁడు మహాధీరుఁడై యేదియో యాలోచించుచుండెను. ఈసారి శ్రీమంతుఁడుగూడ వాగ్ధీరునితోఁ గలసెను. లలిత యీవైఖరినంతయుఁ జూచుచుండెను. గార్డు నవ్వుచువచ్చి 'ప్లీడరుగారు, బండినడువనీయరా' యని యడిగెను. మందహాసముతో వాగ్ధీరుఁడు నాకంతశక్తిగలదా, నాబాధను మాటిమాటికి మీతోఁ జెప్పకొనుటకై మమ్మును బండినిసంరక్షించుబాధ్యతగల మిమ్మును బిలుచుచున్నానంతియేకాని బండి నాపుటకు నాకేమిపని' అనెను. ఈమృదూక్తులు గార్డును భయపెట్టెను. గార్డునకిప్పుడు వాగ్ధీరుఁడన సామాన్యుఁడుగాఁడనియు, సామాన్యహిందువునకిట్టి ధైర్యసాహసములుండవనియు, నీతఁడేగొప్ప

పదవియో యధిష్ఠించుటకుఁ దగినవాఁడు చాలపరపతిగలవాఁడుగా నుండుననియుఁ దెలిసికొనెను.

స్టేషనుమాష్టరరవ తెలుగుతో 'ఎన్నసామీ కొంచెంసేపు గమ్మునవుండండిమీ బండిపూడ్చును. కడానస్టేషనులో బండివేస్తురు. ఎందుకీబెదిరింపులు' అనఁగానే శ్రీమంతుఁడందుకొని 'ఏమయ్యా, ఇందాఁకటినుండి చూస్తున్నాను. ఇక్కడ మాకందఱకుఁ జెమ్మటలుగ్రమ్మి ఊపిరాడటంలేదు. పైఁగా యిప్పటికైన అప్రక్కబండి తెప్పించి వేయిస్తావేమో అనుకుంటే యేమేమో పిచ్చిమాటలు మాట్లాడుతావు గాని కార్యక్రమమాలోచించవు. నీకు రైలువేమాల్సుగూడఁ దెలిసినట్లులేదు. నీవు బ్రత్యేక మొకబండి వేయనియెడల నీబండి కదలనీయము జాగ్రత్త" యని హెచ్చరించెను.

వసంత మనుచున్నాఁడు "ఏమిస్వామీ, మీరు 800 టిక్కెట్లెందుకిచ్చినారు. టిక్కెట్లిచ్చేటప్పుడే తమకుఁ దెలియవద్దా. 'మీకు బండిలోస్థలములేదు. టిక్కెట్లియ్య' ననిన బాగుండియుండును. మీరు వృద్ధులవలెనున్నారు. వయస్సునకంటె కోపమెక్కువగానున్నది. ప్రజలకేమియుఁ దెలియనంతసేపు మనమెట్లయిన సంచరింపవచ్చును గాని ప్రజలలో వివేకముగలిగినపిమ్మట మనపద్ధతులు మార్చుకొనవలెను. వెళ్ళువెళ్లు. ఇప్పుడైన బండి తెప్పించు. లే, లే" అని శాసించెను.

మాష్టరీసారి దిగ్భ్రమజెంది దిక్కులుజూడ మొదలుపెట్టెను. లోకజ్ఞుఁ డనుచున్నాఁడు. 'ఇట్టిస్థితిలో గొలుసులాగుట మిక్కిలి యుత్తమము. లేకున్న నలుగురయిన మృతిఁబొందియుందురు. అదిగో! చంటిబిడ్డతల్లి. ఆబిడ్డకు పాలిచ్చుటకయిన వీలులేకున్నది. మఱియొకబండివేసిన నీకేమినష్టమయ్యా, మంచిపెద్ద

లను గుర్తించవలదా? ఇట్టి సందడిదినములలో మఱికొన్ని బండ్లు నడిపించవలయును. దయయనునది యమూల్యమైనవస్తువు. అది మనలను బ్రమాదములనుండి తప్పించుటయేగాక, యితరులకెంతయో మేలుచేయును. దయ, దాక్షిణ్యముఁగలవారిట్లు చేయరు. ఈరెండును బ్రతిమనుజున కుండవలసిన ప్రధానధర్మములు.

వృత్తి జీవనోపాధికొఱకుఁ గల్పింపఁబడినది. ఏవృత్తిలోనున్నను దయను జూపవచ్చును. ప్రపంచము క్రూరమయిన వస్తువు కాదు. ఈబండిలోనే నాలుఁగయిదు రెండవతరగతి బండ్లుకలవు గదా. మూడవతరగతివి చాలనప్పుడు కొందఱ నాదొరలబండ్లలో నెక్కింపవలయును. అట్లుచేయుటకు మీరూల్సు అంగీకరించును. కాని యాపనిఁజేయుటకు మీకు ధైర్యము లేదు. ఓ, అటు పాఱఁజూచిరా, ఆబండిలో నొకటవతరగతిలో నున్నవాఁడెవరో సామాన్యపుబాటసారివలె మీట్రాఫిక్కు సూపరింటెండెంటు ప్రయాణము చేయుచున్నాఁడు''

ఈచివరవాక్యము వినునప్పటి కాతని గుండెలలో రాయి పడెను. తనయుద్యోగమున కిదియే యుత్తరాపోశన సమయమని తలంచెను. వాగ్ధీరుని యుద్రేకముగాని, గార్డు అనునయింపులుగాని బండిలోనివారి కోలాహలముగాని చేయలేనిమార్పును లోకజ్ఞుని చివరవాక్యము చరణసీలివలె మాష్టరును మార్చెను.

“క్షమించువాల, పెద్దవాణ్ణిదా, నాకేరూల్సు తెల్వదు, గార్డుతో-బండివునికికె నడపండిమీ, యిదుగో అని చంకలోని బావుటా నాడించెను.

బండి వెనుకకుఁబోవుచుండెను. వాగ్ధీరునిమనస్సు ముందునకుఁ బోవుచుండెను. ప్రజల మొరలు కార్యరూపమును జెంది జీవకళలను బ్రవహింపచుచుండెను. ప్రతివాఁడును వివేకముచేత

ధర్మమును బొందవచ్చునుగదాయని తలంచుచుండెను. బండి వెనుకకు నడచుటకు వాగ్ధీరుని మోటతనమా, లోకజ్ఞుని వివేకమా కారణములని కొందఱుఁ దలపోయుచుండిరి. బండిస్టేషను లోనికి వచ్చెను. బండిలోఁ బ్రయాణముచేయుచున్న గూఢాధికారి బండిదిగలేదు.

చిఱుచెమ్మటలు గ్రమ్మిన లలాటముతో లలిత బండిదిగెను. లలితతోపాటు కమల యామెపనికత్తెవలె వెంటనంటెను. యాత్రార్థిని లలిత నడవుఁజేయు మాతవలె కొంచె మొదిగి నడచుచుండెను. బండిలోనివారందఱు యథేచ్ఛముగా దిగుచుండిరి. ఇంజను బండినివీడి ఘీంకారరవముతో ముందునకుఁబోయి మఱలఁ బ్రక్కకుఁదిరిగి ఖాళీబండ్లను నాలుగింటినిఁ దగిలించుకొని వచ్చుచుండెను. లోకజ్ఞుఁడువేసిన పిఱికిమందుతో స్టేషనుమాష్టరు చొక్కాచేతులుపైకిఁదీసికొని రైలువేరూల్సుబుక్కు చదువుచుండెను

వసంతము వాగ్ధీరునిదిక్కు మొగమై “ఏమండీ మేష్టరేమని చదువుచున్నాఁడు.” వాగ్ధీరుఁడుఅనెను “నాలుగు క్రొత్తబండ్లను తెమ్మన్నాఁడు. వానికి రూల్సు తెలియదు. ఇంజనుకుండవలసినన్ని బండ్లిదివరకేయున్నవి. ఈయెక్కువబరువును గట్టకూడదు. ఏమిచేయనా యని యాలోచించుచున్నాఁడు కావలయును”

‘వసంతము’ మంచిచిక్కులోనికి దింపినారండీ పాపము, యనఁగానే వాగ్ధీరుఁడనుచున్నాఁడు. “ప్రజలు తమకుఁగల హక్కులను దెలిసికొనకుండ నుండునంతకాల మధికారులట్లే ప్రవర్తించెదరు. గవర్నమెంటువారు ప్రజలకొఱకే యీశాసనములను బ్రచురించెదరు. ఆంగ్లేయప్రభుత్వము న్యాయసమ్మతమైనది. చట్టమునకుఁ గట్టుబడుటలో నాంగ్లేయులవంటి పరమధార్మికులు ప్రపంచ

ము మఱియొకచోటలేరు. కాని ప్రజలలోఁ దెలివిలేకున్నచో గవర్నమెంటువారేమిసేయుదురు. వారికెట్లు తెలియును. అధికారులు చెప్పరు. అదిగో యిఁకనీరైలుసమస్య రేపటికే యధికారుల విమర్శలోనికిఁ బోవును.

ఖాళీబండ్లను దగిలించుకొనుటకై యింజను వెనుకకు మఱలినప్పుడది వచ్చువరకు వ్యవధిగలదుగదాయని నేనును బండిదిగితిని.

శ్రీమంతుఁడు నాదరినేయుండును. లలిత తొంగలి ఱెప్పలతో నాతనిఁ జూచుచుండెను.

లలితరూప మాగడియకంటె నాగడియకుఁ గ్రొత్తవన్నె దాల్చుచుండెను. శ్రీమంతుఁడు లలితవంకఁజూఁచిన చూపు మిక్కిలి ఘనమైనది. ఆచూపులో నెంతయు దయారసముగలదు. పురుషులిట్టి దృష్టినేగదా స్త్రీలయందుంచవలెను. అప్పుడుగదా దేశమందు స్త్రీల కున్నతదశ వచ్చునని నేను దలపోయుచుంటిని.

లలిత ముందునకునడచు తొందరలోఁ జేతఁబట్టుకొనిన కాగితమొకటి క్రిందఁ జాఱిపడెను. దాని నామె చూడలేదు. శ్రీమంతుఁ డది చూచి తీసి లలితకీయఁబోఁగా లలిత నవ్వుచు సిగ్గులు వెదజల్లుచు 'నాకక్కఱలేదులెండి మీదగ్గరనేయుంచండి' అని మృదుమధురోక్తులతోఁ బలికెను.

శ్రీమంతుఁడాకాగితమును విప్పిచూడఁదలఁచుకొనలేదు. ఆలలితపలికిన మాటలధోరణికిఁ బ్రీతుఁడై సాలోచనుఁడాయెను. కూడనున్న యాత్రార్థిని కొంచెము వెనుకకుసాగి వసంతముతో మాటలాడుచుండెను. లోకజ్ఞుఁడు దిగక బండిలోనేయుండెను.

యాత్రార్థిని మెల్లఁగాననుచున్నది. 'ఆయువకు లలితకు సరిపోయినది. వీరుభయులు దంపతులైతే బాగుండును' వసంత మనుచున్నాఁడు 'అబ్బే' అంత సులువుగా తేలే సంగతియా! అయితే బాగానేయుండును. శ్రీమంతుని తండ్రి యతనికి సంబంధమును గుదిర్చినాఁడు. ఆతఁడు తండ్రిమాటను ద్రోసివేయఁడు. ఇంగ్లాండునకుఁబోయి పరీక్షలకుఁ జదువుకొని యభివృద్ధిగావలసినవాఁడు. ఒకవేళ యాతఁడు వివాహముగాకయున్నను సీమకుఁబోయి మఱల వచ్చుదాఁక లలితకు వివాహముగాకయుండునా వీరిద్దఱకు సంఘటనము దుర్ఘటము. అనునంతలో నింజను బండ్లను దీసికొనివచ్చి తగిల్చెను. బయటనున్నవారందఱువచ్చి బండిలోని కెక్కిరి. బండికదలెను.

పదునొకండవ ప్రకరణము.

వాగ్ధీరుని నేర్పునకు ధైర్యమునకు బండిలోనివారెల్ల రభినందించిరి. గొలుసులాగునప్పుడున్న వాగ్ధీరుని రౌద్రాకృతి యిప్పుడు సౌమ్యతను వహించెను. చిఱునగవు మొగము నలంకరించెను. ఉత్సాహము మనస్సునకు నూతనబలమొసంగెను. ప్రజలయభినందనవాక్యములు గష్టపడిన యాతని యాత్మకుఁ దృప్తినిఁ గలిగించెను.

లోకజ్ఞుఁడా పవిత్రమూర్తినిఁజూచి 'అయ్యా, ఇప్పుడు మీరుచేసినపని మిక్కిలిమంచిది. ప్రజలలో వివేకముగలిగినఁగాని

తమకున్న స్వాతంత్ర్యము లనుభవింపఁజాలరు. అంతటికిని విద్యయే మూలము. విద్యవలన వివేకము గలుగును. వివేకమువలన నుచితానుచితము లలవడును. ఒక్క వివేకిచేయు సత్ప్రయత్నమువలని ఫలము వేలకొలఁది జనులను రక్షించును. మీకొక దృష్టాంతమును జెప్పెదను.

ఇదిగో! ఈజేబుగడియారములోని ‘ధ్రువగతిని’ జూడుఁడు దీనినే కంపాసందురు. ఇది చూడఁబోగా నాకృతియందు మిక్కిలి చిన్నది. దీనినిఁ గనిపెట్టినవాఁడు మహానుభావుఁడు. ఆతనిబుద్ధిసూక్ష్మతవలని ఫలము వేలు లక్షలకొలఁది జనులనుభవించినారు. ఇంకముందనుభవింపఁగలరు. ఇట్టిపనులను జేసినవాఁడే ధన్యుఁడు. ‘అనుచుండఁగా లలిత తానదివరకీ ధ్రువగతినిఁ బలుమారు చూచినదయ్యునప్పుడు దానిమహిమనుగూర్చి వినుటచేత దానినిఁ బరిశీలించి చూచుటకై బాబయ్యగారు, ‘ఏదీ అది యిటులాయియ్యండి. యని యడిగిపుచ్చుకొని చూచుచుండెను.

లోకజ్ఞుఁడనుచున్నాఁడు ‘ఇది లేనినాఁడు నౌకాయాత్ర మిక్కిలి భయంకరముగానుండెను. ఓడలు గాలివైపునఁ కీడ్వఁబడుచుఁ జిమ్మచీకటులు గ్రమ్మి తుపానుపట్టినపు డెటుపోవుటకును దిశలు తెలియక కొండలకో గుట్టలకో దగుల్కొని పగిలిపోవుచు వందలకొలఁది జనులను సముద్రపాతము గావించుచుండెను. తుపాను చీకటిలో నక్షత్రములు కానుపించవుగదా. కృపారసముచేఁ దరంగితమయిన హృదయముగల మహానుభావుఁడీ దురవస్థ నాపుటకై యీసూక్ష్మయంత్రమును గనిపెట్టెను. దీని నెటుత్రిప్పిపెట్టినను నుత్తరధ్రువమునేఁ జూపును. దానినిఁబట్టి తక్కినదిక్కులను సులువుగాఁ దెలిసికొనవచ్చును.

ఆమహానుభావుఁడు గతించినాఁడు. ఆకాలముపోయినది. ఇప్పటివఱకాతని కృషిమాత్రము నిలిచియున్నది. ఆప్రకారముగానే మీరు నేఁడొనర్చినకార్యము స్వల్పమైనదేయైనను, యింతటినుండి యనేకులు దానివలని లాభమును బొందెదరు. అధికారులిట్టిచిక్కులు వచ్చినప్పుడుగాని, తమ చట్టమందలి పదములకు ఖచితమైన నిర్వచనమును జేయరు.

ఈపల్కులకు శ్రీమంతుఁడు ప్రీతుఁడై యనుచున్నాఁడు. నేఁడాయననుగూర్చి మీరు పల్కినపల్కు లందఱు కనుష్ఠేయములు, ఇట్లే మనదేశమునందనేక సమస్యలు విడదీయఁబడవలసియున్నవి. ప్రజాసమూహమునకు విద్య కావలయును. మనదేశమునఁ బురుషులకంటె స్త్రీలెక్కువ. సగముకంటె నెక్కువగానున్న నీసంఖ్య విద్యావిహీనలై యుండుటచేతఁ బురుషులవిద్యయు రాణించుటలేదు. స్త్రీ విద్యాకృషి యెంతజరిగిన నంతమంచిది.

వాగ్ధీరుఁ డాపల్కులందికొని యిట్లనుచున్నాఁడు. మన మేపనిఁ జేయఁజూచినను దేశకాలపాత్రములను విమర్శింపవలెను. అట్లు విచారింపక చేయుపని ఫలవంతముగాదు. స్త్రీవిద్య యావశ్యకమే కాని దానిని దేశీయపద్ధతులమీఁద నడుపవలెను. దేశమంతయు నొక్కసారి యెంతమంచిపనికైనను లేచిరాలేదు.

ఏనలుగురు స్త్రీలనో యధికవిద్యాసంపన్నులను జేసినంతమాత్రమునఁ జాలదు. ఆనలుగురు తోడిస్త్రీలతోఁ గలియలేక వెలిగాఁ దిరుగుదురు. అంతమాత్రమున దేశమునకు హితము జఱుగదు. మనలో స్త్రీలు వ్యక్తురాండ్రయినపిమ్మటఁ బాఠశాలలకుఁ బంపరాదాయనుట పెద్దమాట. అది యిప్పుడు తేలునది గాదు. అది తేలదని విద్యావ్యాప్తి నాపరాదు. ఆఱవయేఁడు మొదలు పదునొకండవ యేఁడు వచ్చులోఁగాఁగల నాఁడుపిల్ల

లో నొకవిధమయిన సంపూర్ణవిద్య నొసంగు విధానమును గని పెట్టవలయును.

దేశీయాచారములలోఁ బ్రశస్తమైనవాని నుంచవలయును. ముందువెనుక లాలోచింపక ప్రతివిషయమందును సంస్కారము గూడదు. స్త్రీలవలనఁ బ్రశస్తములగు ననేక ప్రాచీన సదాచారములు నిలిచియుండి సాంఘికనీతిని బలపఱచుచుఁ బాశ్చాత్యుల కాశ్చర్యమును గలిగించుచున్నవి. ఏసంస్కారమును బ్రవేశపెట్టినను స్త్రీలకుఁ బాతివ్రత్యము, పురుషులకు ఋజుప్రవర్తనలను బురికొల్పునదిగా నుండవలయును. ఒక సేవకునకుసైతము యజమానునితో నవశ్యకత గలినన్నాళ్లైన యాతనివెంటఁదిరుగును. స్నేహితులు సైతము పరస్పరాపేక్షణీయులుగానుండు నంతకాలముమాత్రమే హితులుగానుందురు. స్త్రీపురుషులుసైత మొకరి నొకరాశ్రయించి యుండవలసినంత కాలమే యైకమత్యమును జూపెదరు.

ఇంటిపని యెంతముఖ్యమో బయటఁబనిచేసి యింటికి ధనము తెచ్చుటయు నంతముఖ్యము రెండుపనులును సమానములే. ఇందొకదానియం దాధిక్యము, మఱియొకదానియందు న్యూనతయులేదు. కాని యింటిపనులను గృహిణినుండి తీసి యజమానునియందుఁ బెట్టుటకు యత్నించుట మిక్కిలి ఫలదాయకమయిన పనిగాదు. అప్పుడు స్త్రీ బయటఁదిరిగి సంపాదింపవలయును. అదిమాత్రము పనిగాదా కాఁబట్టి యున్నదున్నట్లుంచి స్త్రీలకేమి పురుషులకేమి తమతమపనులను జాకచక్యముతో వివేకముతో నెరవేర్చుకొనుటకును మోక్షసాధకమునగు కరదీపికవంటి విద్యను బ్రసాదించుట యవసరము. శ్రీమంతుఁడు వాక్యములను విని వాగ్ధురుని ధోరణి కెంతయుఁ బ్రీతుఁడై తన యూహాలను మార్చు

కొనుచున్నాఁడనునట్లు ముఖమును సంకోచవికాసములచే మార్చుచుండెను.

బండి యిదివరకు జఱిగిన యాలస్యమునుగూడఁ దీసికొనుటకై నియమితవేగమును దాఁటి విసరుగా మాటలాడుకొనుటకుఁ గూడ వీలుగా నంతధ్వనితోఁ బోవుచుండెను.

వసంతమావేగమును గనిపెట్టుటకై గడియారమును జేబులోనుండి తీసి తంత్రీస్తంభములనుబట్టి లెక్కవేసి యిప్పుడు మన బండి గంటకు 80 మైళ్లచొప్పునఁ బోవుచున్నది. ఇది మిక్కిలి ప్రమాదము. ఇట్టితరుణముననే పట్టాలనుండి చక్రములుజాఱిపోవుననుచుండఁగనే స్టేషనువచ్చుటఁజేసి బండి యీలవేయుచు నిలిచిపోయెను.

పండ్రెండవ ప్రకరణము.

మాబండి యీసారి స్టేషనులోని ప్లాటియంచుదరికి రాక తప్పుపట్టాలమీఁదనుండి కొంత యెడముగానున్న పట్టాలమీఁదికి వచ్చి నిలిచియుండెను. మఱియొకబండి ప్లాటియంచుదరికి వచ్చియుండెను. ఆకారణమున మాబండి దానివెనుకకు వచ్చెను. ఆబండిదగ్గరఁ దీర్ఘప్రజవలె వందలకొలఁదిజనులు మూఁగియుండిరి. ఇట్లిందఱిజనుల నాకర్షించుట కాబండిలో నేమియోమాహాత్మ్యముండి యుండవలెనని నేననుకొనుచుండఁగా మాబండిలోనివారు గూడఁ గొందఱుదిగి యచటకుఁ బోవుచుండిరి. ఒకరినిఁజూచి మఱియొకరు వేలముపెట్టిగా ననేకులుదిగిరి. బండినడుపువారుగూడ

నా జనసమూహములోనే యుండిరి. నేనును జూడఁబోతిని. నేత్రపర్వముగ నొక మహానుభావుఁడుండెను. అనేకులాయనతో మాటలాడుచుండిరి. వారెవ్వరని దరినున్న యొకరినడుగఁగా నాతఁడు 'బోసు' గారని చెప్పిరి.

ఆయన అమెరికా, జర్మనీ, ఇంగ్లాండు, ప్రాన్సుమున్నగు పశ్చిమఖండములకేగి యచ్చటి తాత్త్వికులకు వనస్పతులు, జీవవంతములు, సుఖదుఃఖానుభవముగలవియని దృష్టాంతీకరించి వారివలన బహూకృతులనంది జన్మదేశమునకు వచ్చుచున్నాఁడని చెప్పిరి.

బండిపోవలసిన వేళమించినది. అందఱు బండ్లలోనకుఁ బోండియని రైలు నవుకరులెఱ్ఱచేతి గుడ్డలతో విసర మొదలుపెట్టిరి.

ఇంగ్లీషు, తెలుగుభాషలలో 'బోసు' గారి సంక్షిప్తజీవితచారిత్రములు, వారు కనుఁగొనిన నూతనవిషయమునుగూర్చిన పత్రములను బంచిపెట్టిరి. మాబండిలోనివారా పత్త్రములను గైకొని యథాస్థానము నలంకరించిరి. బోసుగారి బండికదలెను. జయజయ నినాదములు భూనభోంతరాళ తటములు వ్రయ్యలగునట్లు చెలరేఁగెను. బోసుగారు ప్రజలదృష్టిపథమునుండి దూరమగువఱకు నమ్రుఁడై తల బండిగవాక్షమునుండి బయటకుఁబెట్టి చూచుచునేయుండెను.

వాగ్ధీరుఁడనుచున్నాఁడు. "ఆహా! ఏమండీ, జన్మయనిన యాతనిదే. ఏవానిజననమువలన మాతృభూమికి వన్నెవచ్చునో యాతనిదే జననము. తుట్టెపుఱువ్వులు వేలకొలఁది పుట్టనేమి గిట్టనేమి? బోసునుగాంచిన జననీజనకు లదృష్టవంతులు. ఇంటిలోని

వారు నలుగురిచేతనీతఁడు ప్రయోజనకుఁడీతఁడు మంచివాఁడనిపించుకొనుటయేచాలకష్టము. ఒక్కదేశమందుఁగాక సమస్తదేశములయందుఁ దనకీర్తి ప్రభలనాటిన నాతఁడు సామాన్యుఁడా! అందున్నిఖండములొకయెత్తు. పశ్చిమఖండమొకటి యొకయెత్తు. సమస్తకళలిప్పుడచ్చట నుపాసింపఁబడుచున్నవి. ఏనూతన విషయమును గనుగొందమన్న నచటినుండియే బయలువెడలుచున్నది. గాలివిమానములా! మోటారుబండ్లా, రైలుబండ్లా, స్టీమరులా, సినమెటోగ్రాపులా, గ్రామోపోనులా, ఆగ్నేయాస్త్రములా, వాయవ్యాస్త్రములా, రేడియములా, ఇదియదియననేల, పంచభూతములను వెనుక బాణాసురునివలెఁ జేతులలోఁ బెట్టుకొని యాడించుచున్నారు. అట్టిదేశమునకేగి యచ్చటి సైన్సుశాస్త్రపారంగతులచే సమ్మానింపఁబడుట యపూర్వమైన మర్యాదగాదా!" అని గిరిగహ్వరప్రసృతజలకణములవలె నపారవాగ్ధోరణినిఁ బ్రసంగించుచుండెను.

లలిత లోకజ్ఞునితో నేమియో ప్రసంగించుచుండెను. వాగ్ధీరుని ప్రసంగము ముగిసినతరువాత నెమ్మదిగా వీణానినాదమువలె వినఁబడుచున్న లలిత లలితమృదూక్తులు నచటివారి నాకర్షించెను. అదివరకే మేమిమాట లాడికొంగాని లలిత యిప్పుడనుచున్న మాటలివి "బావయ్యగారూ! నేను మీతో గతసంక్రాంతి దినములలో బంతిచెట్టు దుఃఖించినదని చెప్పలేదా' లోకజ్ఞుఁడనుచున్నాఁడు, ఔనమ్మా! జ్ఞాపకమున్నది. మనశాస్త్రములలో వృక్షములు ప్రాణవంతములనియే యున్నది. కాని సైన్సుశాస్త్రజ్ఞులకుఁ బ్రతివిషయమును దృష్టాంతపూర్వకముగాఁ జెప్పఁగాని నమ్మరు. వారు నమ్మిరేని లోకమంతయు నమ్ముచున్నారు. ఇప్పుడు బోసుగారు మిక్కిలి సూక్ష్మమైన సాధనములను గనిపె

ట్టి వానిమూలమున వృత్తములు ప్రాణవిలాసములు, వానిహావభావముల నింతయేల వానిభాషనే కనిపెట్టి పుణ్యము కట్టుకొన్నాఁడు. బోసు చెట్లతో మాటలాడుననిన వాస్తవమునకు దూరముగానుండదు." లలిత యధికశ్రద్ధాభక్తులతో నీమాటలను వినుచుండుటను శ్రీమంతుఁడు కనిపెట్టెను. వసంతుఁడీగోల యపరశకుంతల యనుకొనుచుండెను. అతఁడు జన్మాంతరములయందు విశ్వాసముగలవాఁడు.

లలిత మఱలనేదియో పలుకుచున్నది వినుమని వాగ్ధీరుఁడు శ్రీమంతునితో ననుచున్నాఁడు. లలిత యిట్లనుచున్నది. "బాబయ్యగారూ, మనహృదయము గడియారమువలె నిరంతరము కొట్టుకొనుచున్నది. అట్లు కొట్టుకొనుటచేత నొకశక్తి యావిర్భవించుచున్నది. ఆశక్తి వృధాగాఁబోవుచున్నది. దాని నెందులకయిన నుపయోగించినపక్షమున మనుజుఁడు జీవించియుండునంతపర్యంతము కొంతపని జఱుపవచ్చును. దీనివలన లోకమునకుఁ గొంతయుపకారము లభింపవచ్చును.'

ఈపల్కులకు శ్రీమంతుఁడుబ్బిపోయెను. ఔరా! స్త్రీబుద్ధి యనుకొనెను. హిందూస్త్రీలకు విద్యాదానమొనర్చిన పక్షమున ధనార్జనమునకై పెనుఁగులాట లేనికతమున వారెంతెంత ఘనకార్యములనైనఁ జేయఁగలుగుదురుగదా యనుకొనెను. నిశ్చలచిత్తముతో, నిర్మలదీక్షతో, నేండ్లకొలఁది యాలోచించుపనులఁజేయుటకు సర్వవిధముల స్త్రీలే యర్హులనుకొనెను. ఇట్టిబుద్ధివికసనముగలదానిని, ఇంగ్లాండు, ఫ్రాన్సు, జర్మనీ, అమెరికాయున్నగు దేశములకుఁ గైకొనిపోయి, అచ్చటి పరిశోధనాభ్యాస మందిరములలోనుంచిన భారతభూమికి నెంతప్రతిష్ఠయైనఁ దేఁగలదుగదా

యని యనుకొని యిప్పటి హిందూసంఘమునందంత పనిసాగునా యని పెదవివిఱిచి నిరుత్సాహమును జూపెను.

లోకజ్ఞుఁడనుచున్నాఁడు. 'లలితా! నీవుచెప్పినది మిక్కిలి గొప్పసంగతి. అంతర్ముఖులగు మనయోగులీవిషయమును గనిపెట్టకపోలేదు. హంసలను బంధించి మహాయోగులు గుండెలచప్పుడు నాపెదరు. అప్పుడు వారిస్థితినిఁ జూచితిమేని వారుసజీవులా విగతజీవులా యనుసంశయము కలుగును. అట్టి లంబికాయోగసిద్ధులే ప్రపంచజనుల నిమిత్తమై యనేకములైన విషయములను వెలిబుచ్చియున్నారు. వానియథార్థనిర్ణయము చేయుటకై యిప్పటి మనకుసాధ్యపడుటలేదు.' ఈమాటలవిని, లోకజ్ఞుఁడింక నేదియో చెప్పఁబోవుచుండఁగా వాగ్ధీరుఁడందుకొని చెప్పనారంభించినాఁడు' మనశారీరశాస్త్రము చచ్చిన మనుజుల శరీరములను గోసి పరీక్షించి వ్రాయఁబడినదగుటచేత జీవించియుండు మానవవికారములనుగూర్చి మూఁగవలెనున్నది. రక్తనాళములు, వానిపరివర్తనము, వానివలనఁ గలుగు వేఁడి, చల్లదనము, మున్నగుస్థూలవిషయములుతప్ప నాధ్యాత్మికవిషయములను గూర్చి యేమియుఁ దెలుపలేకున్నది. ఘటప్రదీపికాద్యస్మత్ప్రాచీన గ్రంథములనేక సూక్ష్మతమ విషయములనుగూర్చి సంశయాస్పదముగాఁ గాక ఖచితముగాఁ జూచినట్లు పూసగ్రుచ్చినట్లు జెప్పుచున్నవి. మనశారీరశాస్త్రమువలన షట్చక్రములనేగాక యనేకాతీతవిషయములను గనుగొనఁగలుగుదుము' కాని మనదేశమెట్టిస్థితినుండి యెట్టిస్థితికి వచ్చినది. అని యశ్రుపూరిత నయనుఁడై దుఃఖించుచున్నాఁడీతఁడనునట్లు కానుపించెను.

వాగ్ధీరుని దేశాభిమానము వాచామగోచరము. అతఁడిప్పుడేవిషయమును గూర్చి మాటలాడినను శ్రోతలమనస్సు లక్కవలె కరుగును.

మఱల వాగ్ధీరుఁడనుచున్నాఁడు 'ఎట్టియౌన్నత్యదశనందిన దేశమెట్టి హీనస్థితికి వచ్చినదండీ! ఏమికాలమహిమ, ఓడలు బండ్లగును. బండ్లోడలగును. కాలచక్రము గిఱ్ఱునఁదిరుగుచు నొక్కొకసారి యొక్కొకరిపైఁ దనప్రసాదమును గటాక్షించును. దైవమునకితఁడు యూరోపువాఁడు. ఈతఁడేషియావాఁడు, ఈతఁడు క్రైస్తవుఁడు, ఈతఁడు హిందువు, ఈతఁడు మహమ్మదీయుఁడను భేదములేదు. అందఱు జ్ఞానవంతులై తరింపఁదగినవారే. అందఱు సకలసంపదలనుభవింపఁదగినవారే. అందఱు కష్టసుఖములను గావటికుండలను మోయవలసినవారే. కాని యిప్పటికిని దైవసాన్నిధ్యమును జూపుటకును, విరక్తిమార్గ ముపదేశించుటకు, లోకలంపటతనుండి విముక్తిమార్గమును బోధించుటకును హిందూశాస్త్రములకుఁ జాలినవి ప్రపంచమున లేవు. తృప్తియనునది హిందూదేశమందే పుట్టినది. వాల్మీకి తనరామాయణమందు రావణపుష్పకమునుగూర్చి విస్తారముగా వర్ణించినాఁడు. మనగతి రానురానట్టిపుష్పకమే గగనపుష్పమనఁదగిన స్థితికి వచ్చినది. పురాణములనుండి దేశచారిత్రమును వ్రాయఁగల సమర్థులింకను బుట్టలేదు. కవులబద్ధముల నేలవ్రాయవలెనను సచ్చింతసద్విమర్శన మింకను గలుగలేదు. వేదములు, శాస్త్రములు, ఉపనిషత్తులు, అష్టాదశపురాణములు, ప్రమాణగ్రంథములుగాఁగొని యందెల్లవర్ణింపఁబడిన వానిఁ జరిత్రరూపకముగా వ్రాయఁబడవలయును. అటుపిమ్మట వానియథార్థతను సమన్వయించుటకుఁ బ్రయత్నింపవలయును. ఇట్టిపనికిఁ బూనితిమేని మనదేశమందలి మ

హిమలు తెలియును. ప్రస్తుతపుగాలి విమానములింకను రావణాదుల పుష్పకములందిన మాహాత్మ్యదశకు రాలేదని నాతలంపు. అట్టిదినములు రావచ్చును. మనుజునిమనోవృత్తినిఁ గనుఁగొనుటకై ఛాయాగ్రాహిణి యుపకరించునని మనమనుకొంటిమా, చేయిపెట్టిన కాల్చని వెలుతురునిచ్చు మిణుఁగురుపురుగులో నెన్ని సూక్ష్మములు నత్యద్భుతములునైన యింజనులున్నవో యెఱుఁగుదుమా. అట్టివెలుతురు గలిగించుటకై పూనుకొనుచున్నారు పశ్చిమఖండమందలి ప్రాన్సుజనులు. ఔరా! ప్రకృతిపరిశీలనము.

వైశ్వానరాగ్ని యొకచెంతను, విద్యుచ్ఛక్తి వేరొకప్రక్కను బానిసలవలెఁ బరిచర్యలొనర్చునట్లు చేయుధీరులెవ్వరనినఁ బశ్చిమఖండవాసులే యనవలసివచ్చుచున్నది. మనుజుని శబ్దమును గ్రహించి వలయునప్పుడెల్లఁ బలికించు 'ఎడిసను' ప్రకృతితత్త్వజ్ఞుఁడుగాఁడా' నిరంతరప్రకృతిపరిశీలనవలన లోకమునకుఁ బంచభూతములచేఁ బరిచర్యలఁ గొనుమనుజులు దైవతుల్యులుగారా.

భోజనమండీ! భోజనము! పప్పు, కూరలు, పచ్చళ్లు, పిండివంటలతో భోజనము. గోంగూరపచ్చడి, ఉత్తరాదివారికి పచ్చిమిరపకాయల కారము, దోసకాయపచ్చడి బద్దలు నెయ్యి, గారెలు, మజ్జిగ.

అరవహోటల్ సాదము, పఱుప్పు, కొళంబు, సారు, తయిర్, పచ్చడి, కారాబూంది, వెత్తెల్‌పాకు, అని అన్నప్రదాతలు బయలుదేరిరి. ఆనేతలు భోజనమునకుఁ బోయి వచ్చిరి.

పదుమూఁడవ ప్రకరణము.

బండి కదలెను. మాబండిలోనికి నుప్పాడ జరీతలపాగాఁ బెట్టుకొని యొక గృహస్థుఁడెక్కెను. వాగ్ధీరుఁడాతనిఁ జూడఁగానే "రండి, నాయుఁడుగారూ" అనుచు నతిప్రేమతోఁ బిలిచెను. నాయుఁడుగారు వచ్చి వాగ్ధీరునిప్రక్కఁ గూరుచుండెను. ఎవరయినఁ గ్రొత్తవారువచ్చినప్పు డదివరకున్నవారంద ఱొకవింతగాఁ జూచుచుందురుగదా, నాయుఁడుగారు పుష్టియు, బుష్టికిఁదగిన పొడవును గలిగి గిరజాగాఁ గత్తిరింపఁబడిన జుట్టు మెడమీఁదికి వ్రేలాడఁ గత్తిరింపుమీసములను మాటిమాటికి మెలివేయుచు, చూపఱ నాకర్షించెను. రెండుమీసములు రెండుదిక్కులను జూపు కొంపాసుముండ్లవలె నుండెను. ఆమీసము లాప్రకారమాయన యాజ్ఞావశవర్తనులయి మెలఁగుటకు హేతువేమని కాఁబోలు బండిలోని ప్రాకృతులుగొందఱు తలంచుచుండిరి. 'వేసలైను'తోఁ జేసిన బంకపదార్థము నంటించుటచేత నట్లు శ్మశ్రువులు నిలిచి యుండునని యనేకులకుఁ దెలియదు.

శ్రీమంతుఁడనుచున్నాఁడు. "మన వస్త్రధారణమునందుఁ జాలమార్పులు జరిగినట్లే మీసములుంచుటలోఁ గూడ ననేకములైన తారుమారులు జరిగినవి. ఒక్కొకదేశమునందివి యొక్కొక్కవిధముగా నుండును. మనదేశమందలి వైదికనిష్ఠాగరిష్ఠులు మీసములు తీసివేసెదరు. పశ్చిమఖండమందలి బిషప్పులుగూడ మీసములు దీసివేయుచున్నారు. యజ్ఞయాగాదికము లొనర్చువారు మీసములనుంచరు. వైదికాచార సంపత్తికి మీసములుంచకపోవుట ముఖ్యచిహ్నము.

వసంతమనుచున్నాఁడు. "ఇప్పుడిప్పుడు తిలతండులన్యాయముగా నెరసినమీసములుగలవారు గూడ మీసములు తీసివేయుచున్నారు" వాగ్ధీరుఁడనుచున్నాఁడు. "దక్షిణదేశమునందు బ్రాహ్మణులందరు విధాయకముగా మీసములు తీసివేయుచున్నారు.

నాయుఁడగారీ ప్రసంగమునందికొని "మీసములు పురుషచిహ్నమని చాలమంది యభిప్రాయము. దాతగాని వానిమీసమునుగూర్చి కవిచౌడప్ప "రొయ్యకులేదా మీసమని" నిందించి యున్నాఁడు. మీసములచరిత్ర బ్రాహ్మణులవలననే గుర్తెఱుఁగఁదగియున్నది. బ్రాహ్మణేతరులలో నెప్పుడు మీసములొక్కవిధముగనే యున్నవి.

శ్రీమంతుఁడందికొని "అట్లనుటకు వీలులేదు: బుగ్గమీసములు, బారుమీసములు, వాలుమీసములు, నిమ్మపంటిని నిలుపఁదగిన మీసములని యనేకవిధములు శూద్రులలోను గలవు.

వసంతమనుచున్నాఁడు. "మింగమెతుకులేదు గాని మీసములకు సంపెంగనూనెయనియు, అంబలిదాగువానికి మీసములొత్తువాఁడొకఁడుండెననియు లోకోక్తులు గలవు. వీనిన్బట్టి శోధించిన మీసములెట్లు శూద్రులవలనఁ బ్రాణపదములుగా సంరక్షింపఁబడినవో తెలియుచున్నది.

నాయుఁడుగారనుచున్నారు:—మీరివిషయమై చర్చఁ బూనినారు గనుక చెప్పుచున్నాను. పశ్చిమఖండమునందు మీసములవిషయములో మిక్కిలి శ్రద్ధవహించుచున్నారు. ఆనందగజపతిక్షితీంద్రుఁడగు విజయనగరము మహారాజుగారి మీసములు మిక్కిలిగాఁ గొనియాడఁబడి ఫ్రాన్సుదేశస్థు లట్టిపద్ధతి నవలంబించుటకుఁ బడిన పాట్లనుగూర్చి వ్రాసిన భారతమంత గ్రంథమగును.

ఇట్లు మీసములు వచ్చుటకయి క్రొత్తగా కొన్ని యౌషధములు, విద్యుద్యంత్రములు నిర్మాణింపఁబడెను. ఆపద్ధతిని ఫోటోగ్రాఫులు వేసి, వానిని పెద్దయాకారముగా వేసి మంగలులు తమషాపుల యందుఁ గట్టిరి. ఇట్లు దిద్దుట కనేకులు చేసి మీసములు క్రమశిక్ష నొందిరి. స్త్రీలామీసములను జూచి భ్రాంతిపడిరి. మీసము లాప్రకారముగనే నిలువఁబడుటకయి యెన్నో చికిత్సలు కనుఁగొనఁబడినవి. వానినిఁ బత్త్రికలలోఁ బ్రచురపఱచిరి. లండను, బర్లిను నగరవాసులు ఫ్రాంసుదేశమునకుఁ బోయి యీవిధానమంతయు సాంగముగాఁ బఠించిరి. ఎట్టిమీసకట్టున్న వారినయిన నాప్రకారముగా దిద్దఁగలమని కొందరా దానికలను బ్రచురించిరి. ఈకలవరమువలన దేశమందలి యార్థికసూత్రములు మార్పఁబడవలసి వచ్చెను. శాసననిర్మాణసంఘసభ్యు లీదుర్వ్యయమును దగ్గించుటకయి చట్టమును జేయఁదలపెట్టిరి. ఇది వణిక్సంఘమునకు రుచింపకుండుటచే సాగలేదు.

లోకజ్ఞుఁడీపల్కులు విని యిట్లనుచున్నాఁడు:—మీరు చేయుప్రసంగ మంతకంతయుఁ జారిత్రకవిషయముగాఁ బరిణమించుటచేత నొకటి రెండుమాటలు నే చెప్పఁదలఁచుకొన్నాను.

మనలోఁగూడ నీవిషయమయి యనేకసంగతులు గలవు. ఈవిషయము స్మృతికర్తల దృష్టి నాకర్షింపకపోలేదు. వపనకర్మమని క్షౌరమునకుఁ బేరు. దీనినిఁ జేయించుకొనుట కర్హులెవరు? చేయించుకోరానివారెవరు? ఏదినములు క్షురకర్మమునకు మంచివి, ఏవి మంచివిగావు. యంత్యేష్టిచేయునపుడు కర్త క్షౌరముచేసికోవలెను. పుట్టువెండ్రుకలుదీయుట యొకమహోత్సవముగా నెన్నఁబడుచున్నది.

ఉపనయనకర్మమునకు వపనకర్మము ముఖ్యాంగకముగా నున్నది. యోగులు జుట్టు గోళ్ళు పెంచెదరు. యతులు క్షౌరమును జేయించుకొనెదరు. మంగలిలేని యూరులేదు. వర్ణాశ్రమధర్మములతోఁబాటు మంగలికుల మొకటి స్థాపింపఁబడి నేటికిని వచ్చుచుండుటఁ గూడ నిత్యక్షురకర్మమునకు మనదేశమునం దెంతప్రాముఖ్యము గలదో యూహింపుఁడు. నాగరకులకు క్షురకర్మ నిత్యకృత్యమాయెను. కాని పశ్చిమఖండాదర్శములు వచ్చినప్పటినుండియు శుభాశుభదిన వివేచనము పోయి నిత్యవపనవ్రత మలవడినది. మంగలితోఁ బనిలేక యెవరికివారే క్షురకర్మము నొనరించుకొనఁ బూనికొనినారు. అట్లే మీసముల విషయమునఁ గూడ పశ్చిమఖండాదర్శములు వచ్చి చుట్టుకొన్నవి. ముసలివార్ధకము 40, 45 యేండ్లకే ప్రారంభమగుచున్నది. మనవారిలో నుద్యోగీయులగా నుండువారు తాము ముసలిగానున్నట్లు కానుపించకుండుటకయి మీసములకు రంగువేయుటను బ్రారంభించినారు. ముదిసినట్లుగాని, మీసములు నెరసినట్లుగాని కాన్పించిరేని, నీవు వృద్ధుఁడవయితివి నౌకరీ చేయఁజాలవని పయియధికారులు తుందలించెదరని భయపడి యుద్యోగులు ప్రాయికముగాఁ దఱచు క్షౌరమును, మీసములకు రంగును వేయుచున్నారు. ఇప్పటి వార్తాపత్త్రికలను జూడుఁడు. నెరసిన వెండ్రుకలు నల్లఁబడుటకు నౌషధములనియు, నిరపాయముగా క్షౌరముచేయుకత్తి, బోలుడి అనియు, ప్రశస్తమయినదియనియు, కుంచెలనియు, మంగలిపెట్టెలనియు, అద్దములనియు, సబ్బనియు, పలువిధములగు వపనసామానులు ప్రచురింపఁబడుచున్నవి.

ఇది యిట్లుండఁగా, మీసములవిషయమై మీరు విచారించుచున్నారుగదా పూర్వపు శిల్పకారుల చిత్రఫలకములఁ దిల

కింపురుషు. వారు మైసూరురాజని యొకబొమ్మయుద్ధము నమ్ముచుండిరి. అందు రాజునకు బుగ్గమీసములు, గరిమీసములను బెట్టుచుండిరి. అదియే యాదర్శముగాఁగొని పగటిభాగవతులు రాజువేషము వేయునపుడెల్ల పెద్దమీసములను బెట్టుచువచ్చిరి. కాలము మారినది. రాజా రవివర్మ చిత్రకారకుఁడై వెలసి యాయాధర్మమును దగ్గించి వర్తమానకాలమందలి పురుషులను జూచి యట్టియాకృతులనే లిఖింపమొదలుపెట్టెను. ఇందలిలోపమేమనఁగా దైవములని ఋషులని పేరులుపెట్టి వారినిఁగూడ మానుషతుల్యులుగా నొనర్చెను. ఇవి యింకను బ్రాకృతులకు నచ్చలేదు. ప్రాకృతులు చిత్రములును దైవతములుగా భావించుచుండిరి. మనుష్యాతీత గుణోపాధిగాని వారిదృష్టి సరికట్టదు. రవివర్మగూడ మీసములను జాలవరకు దిద్ది వర్తమానకాలపు చరిత్రను దన పటములయందు లిఖించిపోయినాఁడు. అది యొకయుపకారము'' విమర్శపూర్వకమగు లోకజ్ఞుని మహావాక్యము లలితను సంతోషపెట్టెను. లోకమునందలి ప్రతివిషయము యింత చరిత్రగలదా యని లలిత తలంచెను.

నాయఁడుగారనుచున్నారు. 'నేనీ విషయమునుగూర్చి యిదివరకెన్నఁడాలోచింపలేదు. దీనికేమిగాని మీరందఱు నాకొక విషయములో గొప్పసహాయము చేయవలయును' అనుచుఁ దోలుపెట్టె తెఱచి కొన్ని కరపత్రములను గైకొని యచటివారికిఁ బంచిపెట్టుట కారంభించెను.

వాగ్ధీరుఁడాపత్రములను బరిశీలనతోఁ జదివి 'నాయఁడుగారు మిక్కిలి మంచిపని ప్రారంభించినారు. నోరులేని జంతువులను బోషించుట దయాలేశముగల ప్రతిమానవునకు విధాయకకృత్యము.

వసంతమాపత్రమును జదివి 'గోసంరక్షణమేగాక సర్వజంతు సంరక్షణమును బరమ ధర్మమే. అందును నాయఁడుగారీపనికిఁ బూనుకొనుట భావిశుభమును దెలియఁజేయుచున్నది.

శ్రీమంతుఁడనుచున్నాఁడు. 'కేవల జంతుహింసా నివారణ సంఘమువలనఁ బ్రయోజనము లేదు. ఈసంఘములు హిందూదేశపు పద్ధతులతో నిర్వహింపఁబడుటలేదు. మాంసభక్షణము నిషేధింపఁ బడిననేగాని జంతుహింస రూపుమాయదు. దానినటుంచి హింసయాఁపుట తలక్రిందుగానుంచి కాళ్ళపై కత్తి కొండనెక్కుట వంటిది'.

నాయఁడుగారా మాటలను విని 'అయ్యా, మాంసమును దినుటకును, జంతుహింస నివారించుటకును సంబంధము లేదు. ఈసంఘములోఁ జాలమంది గొప్పవారు కలరు'

వసంతమనుచున్నాఁడు. 'ఔను. ఇటీవల నీసంఘము వెలసినది. దీనియుత్పత్తిస్థానము యూరోపు. అచటి యాదర్శములతో నిచట స్థాపింపఁబడినది. మధుపాన నిషేధసంఘములు నిట్లే స్థాపింపఁబడియున్నవి. ఇందు మాబోఁటిబ్రాహ్మణులు చేరిన కష్టమేమున్నది. బ్రాహ్మణులు, వైశ్యులు మధుపాననిషేధ సంఘమునఁజేరిరన్న వారికేమి నష్టముగలదు. జంతుహింసా నివారణసంఘమునఁజేరుటయు నట్టిదే. నాయఁడుగారూ! నేనీవిషయమై కొంతవరకుఁ జదివియున్నాను. మాంసాహారమును వర్జించినఁగాని జంతుహింసపోదు. మధుపానమును దాని వెన్నంటియే యుండును.

నాయఁడుగారీపల్కులను విని 'అయ్యా, మీమాటలు వింతగా నున్నవి. మాంసాహారమును దిననివానికి దయలేదనియే చెప్పుచున్నారు. ఇది చాల పొరపాటు, సముద్రతీరస్థులందలి చేప

లు మున్నగు వానినిఁ దినుటయు, నడవిలోనివారు జంతుమాంసమును దినుటయు, సహజకృత్యములు.

మాంసాహారము పూర్వకాలమున బ్రాహ్మణులు పితృశ్రాద్ధములయందు సైతము వాడుకొన్నట్లు శాస్త్రములుద్ఘోషించుచున్నవి.

ఈపల్కులను విని వాగ్ధీరుఁడు చెప్పుచున్నాఁడు. 'మనుజుఁడు పశుప్రాయుఁడుగానున్నప్పుడు మీరుచెప్పినట్లు లేదిదొఱికిన నదియే తినుచుండెను. పచ్చిమాంసము, పచ్చిచేపలనుదినెను. పిమ్మట కొంతకాలమునకు వంట యేర్పడెను. కాని నాగరకత క్రమముగా హెచ్చినకొలఁది యార్థిక సూత్రముల ననుసరించి దేశక్షేమము నారసి జీవహింసయందు విముఖులై శాకాహారమును స్వీకరించిరి. బ్రాహ్మణేతరులీ పరిణామమును స్వీకరింపక పూర్వాచార పరాయణులుగానే నిలిచిపోయిరి. ఇంతకును విద్యావ్యాప్తి వలనగాని యుత్తేజము గలుఁగదు.

నాయఁడుగారీ మాటలనువిని సాలోచనుఁడై యిట్లనుచున్నాఁడు. బైబిలులోఁగూడ మాంసాహారము నిషేధింపఁబడలేదు. మాంసాహారమే తగనిదైనచో మనుజున కిప్పుడున్నట్టి కోరలు, పలువరుస యుండకపోవును. జీర్ణమే కాకపోవును'.

లోకజ్ఞుఁడు గడియారముఁజూచి జేబులోఁబెట్టుకొని యిట్లనుచున్నాఁడు. 'మీరుచేయు సంభాషణము చాలప్రశస్తముగానున్నది. నేనీవిషయమై కొంతకాలమునుండి యోజించుచున్నాను. మనకిప్పుడు పశ్చిమఖండమందుండి ధ్వనించినఁగాని యేవిషయమందును నమ్మకములేదు. పశ్చిమ ఖండవాసులే యాహారవిషయమై పరిశోధనలనుసల్పి సిద్ధాంతములను దేల్చియున్నారు. ఆసిద్ధాంతములు శాకాహార ప్రశస్తతనే వెల్లడించుచున్నవి. మీ

శోషికకలదేని క్లుప్తముగాఁజెప్పెదను. శ్రీమంతుఁడు 'అయ్యా, మీరుచెప్పినదంతయు విధివాక్యమువలె శిరసావహింపఁదగియుండు ననుటకు సందియములేదు. సావధానులము, సెలవిండు'.

లోకజ్ఞుఁడీయుత్సాహ పూరిత వాక్యములకుఁ బ్రీతుఁడై చెప్పుచున్నాఁడు. 'మానుషశరీరాకృతి పశువులకంటె భిన్నముగానున్నది. కోఁతియనేకవిధముల మనుజునిఁబోలియున్నది. వానరము శాకాహారమునే భుజించును. మాంసాహారమున కలవాటుచేసితిమేని జబ్బుపడి నీరసించును. మనుజునికోరలు జంతువుల కోరలవంటివి గావు. మానుషశరీర పోషణమునకు వలయు సమస్తపదార్థములు శాకాహారమునందుఁగలవు. శాకాహారములు సులభముగా జీర్ణమును గలిగించి శరీర మనారోగ్యముగా నుంచును. మాంసాశనమునపేక్షించు పశువుల జీర్ణకోశము, కార్జము మిక్కిలి పెద్దవిగానుండును. మనుజుని జీర్ణకోశము మిక్కిలి చిన్నది. మనుజుని ప్రేవులు చాలపొడవు. ఈవ్యత్యయమునుబట్టి తప్పక మనుజుఁడు శాకాహారము నపేక్షించునని చెప్పవచ్చును.

శ్రీమంతుఁడనుచున్నాఁడు. 'తమరుచెప్పిన కారణములు మిక్కిలి చక్కగానున్నవి. మేము చదివిన శాస్త్రములనుబట్టి చూచినను శాకాహారమువలన లభింపఁదగనిదేదియు మాంసాహారమువలన లభింపఁజాలదు. పైఁగా మాంసాహారములో మధుపదార్థమును గండయు పిష్టపదార్థమును లేవు. వలయుదానికంటె నెక్కువగా నభివృద్ధిచేయు మాంసపదార్థమున్నది. పప్పు, బఠాణీలు, పండ్లు, చిక్కుళ్ళు, దుంపలు, మున్నగు శాకపదార్థములలో నేయేదేశమందలి మనుజుల కేయదికావలయునో యట్టి దానినే గైకొనఁదగిన వీలుకలదు. శాకపదార్థములలోఁ గొన్ని

యెక్కువగాఁ గండను వృద్ధిచేయఁ గలవిగలవు. శర్కర, నేయి, పిండి మున్నగునవి వేఁడినిఁగలుగఁజేయును.

లోకజ్ఞుఁడు శ్రీమంతుని శాస్త్రజ్ఞానమునకు సంతసించుచు నిట్లుచెప్పుచున్నాఁడు. "మాంసము మలినరహితముగా నుండఁజాలదు. మాంసము జీవపదార్థ మగుటవలన నిరంతరము కొన్ని రక్తగోళములు చచ్చుచు బుట్టుచుండును. చచ్చిపోయిన రక్తగోళములు కుళ్ళి యుండును. అట్టివన్నియు గలిసిన మాంసమెంతయు నసహ్యమైయుండును. జంతుప్రాణము పోయినపిమ్మటఁగూడ కొంతకాలము రక్తగోళములు పగులుచుఁ బుట్టుచునే యుండును. అదిగాక మాంసమునకై వధింపఁబడు మృగములలోఁ జాలభాగము రోగపీడితములై యుండును.

జంతువు లడవిలో యథేచ్ఛావిహారము గలవియై సంచరించునప్పుడు తమకువలసిన యాహారమునేదిని యారోగ్యవంతములుగా నుండును.

ఇంటఁబెంచుట కారంభించితిమేని వానికి మనకుఁదోఁచిన యాహారమునుబెట్టి మాయబలువు బలిపించుటచేతను, మఱికొన్ని యితరకారణములచేతను, రోగములు జనించును. ఆరోగ్యములేమి మనుజులకును వ్యాపించును. శాకాహారుల కట్టి యిబ్బంది లేదు. మాంసాహారు లనేకులు దగ్గు, క్షయ, అజీర్ణము, మలబద్ధము, అపస్మారము, పక్షవాతము మున్నగువ్యాధులు మాంసాహారము త్యజించుటచేతఁ దగ్గిపోయినవని ఘంటాపథముగాఁ జెప్పుచున్నారు.

అంతేగాక గాయములు దగిలినప్పుడును, వ్రణములు మున్నగునవి కోయించుకొనినప్పుడును, మాంసాహారమును ద్యజించి శాకాహారమును భుజించినపక్షమున శీఘ్రముగా మానుపట్టును.

మాంసాహారుల పుండ్లు, వ్రణములు మున్నగునవిగూడ నాయాహారమును మాన్పుటచేఁ దగ్గిపోవును.

మఱియొక సంగతిగూడ గలదు. మాంసాహారులకే మధుపానకాంక్ష యెక్కువ. మాంసాశనమును దినినకొలఁది యాకాంక్ష పెఱుగును. త్రాగుఁబోతుతనమును దగ్గించుటకు మాంసాహారమును మానవలెనని బుద్ధిమంతులు జెప్పుచున్నారు.

పైఁగా మాంసాహారులగు పశ్చిమఖండవాసులకు బైబిలు ప్రమాణగ్రంథము. ఆగ్రంథములో సృష్టిప్రకరణమందు భగవంతుఁడు మనుజునిలోఁ బ్రపంచముఖమున విత్తనములను వహించు వృక్షములను జూపుఁడు. ప్రతివృక్షమును గింజలుగలపండ్లను గాయును. ఆపండ్లే కాయలే నీకుఁ దగిన యాహారమని చూపి చెప్పెను. అప్పటినుండి మనుష్యతత్త్వము మారలేదు. కాఁబట్టి యప్పుడు భగవంతునివలన నుత్తమమని తలంపఁబడిన పదార్థమిప్పటికిని యట్లే తలంపఁబడవలసియున్నది.

అహింసనుగూర్చి చెప్పు సందర్భమున రోమన్సులోఁ గత్తులు నాగళ్ళుగా మార్పఁబడుననియు నీటెలు గడ్డిగోయు పారలుగాఁ జేయఁబడుననియు మనుజుఁడు యుద్ధమును నేర్వఁడనియు జెప్పఁబడియున్నది. మైకాలో నిట్లున్నది వినుఁడు.

ఘాతుకమృగములుగూడ తమఘాతుకత్వమును మాంసాశనాపేక్షను విడిచిపెట్టును. సింహము గడ్డిదినును. సింహము మేకతోఁ జెలిమిఁజేయును. ప్రకృతియంతయు సహజవైరముడిగి మైత్రితోనుండురు. పశువులే యిట్లుండవలసినయెడ మనుజుఁడు మాంసముదినుచు నందులకై పశువధ మొనరింపవచ్చునా? ఇది భగవదుద్దేశమునకుఁ బ్రతిరోధముగాదా?

ఇంకొకమాట, శాకాహారము కామమును ప్రేరేపింపదు. పవిత్రజీవనమునకును భగవద్ధ్యానమునకును శరీరమును పాత్రముగా నుంచును. శరీరారోగ్యమునేగాక శాకాహారము మానసారోగ్యమునుగూడ గలిగించి బ్రహ్మచర్యము నభివృద్ధిపఱచును. ఆత్మగృహ మెంతపరిశుద్ధముగానున్న నాత్మ యంతపరిశుద్ధముగా నుండును.

మనుజునకుఁ జెమ్మటపుట్టును. శాకాహారమును దిను జంతువులకు నట్లే స్వేదము పుట్టుచుండును. మాంసాహారము దిను జంతువులకుఁ జెమట గలుగదు. శాకాహారముదిను మనుష్యులు నమలునట్లే యట్టి జంతువులును నమలి మ్రింగును. మాంసాహారమునుదిను జంతువుల కట్లు నమలుటకుఁ దగిన పలువరుసలేదు. మనుజుఁడు నీరుత్రాగును. శాకాహారమును దిను జంతువులు నట్లు త్రాఁగఁగలవు. కాని మాంసాశనము నపేక్షించు జంతువులు నాలుకతోఁ గతుకునుగాని త్రావఁజాలవు. ఈకారణమువలన మనుజునకును జంతువునకును జాల భేదముగలదని తెలిసికోవలయును.

జంత్వాహారము నపేక్షించు జంతువులకు భగవంతుఁడు రాత్రులయందాహారమును వెదకుకొనుటకు మెలకువనిచ్చి మనుజులకాసమయమున నిద్రయిచ్చెను. మాంసమును దిను జంతువులు ఘోరములై, భయంకరములై, దుర్మార్గముగానుండును. శాకాహారులు శాంతులై, సన్మార్గులై సౌమ్యాకారులై యున్నారు. ఇంటఁ బెంచఁబడు కుక్క, పిల్లి మున్నగు జంతువులు శాకాహారమును దినుటచేత సాధువులై మచ్చికగలవిగానుండును. సాధువులుగానుండవలసిన మేక, గొఱ్ఱె మున్నగునవి మాంసాహారముపైఁ బెరిగినచో క్రూరజంతువు లగుచున్నవి.

దయాస్వభావులగు స్త్రీపురుషులకుఁ గ్రూరముగా "బే" యని యఱచుచుండగా మేకలను, గొడ్లను, ఆవులను, గొంతుల నుకోసి వానిమాంసమును రక్తమునుండి వేరుచేయుట మిక్కిలి వ్యగ్రతగా నుండును. ఒకప్పుడు కన్నులు తిరిగి మూర్ఛాగతులై పడిపోవుటయుఁగలదు. కోళ్ళు, పావురములు మున్నగు పక్షులను వధించుటయుఁ జాల జాలికరము. పక్షిసంతతి నశించినయెడల పదిదినములలోఁ గొండలవలెఁ గ్రిమికీటకాదులు పెరిగి జనసౌఖ్యమును, లోకవ్యవహారము నాటంకపఱచును. పక్షులే లేనిచో నొక్కనిమిషతలనే యూపఁజాలము. కాఁబట్టి లోకోద్ధరణమునకై నిర్మింపఁబడిన జంతువులను వధించుట నార్థిక నీతిసూత్రములకుఁ గూడ వ్యతిరేకమే.

మానవసంఘములోఁ గొందఱను బ్రత్యేకము జంతువధకై యేర్పఱచియుంచి వారి దయాశీలతను క్షీణీభూతమొనర్చుట పాడిగాదు. వ్యాధులే లేక యెవరికిఁ గావలసివచ్చిన వారెల్ల నప్పుడప్పుడొక జంతువును స్వయముగా వధించుకొనవలసివచ్చినచో నాపనిఁ జేయఁజాలక యనేకులు మాంసాహారమునే మానుకొందురు. పల్లెటూళ్లవారీ కారణమువలననే పట్టణవాసులవలె నిరంతరము మాంసమునే భక్షింపక, శాకాహారములనే భుజించుచుందురు.

ఇంకొకటి రెండు సంగతులు జ్ఞప్తికి వచ్చుచున్నవి. మనకున్న భూమిలో ధాన్యములు, తోటలు, కూరగాయలకై సాగు చేసినపక్షమున నందఱికి జీవనాధారము గలుగును. ఆభూమియే పశువులు జంతువులకై విడిచినయెడలఁ బైనిఁ జెప్పఁబడిన వారికి జీవనాధారము గలుగదు. ఉన్న భూమిలో మూఁడవవంతులో ధాన్యములు, ఇంకొకమూఁడవవంతులో బంగాళాదుంప, కంద, టర్నిప్పు, పెండలము, చేమ, మున్నగు దుంపపదార్థ

ములు, తక్కినమూఁడవవంతులోఁ బశువులు, గొఱ్ఱెలు, మేకలుఁ గోళ్ళు, మొదలగునవి, యుంచినచో నిప్పటుండు జనముకంటె చాలరెట్లజనము నితరదేశములనుండి యేపదార్థము నపేక్షింపక యే పోషింపవచ్చును. జంతుహింస నివారణమగును. జంతుహింస నిప్పటివలెనుంచి బౌద్ధమతమును గొనియాడుచుండుటవలన మనుజుఁడు కృత్రిముఁడగునుగాని న్యాయవంతుఁడుగాఁడు. ఇఁకనొకటి రెండుమాటలు:—

మాంసాహారమును మానినపక్షమందు వేటతగ్గును. వేటతగ్గినయెడల నందులకై వినియోగింపఁబడుచున్న భూములు సేవ్యమునకుఁగాని వినియోగింపఁ బడవచ్చును.

మాంసమునందు సగముకంటె నెక్కువగా దాదాపు మూఁడువంతులు నీరుగలదు. ఆనీరుపోఁగా నిఁక మిగిలియుండు నది యొకవంతు మాంసపదార్థమే. కందు, పెసలు, గోధుములు, మున్నగు కాయధాన్యములలో నూటికి 14 వ వంతునీరు, తక్కిన 86 వంతులు పుష్టినిచ్చు పదార్థముగలదు. కాఁబట్టి శాకపదార్థములు కాయపదార్థములతోఁ గూడిన యాహారము మాంసపదార్థాహారముకంటె చాఁచౌక. తినుబండారపు పదార్థములు ప్రియమైన యీదినములలో సంసారమును బొదుపుగా వాడుకొనుటయుఁ జాలముఖ్యము. ఎక్కువద్రవ్యము వ్యయపెట్టి యేమో బలముగలదని నీరుకొనుట వెఱ్ఱితనము.

పిల్లలు శాకాహారమునాప్యాయనముగాఁ దినెదరు. వారి శరీరము నాయాహారమువలన మిగుల శీఘ్రముగా నభివృద్ధిచెందును. ఇంటిలోనివారు బలవంతముగా నలవాటు చేయనిపక్షమున పిల్లలు మాంసాహారము నపేక్షింపరు. ఒకచెట్టునఁ బండిన పండును జూపఁగా నదికావలెనని బాలుఁడడుగును. మాంసపు

ముద్దను జూపఁగా నదికావలయునని యడుగఁడు. బ్రతికియుండు జంతువులను బిల్లలు చూచుచుండఁగాఁ గోసి యామాంసమును వారిచేతఁ దినిపించుట కలవాటు చేసినపిమ్మట నాపిల్లలు జంతువులయందుఁ గనికరము చూపవలయుననియు, హింసతప్పనియు జెప్పుటకు మనతరముగాదు.

కాయగసవుల మెసవు గుఱ్ఱము, ఎద్దు, ఏనుగు, గాడిదె, ఒంటె మున్నగు జంతువులయందుగల ఓపిక, సహనము, తెలివి, పనిచేయుటయందలి యభిలాషము, మాంసాశనముగల ఘాతుక మృగములందు లేదు. శాకాహారమునుదిను పెద్దకోఁతి యాఫ్రికాదేశపు సింహమునకంటెఁ జాకచక్యముతో మెలఁగుచుండును.

శాకభక్షకులు మాంసభక్షకులకంటె బరువుగల శరీరము గలవారై, గట్టిపడిన కండగలిగి, ఓపికగలిగి, మిశ్రాహారము గలవారికంటె నెక్కువబలము నపేక్షించు పనులను జులకనగాఁ జేయఁగలిగియున్నారు.

చరిత్రములను దిలకింపుఁడు. శాకాహారముల దినుస్పార్ట నుదేశస్థులు కాయకష్టమున, శరీరపాటవమున, నుత్సాహశక్తిలో నెవ్వరికినిఁ దీసిపోకుండుటయేగాక, మిక్కిలి బలముగలిగి యున్నారు.

యవనదేశస్థులు యుద్ధకాలమున శాకాహారము నుపయోగించినన్నాళ్ళు విజయులగుచువచ్చిరి. విలువిద్యయందేమి, ఆయుద్ధపరిశ్రమమందేమి, సాముగరిడీలయందేమి యవనదేశస్థులు శాకాహారము నుపయోగించుటవలన నద్వితీయులై యజేయులై మెలఁగుచుండిరి. కాని మాంసాహారమును దిన మొదలు పెట్టినప్పటినుండియు వారిపని క్షీణింప మొదలు పెట్టెను. దీర్ఘజీవితము నపేక్షించువారు మాంసాహారము నవలంబింపఁజాలను. ప్రతిజంతు

వును గోయునప్పుడు ప్రతిజ్ఞోడిపెట్ట నులువునప్పుడు ఆకాశమున నమితోత్సాహముతో స్వైరవిహార మొనర్చు ప్రతిపక్షినిఁ గొట్టునప్పుడు, అంబా యని యడలు ప్రతియావును కోయునప్పుడు, అమ్మా యని యఱచు ప్రతిమేకను నరకునప్పుడు మానవునికి మనస్సు చివుక్కుమనకుండదు.

తోడిజంతువుల దుస్థితికి జాలిపడుట మానవస్వభావము. జాలిమాఁపుట కెవ్వని తరమగును. బలవంతమున నట్టిసహజానుతాపమును మాఁపుటకుఁ బ్రయత్నపడితిమా క్రమముగా నరహత్యకును వెనుదీయనంతటి మార్పుగలుగును.

జంతువులను బజారులోఁ జెటికెలోఁ దెగఁగోయుచున్నామనఁగా నర్థమేమి? జంతుప్రాణము మనకు గడ్డిపరకవలె నున్నదని భావము. మనపైఁ దిరుగఁబడనేరక సాధువులై జీవనముచేయు మేకలను గోవులను వధించుచున్నామనఁగా మనపౌరుషమంతటి నీచస్థితికి వచ్చినదని భావము. ప్రతిమనుజునకును సాత్త్వికము, రాజసము, తామసము నను మూఁడు ప్రకృతులుగలవు. అందుత్తమమైన సాత్త్వికమును నిర్వహించుకొనుటకే రాజస, తామసముల నుపయోగించుకొనవలయును గాని మఱియొక క్రూరకృత్యమునకు వినియోగింపరాదు.

పిల్లి తన్నితరులు కొట్టవచ్చినప్పుడే యాత్మసంరక్షణార్థమై తనగోళ్ళ నుపయోగించుచున్నది. ఎద్దు తన్నుఁ గొట్టవచ్చినప్పుడే కొమ్ముల నుపయోగించుచున్నది. ఏనుఁగు సైతము తన కపకారముచేసినప్పుడే తొండము నెత్తుచున్నది. మానవుఁడు పాపభీతిలవలేశములేక, మాటిమాటికి పైకివచ్చి దయాస్వభావమును బుట్టలోఁబెట్టి తనజీవితమునకు ముఖ్యావశ్యకమైనవేగాక జంతువులను దిరుగఁబడనిదే యెనుకలాడనిదే, తనదారికడ్డుతగల

నిదే వధించుచున్నాఁడు. మానవునిబుద్ధి కరచరణాద్యవయవములు, తన్ను శత్రువునుండి రక్షించుకొనుటకై యుపయోగింపవలయునుగాని నిరపరాధులపై నుపయోగింపరాదు. కలదుగదా కత్తియని కాలుచేతులు దెగఁగోసికొనెదమా, తటాకముండుట యందలినీరు త్రాగుటకుఁగాని, అందుపడి మృతిజెందుటకా, నల్లమందుపయోగించుట నీరసము నాఁపుటకుఁగాని యధికముగాఁదిని మరణించుటకా! దైవము జంతువులకుఁ బ్రసాదింపక, మనకే ప్రసాదించిన జ్ఞానము, జంతువులను హింసించి వధించుటకా! ఇది చాల పొరపాటు.

అహింసను బ్రబోధించిన బౌద్ధుఁడు, పితగోరసు, న్యూటను, వాల్టేరు, పోపు మున్నగువారు జంతువులను వధించి యా మాంసమునుదిని కుక్షి నింపుకొనలేదు. అందువలన వారిజీవనమునకుఁగాని జ్ఞానసంపత్తికిఁగాని యేకొఱంత గలుగలేదు.

అన్నిటిమాట యటుంచుఁడు మాంసములేక జీవింపఁగలిగియుండునపుడు జంతువులను వధించి మాంసమును దినుట యార్థికసూత్రములప్రకారము చూచినను గూడ ననావశ్యకమనిగదా యేర్పడుచున్నది. అనావశ్యకమగు కార్యముచేసి జీవహింసజేయుట మిక్కిలి తెలివితక్కువ యని చెప్పనప్పటికి రయిలుబండి యాఁగిపోయెను.

పదునాలుగవ ప్రకరణము.

నాయఁడుగారు మాంసాహారమును త్యజించెదనని చెప్పి యందఱియొద్ద సెలవుఁ గైకొని పోవుటకై బండితలుపుఁ దెఱువఁగనే ఫెల్టుటోపీ పెట్టుకొని చేతిలోఁ గొన్ని పుస్తకములు నచ్చుకాగితములు పెట్టుకొనిన యొకసుందరాకారుఁడు బండిలోనికెక్కెను. మాబండిలోనివారందఱు నాయఁడుగారిని పంపించుసందడిలోనుండి క్రొత్తగా వచ్చినవారినిఁ దిన్నఁగాఁ జూడలేదు. బండిచేరుటకు నిర్ణీతకాలముకంటె నెక్కువగుటచేత నాఁకఁ దగినంతకాలమైన బండియాఁగక బయలుదేరెను.

నూతనసుందరాకారుఁడందఱకును బ్రకటనపత్త్రికలను బంచిపెట్టి యొకచోటఁ గూర్చుండి యిట్లు చెప్ప మొదలుపెట్టెను. "అయ్యా! మాగ్రంథమండలి యన్నిఁటివంటిదిగాదు. ఇదిగో! లలితామనోహరమను నవల. ఇదిమామండలి ప్రథమాంకురము. ఈగ్రంథమొక స్త్రీరత్నముచే రచింపఁబడినది. మామండలివారు స్త్రీలురచించిన గ్రంథములనుమాత్రమే ముద్రించెదరు. ఇంతవరకు మనభారతఖండమున స్త్రీలు గ్రంథములువ్రాసి తమభావములను వ్యక్తీకరించుట కవకాశము గలుగలేదు. మేమిప్పుడు ప్రచురించిన గ్రంథమునకు వేయిరూపాయిలు బహుమానము పంపఁగా నాకవయిత్రి బహుమానమునకు సంతసించుచు నాద్రవ్యమును మండలికై యుపయోగించుమని తిరిగి పంపివేసెను.

మండలివారీయపూర్వ మహిళామణిచూపిన యుదారభావమునకు సంతసించుచు నామెవ్రాసిన గ్రంథమెక్కువగా వ్యాపించుటకై మూల్యమును దగ్గించిరి. ఈనవలనుగుఱించి నేబట్టువ

లెఁ బొగడుచున్నాననుకొనకుఁడు. ఇదియొకభాషలోని నవలకు భాషాంతరీకరణముగాదు. స్వకపోలకల్పితము. ఆంధ్రులు భాషాంతరీకరణమునకుగాని స్వకపోలకల్పనా చతురులుగారనునింద యీనవలవలనఁదీరినది. ఇందలియితివృత్తము స్వచ్ఛందవివాహము స్త్రీపురుషుల సహజప్రేమ యెట్లుండవలయునో సూచింపఁబడినది. కథ తలతిరుగుడుదారులలోనుండి యీడ్వఁబడలేదు. వర్ణనమునిమిత్తము కథ కల్పింపఁబడలేదు. దారిలోనడచునప్పుడజ్ఞులదృష్టి గోచరములగు విషయములు విశదీకరింపఁబడకపోలేదు. ప్రకరణములు బలవంతముగాఁ బెంపఁబడలేదు. అసహజముగాఁ ద్రుంపఁబడలేదు. సంఘోన్నతి కుపచరింపని యెత్తిపొడుపులుగాని యవిమర్శన పూర్వకమైన సిద్ధాంతములుగాని చొప్పింపఁబడలేదు. స్త్రీలయెదుట పురుషులు, పురుషులయెదుట స్త్రీలు చదువఁదగినట్టుగానున్నది.

ఈనవలతోఁ గ్రొత్తశకము ప్రారంభము గావచ్చును. వేదాంతముతో మతాదర్శములు మారినట్లీనవలతో నవలరచన మారవచ్చును. వేయిమాటలేల యిదిగో నవల" యని పదిగ్రంథములు తీసి యందఱికిచ్చెను. ఒకవేళ దీనివెల యిప్పుడిచ్చుటకు మీకు వీలు కాదేని యందుజెప్పఁబడిన తావునకుఁ బంపుఁడు అని తానున్న కానుదాఁటి నేనున్న కానులోనికి వచ్చెను. నన్నుఁ జూచెను. తలవంచుకొని ముసిముసినగవులు నవ్వుచున్న లలితవంకఁ గనురెప్పవేయక చూచెను. లలితకొక పుస్తకమిచ్చెను. లలిత "మఱియొకరికియ్యండి ఇది నేనెఱుఁగుదునని"యెను. ఆమాటవిని మఱల నామెవంకఁ జూడసాగెను. లోకజ్ఞుఁడొక గ్రంథమును గైకొని దానివెల యప్పుడేయిచ్చి యాగ్రంథమును యాత్రార్థినికిచ్చెను. ఎదురుగానున్న నాకు నూతనుఁడు గ్రంథమిచ్చెను. నేన

యిదురూపాయిలనోటిచ్చి మీకడనున్న చిల్లరనీయవచ్చును లేదా
యిదిగో యీచీటిలోని వాసస్థానమునకుఁ బంపవచ్చును. అని
చెప్పితిని. అతఁడు వెంటనే నాకు రశీదు వ్రాసియిచ్చి మఱల లలి
తవంకఁ దేరి పాఱఁజూచి వెనుకకుఁబోయెను. అందఱు గ్రంథము
నువిప్పి చూచుచుండిరి. లలితాప్రతిబింబమును జూచి వసంతము
నుచున్నాఁడు. "లేతవయస్సు, కాటుకకన్నులు, క్రేఁగంటిచూ
పులో నొయ్యారము, కుదురైనయంగములు, తీరైన పలువరుస,
వివేకనిధి. శ్రీమంతుఁడా, పలుకవేమి"

శ్రీమంతునిదృష్టి వసంతునియందులేదు. అతని శ్రవణము
లీధ్వనిని వినుటలేదు. అతఁడే యిక్కడలేఁడనిన వేదాంతమత
మున సహజోక్తి. అతఁడు దిగ్భ్రమఁజెందినాఁడని కాని నిశ్చేష్టి
తుఁడైనాఁడనికాని కవులు వర్ణింపఁగలరు. కవిశిల్పకుఁడైన నా
తనియాకారమును మలఁచినట్లు యమకముగాఁ జెప్పును. కవి
యాలంకారికుఁడయిన పక్షమునఁ దనభ్రమకు నగలుపెట్టును. ఆత
నిస్థితివంటివి మరికొన్ని స్థితులను సాదృశ్యముగాఁ దెచ్చిచూ
పును. కవిమార్దవియాయెనా రసమందుఁ దనకుఁగల తాత్పర్యము
చేత వినువారలకు రుచులూరునట్లు చెప్పును. రాచికుఁడాయెనా
మాధుర్యప్రాసాద భావానుప్రాణితమగు మాటలతోఁ జెప్పును.
కేవలవాచికుఁడైన పక్షమునఁ దనయానందమును బదగుంభనల
చేఁత దెలియపఱచును. ఆర్థికుఁడాయెనేని చతురవచనరచనలచేతఁ
దాదలఁచినయర్థమును సంగ్రహించిచెప్పును. కవి వివేకియైనపక్ష
మున గుణదోషములను విభజించి కలరూపు తెలియఁబఱచును.
కాని కవులకడగల శబ్దములు శ్రీమంతునిస్థితినిఁ దెలియఁజేయసమ
ర్థములుగావు. అప్పటి యాతనిస్థితి వర్ణనకందని యయోమయావ
స్థలోనుండెను.

ఈతఁడిట్టిస్థితి కెట్లువచ్చెను? క్రొత్తమనుజుఁడు రావే
గమే యాతని సంభాషణములోనికి దింపు చాకచక్యమేమాయె
ను. నూతనవిషయముల దూకించు నుత్సాహశక్తి యేమాయె
ను. గ్రంథముల మూల్యమును దరువాతనియ్యవచ్చునని యిచ్చె
డి పుస్తకక్రయ వ్యాపారలక్షణమును గూర్చి మహోపన్యాసము
చేసియుండవలసినది. గ్రంథమండలములనుగూర్చి పూర్వపక్ష
సిద్ధాంతములు చేయవలసినది. అదియుత్తమమైన నవలయో
కాదో ఖచితముగాఁ జెప్పవలసినది. వేయిరూపాయిల బహుమా
నము ప్రచురణకర్తల టక్కటొంకు మాటయో యథార్థమో
విమర్శింపవలసినది. ఆనవల స్వకపోలకల్పితమగునో కాదో విచా
రింపవలసినది. ఏమియునుచేయఁడు. పలుకఁడు. వసంతము లలి
తనుగూర్చి వర్ణించెను. వినెనో లేదో తెలియదు. శ్రీమంతునకీ
దృశావస్థ యిదివరకెప్పుడు వచ్చియుండదు. అది మూర్ఛయుం
దమా, నురుగులేదు. శరీరకంపము లేదు. కన్నులు విప్పి, కప్పు
లేక యథాస్థితములుగా నున్నవి. మొగము ముడతపడియున్నది.
చెవులునిక్కియున్నవి. అంతర్ముఖులు ప్రణవోపాసనము చేయు
నప్పు డిట్లుందురని కాఁబోలు వాగ్ధీరుఁడు వసంతముతో ననుచు
న్నాఁడు. వసంతము చిఱునగవు తొలకరింప పెదవిగదపియు గద
పనట్టుల వాగ్ధీరునితో గుసగుసలాడఁ జొచ్చెను. రైలుహూహూరా
వ ప్రమోదతతోఁ బోవుచుండెను. బండిలోనివారు నవలలు జదు
వుచుండిరి. యాత్రార్థిని లలితవంకఁ జూడమొదలుపెట్టెను. సులో
చనములు తుడిచి మఱింత తేరపారఁజూచి వసంతమువంకఁ జూ
చెను. వసంతమాయెను జూడలేదు. వసంతము శ్రీమంతుని రెప్ప
వాల్పకఁ జూచుచుండెను. వాగ్ధీరుఁడొక కటాక్షమును నాపైఁ
బఱపెను. నేనాతనిచూపు నాచూపు కలిపి మెలిపితిని, అతఁడు

జాణ. అదికనిపెట్టెను. అతఁడేదో నాతో మాటలాడవలయునని తలఁచునట్లు కానుపించెను. అది రహస్యమై యుండవలయును. కానియెడల బిగ్గరగా నేల పలుకరింపఁడు. దాటి దరికివచ్చుట మోటుదనము. యేమియాలోచింపుకొనెనో గాని మఱల నావంకఁజూడక యాత్రార్థిని వంకఁజూచెను. ఆమెచూపు లలితయందును వసంతుని యందును చలించుచు ద్వైధీభావమును పొందెను.

లోకజ్ఞుఁడు లలితవంకఁజూచెనో లేదో నేను కనిపెట్టలేదు గాని, శ్రీమంతునివంకఁ జూచి తలపంకించెను. లోకజ్ఞునివంటి వివేకి తలపంకించుట కెంతయో యర్థముండును. ఆతేజస్వి గుంభిత భావములు కనుఁగొనుట దుష్కరము.

వాగ్ధీరుఁడు నవలలోని యొకభాగమునుదీసి యిట్లు చదువమొదలుపెట్టెను, 'లలితచేతిలోనికి డైమండురాజు చిక్కెను. మనోహరుని చేతిలోనికి డైమండురాణి చిక్కెను. లక్ష్మీబాయి, వాణీబాయి చేతులలోఁగూడ మంచి ముక్కలేగలవు. ఆట వేలంపాట. మనోహరుఁడు యెక్కువపాట పాడియున్నాఁడు. ఎటులనైన తనపట్టు నెగ్గించుకోఁ దలఁచియున్నాఁడు. ఇంకను మీకు పట్టులేదని వాణీబాయి కేకవేసెను. ఆ! పట్టులేదా-నాకన్నిముక్కలు తెలియునసెను. లలితమాత్రము తనముక్కలను బొత్తిపెట్టి యొకచోట పెట్టియుంచెను. ఆటయంతయు నొక్కసారియే పారఁజూచికొని యుండుటవలన నామెయందాదోళన మగపడకుండెను. మనోహరుఁడు తనరాజెక్కడ నున్నాఁడోయని వాణీబాయి, లక్ష్మీబాయిల ముక్కలవంక నెగాదిగఁజూచెను. లలితముక్కలను విప్పదు. కన్నులలోఁగాని ముఖవికారములలోఁగాని యేమార్పును గలుగనీయదు. ఔరా జాణయనిన నీమెయేయని

యూతఁడనుకొనినదైనను మాటలధోరణిలోనికిఁ దింపిన నేమైనజాలు తెలియునేమోయని కొంచెమూఁగించి చూచుటకై 'లలితా! నీముక్కలను బొత్తిపెట్టినావేమి-విప్పివుచ్చుకొనినయెడల నేనుకనుగొందుననియానీభ్రమ' యనెను.

వాగ్ధీరుఁడు చదువుచుండఁగా పెద్దగాలివిసరెను. ఆగాలి సుడిగాలివంటిది. చదువుచున్నపుట కలిసిపోయెను. వాగ్ధీరుఁడు గ్రంథమును మూసి గాలిపోయిన పిమ్మటఁ దిరిగి వెనుకటి భాగమును చదువదలఁచెను గాని యది యగపడలేదు. వసంతమనుచున్నాఁడు. "పోనీ! మరియొకచోట చదవండి. గ్రంథము చక్కగానున్నది చేతికెక్కడదొరకిన నేమి? వాగ్ధీరుఁడు చదువుచున్నాఁడు. 'అమ్మా! యిఁక నోరుదెరవవా? ఇదిగో తులసితీర్థము. ఈతీర్థ మొకచుక్క నీగొంతులోఁబోసి మాతృఋణములో సహస్రాంశమైనఁ దీర్చుకోనీయవా? అన్నివందల మైళ్ళనుండి నీకొఱకు వచ్చితిని. నాకొఱకెన్ని కష్టములు పడియుందువు.

ఉండండి. ఏమోయనుచున్నది. మాటగొణుగుపారినది. ఆంజనేయా! సంజీవనినిఁ దెచ్చి మాయమ్మను బ్రతికింపరాదా! అయ్యో ఆమెలేక నేనెవరికొఱకు జీవింపను. నాబాగులనుజూచి సంతోషపడువారింకెవరు. అమ్మా! చేతులార చాకిరియైన చేయించుకొనక పోదువా! నన్నేల యీజబ్బురావేగమే పిలువరైతిరి. నన్ను మాయమ్మప్రక్క పడుకోనియ్యండి. ఆమె పాలు ద్రాగిననాటి యవస్థను దలఁచుకోనియ్యండి. అమ్మా-నీకాళ్ళు పిసకనా; ఏమండీ లక్ష్మయ్యగారూ ఇఁక మాఅమ్మ మాకుదక్కదా అప్పుడే యింతజబ్బండీ!

(ఏడుపాపలేక) మీరు మంచిమందులియ్యలేదండీ, కస్తూరీరసాయన మిచ్చినారా. ఇయ్యండీ డబ్బెందుకండీ (కాసులపేరుదీసి

మాఅమ్మను బ్రతికించండి. ఇదుగో యీకాసులపేరు మీకు ఉందుక్రింద. ఏమయినా ఆశవున్నదా తమ్ముఁడా యిఁక మన అమ్మ బ్రతుకదా! ఇఁక మననెవరురా పిల్చేవారు. ఏమిరా! మీరంతా చూస్తూచూస్తూ యింతజబ్బు పెంచేశారే అమ్మకియ్యా నాకడుపులో ఉడుకుగావుంది. అమ్మో యింతజబ్బనుకోలేదు. నాన్నగారూ! మాఅమ్మనెలావదలిపెట్ట మంటారండీ అయ్యో యిదిగో తులసీతీర్థం (పోయుచున్నది.) తల్లిసగము గుటకవేసి సగముగ్రక్కుచున్నది. అమ్మా (బావురున యేడ్చుచు) నిన్న రాత్రి కేవచ్చిన నేమయినా మాటలాడియుందువు. పాడురైలిం యిరిజనువిరిగి ఆలస్యముగా వచ్చినది. మాఅమ్మవంటి వస్తువ నాకిఁక యెక్కడదొరుకుతుంది. నన్ను చిన్నప్పుడు చిన్నతమ్ముఁడు కొడితే నేనేడుస్తూ చెపితే తమ్ముణ్ణి కొట్టకుండా నన్ను సముదాయించి యిద్దరికి స్నేహం చేసేది. నన్నెప్పుడూ తిట్టేదానవుగావు. అమ్మా అప్పుడే నీకాయుష్యం నిండిందా. (ఏడుచుచున్నది.)

వసంతమీ చదువువిని తనతల్లినిఁ దలఁచుకొని యేడ్చుచున్నాఁడు. యాత్రార్థిని యొక్కతెమేగాక బండిలోనివారందఱు కంటతడిపెట్టిరి. వాగ్ధీరుఁడు కన్నులు తుడుచుకొని అబ్బా యిఁక చదువలేను. ఆమాతృభక్తి ఆసహజప్రేమము అమాయికత్వము యెంతసహజ ధారగా వర్ణించెనో జూడుఁడు.

వసంత మనుచున్నాఁడు. 'మీరు చదువుచుండఁగా ఎన్నఁడో చనిపోయిన మాతల్లి జ్ఞప్తికివచ్చినది. గ్రంథమన్ననిదియే గ్రంథకర్త్రియన్న నీమెయే. ఈమె షేక్స్పియరువలె ననేక గ్రంథములు వ్రాయవలయును. వాగ్ధీరుఁడనుచున్నాఁడు. ఈగ్రంథమే చాలునేమో. ఇంకొక ఘట్టమును దీసిచదివెదను.

లలిత వ్రాయుచున్నది. 'నేనెప్పుడనని మాటలనినట్లు మీరూహించి వ్రాయుటచాల పొరపాటు. మీస్నేహితుని నెప్పుడు నేను జూడలేదు. మాయింటికి మాతండ్రిగారికిఁ దెలియకుండ నెవ్వరురారు. మాయమ్మగారివైపు బంధువులుకూడ మేనరికపు వారగుటచేత మాతండ్రిగారితోఁ జాలచనువుగా నుందురు. మీరు మరియెవరికో వ్రాసిన యుత్తరమొక వేళ నాకుఁబంపదలఁచిన కవరులోఁ బొరపాటునఁ బెట్టియుందురేమో యట్లైకావచ్చును. నన్ను సంబోధించు ధోరణిలోఁగూడ మార్పుగలదు. మీరనేక విషయములకుఁ బ్రత్యుత్తరములు గోరినారు. అందులో ననేకములు నన్నుఁగూర్చినవియై యున్నవి. వానికి సమాధానము నితరులవలన వినఁదగినవి గాని-ఐనను మీకింత యాసక్తి యెందులకు మీపనిని మీరుచూచుకొని రాదా,' వసంత మనుచున్నాఁడు. 'అమ్మా యేమండీ యీకవయిత్రి నేర్పు. ఆలేకరినెట్లు దృణీకరించినదో చూడుఁడు. ఈయుత్తరమందిన పిమ్మట నాతఁడిఁక లేవలేఁడు. వాగ్ధీరుఁడనును. "ఎట్టివజ్రకఠిన వాక్కుల నెంతమృదులముగాఁ దేనెపాకముగాఁ జెప్పినదో చూడుఁడు. సీతాదులిట్టివారు గాననే రావణాదు లేమియుఁ జేయుటలేక నిర్విణ్ణులైనారు.

ఇంకొకఘట్టమును జదివెదను. పడవప్రయాణమఁట.

రామశాస్త్రిలు—బాబూ తమదేగ్రామము.

వేంకట్రావు—మాది ఒంటిమామిడి అగ్రహారం.

రామ—ఆఁ ఆలాగా (పొడుముపీల్చి) తమయింటిపేరో.

వేంక—ఎఱ్ఱమిల్లివారంటారు.

రామ—నరసాపురములోని ఎఱ్ఱమిల్లివారూ మీరూ ఒకటేనా.

వేంక—వారువైదికులు మేము నియోగ్యులము.
రామ—తమ కెందరు సంతానము.
వేంక—యిద్దరాడపిల్లలు యిద్దరుమొగపిల్లలు.
రామ—యిద్దరాడపిల్లలకు వివాహమైందా
వేంక—అయినవి.
రామ—వారినేవ్వూరిచ్చారు. పెద్దమ్మాయిని.
వేంక—మంచాళాగ్రహారం.
రామ—ఆలాఁగా ఆఅగ్రహారంలో నియోగులున్నారా.
వేంక—ఉన్నారండీ.
రామ—వారికేమాత్రం ఆస్థి
వేంక—తిండికిలోపం లేదు.
రామ—పదిపుట్లభూమివుందా ? అల్లుఁడికే ఉద్యోగం.
వేంక—ఏదోఉద్యోగం పోనిస్తురూ.
రామ—చిన్నమ్మాయినో
వేంక—(విసుఁగుకొనుచు) పడవ టావుమీాది కెక్కు-
చున్నాఁడు.
రామ—(జిజ్ఞాసతో) పడవ టావుమీాదికెక్కి ఇక్కడు
చల్లగావుందండి.
వేంక—(విసుఁగుకొనుచు) ఔనులెండి.
రామ—అక్కడ నల్లులబాధచేతనా తమరిలావచ్చారు.
వేంక—ఏదో ఓబాధ పోనిస్తురూ.
రామ—తమచిన్నమ్మాయిని ఏవ్వూళ్ళో యిచ్చారు.
వేంక—గుంటూరులోయిచ్చాం.
రామ—వారికేమాత్రం భూమివుంది.
వేంక—(ఇఁక నితని నాపవలెను.) 800 ఎకరాలుంది.

రామ—(మొగము ముడతవిప్పి) అబ్బా ! ఆవ్వూళ్ళో
ఎవరికీ అంత భూమిలేదే.
వెంక—భూమి ఆవ్వూళ్ళోదిగాదు.
రామ—అయితే కాపురమెందుకున్నారు.
వేంక—మాగ్రహచారంచేత.
రామ—పాపము! ఏమైనాజబ్బా కుర్లరు ఆసుపత్రిలో
వున్నారా.

వేంక—(మండిపడుచు) నీకెందుకయ్యా నన్నిలాపట్టుకు
న్నావు. ఏదో యింత కృష్ణారామా అనుకోరాదూ.

రామ—తమరు గృహస్తులు తమవంటివారిని చూచి
నప్పుడు యోగక్షేమాలు విచారించకపోతే బాగుండదుగదా.

వసంత మనుచున్నాఁడు వేదస్తము బాగుగా వర్ణింపఁబ
డినది. ఏమండి యేపట్టుచదివినను మిక్కిలి యింపుగా నున్నది.
పింగళి సూరనవంటివాఁడు వ్రాయవలసినవలగా నున్నది. ఈ
గ్రంథకర్త్రినిఁ బడసిన పురుషుఁడే ధన్యుఁడు ఆమె గృహకృత్య
మును బొంగరమువలెఁ ద్రిప్పదా, చదువండి మాతమాపాగావు
న్నది. వాగ్ధీరుఁడు చదువుచున్నాఁడు.

వేంక—అవునుగాని మరీ గ్రుచ్చిగ్రుచ్చి అడగడం మీా
కెందులకు. ఏఆసుపత్రిలో వుంటేమీాకెందుకు, అది యేవ్వూళ్ళో
వుంటే మీాకెందుకు, చెప్పండి. మీారు మాపిల్లల నెరుగరు వారి
యోగక్షేమమెందులకు? ఆపైన మీాకు నాఆస్తి యొకరాసెంట్లు
తో కావాలిగదా వాటిసిస్తు వాటికవుళ్ళు వాటిఅంబారం వాటి
విలువ అన్ని కావాలి ఆపైన నాభార్యసంగతి. ఆమెఆకారం ఆమె
యెవరియింటిఆడబడుచో వారిసంగతి పూసగ్రుచ్చినట్లు చెప్పవలె
గదా అంతటితో ఆఁగుతుందా! ఆపైన నాఉద్యోగం, నేను మ

రోజుడోస్త్యాగంలో ప్రవేశించక పోవుటకుండే కారణాలు, మాతండ్రి తాతల బ్రతుకుతెరవు, వారిమాన్యాలు, నామగపిల్లల సంగతి వారి సంబంధాలు, వారిభూములు, వారికట్నాలు కానుకలు ఇవన్నీ మీకెందుకెందులకు చెప్పండి! తమరుపెద్దలు, ఏదోచదువుకొని యుందురు. ఆశాస్త్రమేమైనా చెపితే తెలిసినంతవరకు తెలిసికొని ఆనందించియుందును. నేను మిమ్ము నిట్టిప్రశ్నలు వేయుదలిస్తే లక్షగలవు. శాస్త్రిలగారూ! మీకు పాపముకాయను క్కడిది? అదిమీ రెంతకున్నారు లేక మీ కెవరిచ్చినారు. ఎందుకిచ్చినారు. ఆపాపముచేసిన వాగాకెక్కడిది. మీకీదురభ్యాస మెప్పటినుండి, ఇది శాస్త్రసమ్మతమా, వేదచోదితమా మీకు ఆ స్త్రీయెంత మీభార్య యెవరిపిల్ల, ఆమె వయస్సెంత ఎందరుసంతానము, లేకపోతేకారణము ఉంటే ఎక్కువకు కారణమ్ము తక్కువకు కారణము చనిపోతే కారణము ప్రస్తుతము కడుపుతో ఉన్నదా లేదా, ఉంటే యెప్పుడు ఇప్పుడెన్నో నెల ఈనెలను బట్టి లెక్కవేస్తే శాస్త్రనిషిద్ధదినములలో కడుపెలాగలిగింది. మీకు వేదమువస్తే శాస్త్రమెందుకురాలేదు. శాస్త్రమువస్తే వేదమెందుకురాలేదు. మీరు నవద్వీపమునకుపోతే యెందుకుపోయినారు. పోకపోతే యెందుకుపోలేదు. మీకీప్రయాణమెందుకు. కచ్చేరీలో కోర్టులో పనియైనపక్షమున ఆపనులు మీకెందుకు. మీకుంజీవనమేమి మరొకజీవనమెందులకు చేయరాదు. ఇట్టిప్రశ్నలు వానగురిసినట్లు కురిపించగలను, మీకిందులోకొన్నిటిని చెప్పనప్పుడు చీకాకుగలుగును. కొన్నిటిని చెప్పనప్పుడొతలు భగ్గునమండునంత కోపమువచ్చును. ఇవియన్నియు నడుగదగినవియో ఇవియన్నియు యోగక్షేమములలోనివియే. ఇవియన్నియు నొకటినింబట్టి యొకటితీగెలాగిన పొదగదలునట్లు కదులునవియే.నూత

నవిషయములు' సిద్ధాంతీకరింపంబడవలసినవి పాతదెంగ్రంథకలన్ని యున్నవి ప్రాంతవిషయములు పరామర్శింపఁబడవలసినవి లెక్కలేనన్ని యున్నవి. మీతో నింతమోటుతనముగా జవాబుచెప్పుట నుంచిదిగాదని మిమ్ములనువదలించుకొనుటకై యీస్థలమువిడిచివచ్చినను మీరు మరలవచ్చి మరమేకువతెనన్ను బట్టుకొంటిరి. ఏమి చేయుదు. దైవమేదిక్కు. ఔనుకాని మీకొకసారి గుణపాఠమును చెప్పవలెనని యిట్లు కఠినముగా మాటలాడినందులకు క్షమించుఁడు. ఇకముందెన్నఁడు అధికప్రశ్నలతో విసుగుజెందించకుఁడు ఇది నాప్రార్థన. నేను మరియొకతావునకుఁ బోయెదను మీరు నాదరికి జేరకుఁడు. అట్లు చేరలేకుండుటకు మీకు కుదరదేని నేను మరియొక పడవెక్కిపోయెదను మన్నించుఁడు' మిక్కిలి చక్కఁగానున్నది. 'అసగత్యప్రశంస ఇట్టిది మనవారిలో ననేకులకుఁ గలదు. దీనినొక్కసారి చదివిన నీక నెవ్వరిట్టి ప్రశంసచేయరు అని వసంతమెంతో యుత్సాహముతో ననియెను.

లోకజ్ఞాన విలసితులుగాని నవలచరనకుఁ దొడరకూడదు. గ్రంథపఠనమువలన వివేకము గలుగవలెను. అట్లుకాని నాఁడా గ్రంథపఠనము వృధాకార్యము. గ్రంథకర్త యెంతకష్టపడిరాయునో యెంతకాలము గ్రంథమునిడుచును. ఒక్కగ్రంథకర్త తాటోటుమాటలు నాలుగువ్రాసి లక్షలకొలఁదిగా నుండి కోట్లకొలఁదిగా విస్తరిల్లుజనము నందఱను మోసము చేయవలయునని తలంచుట ప్రమాదము. సారములేని గ్రంథము మొక్కగొడుగువలె మడమ త్రిప్పనప్పటికే మరణించును. తాను జీవించియుండఁగానే తనగ్రంథము మరణమును గాంచుట కవికి మిక్కిలి దుఃఖమును బుట్టించును. లోకమునొక్కతలగాదు. ఔచిత్యము లేని గ్రంథమునొనను వాఁడొకమనుండఁడు. బలవంతమున వలు

గ్గురిచేతఁ బండితాభిప్రాయములు వ్రాయించుకొన్నవవియు నిషు
ష్కపైని యక్షరములవలె నశియించును. లోకమునకు విమర్శనము
సహజప్రకృతి. మనభాషలో ననేకగ్రంథములు పుట్టినవి. అనేక
ములు గిట్టినవి. ఒకసమాజమునకొఱకుగాని, ఒకనికిఁబ్రీతిఁగలిగిం
చుటకుఁగాని వ్రాయఁబడు గ్రంథములు స్థిరకాలముండఁజాలవు.
ఎవఁడు తనగ్రంథమును యీశ్వరసంకల్పముచే దైవవిలాసము
లను జిత్రించుటకై నిర్మించునో యట్టివానిగ్రంథము దైవమువ
లెనే శాశ్వతమై నిలుచును. ఈతత్త్వము నీగ్రంథకర్త్రి యెఱిఁగి
యుండునట్లు తోఁచుచున్నది. రైలు పోవుచున్నది. బండి నిశ్శ
బ్దముగా నున్నది. మఱియొకఘట్టమును జదువునాయని వాగ్ధీరుఁ
డనఁగానే 'తప్పకుండ చదువుఁడు' అని యమితోత్సాహముతో
వసంతము బదులిడెను. వాగ్ధీరుఁడు గ్రంథమందలి కొన్నిపేజీలు
మడతవేసి యివిగో ప్రచురణ విశేషములట యేమిటోయిది చది
వెదను. ఆరంభించుచున్నాఁడు.

ప్రచురణ విశేషములు.

లక్ష్మణశర్మతండ్రి డిప్యూటీకలెక్టరగుటచేతనతఁడతి గా
రాబముగా బెంచఁబడెను. పాఠశాలకుఁ బోవునప్పుడు వచ్చునపు
డొకనౌకరు పుస్తకములను వెంటఁగొనుచుండును. బయటకుఁబో
నీయరు. ఎప్పుడైనఁబోయిన వెంట నౌకరుండును. పాఠశాలలోఁ
జదువకున్నను బై తరగతిలో వేయుచుండిరి. ఇట్టివేమరికొన్ని య
సహజకృత్యములవలన శర్మకుఁ జదువంటలేదు. తండ్రిగౌరవము
నుబట్టి మంచిసంబంధమే వచ్చెను. తండ్రి చనిపోయెను. పరీక్ష
లయందు తీర్ణుఁడు కాకపోవుటచేత నేయుద్యోగము కుదరలేదు.
తుదకేమియుఁ జేయుటకువీలులేక యేదైనవర్తకమును పెట్టుకొని
కాలక్షేపము చేయుదమని తలఁచెను

'వర్తకము పెట్టుకొనువారలకు మంచి సలహా' యని
బల్లకట్టియుండినయొకలోఁగిఁటికిఁబోయెను. గుమ్మములో నడుగుఁ
బెట్టఁగానే గణగణయని గంట మ్రోఁగెను. వెంటనే యిరువురు
నౌకరులు వచ్చిరి. 'మీఅధికారి యెక్కడ' యని శర్మయడిగెను.
రండియని వినయవినమితోత్తమాంగులై వారతనిని నొకబల్ల
పై కెక్కించిరి. తత్క్షణమే యది ఱెక్కలపక్షివలె రివ్వునఁ బైమేడ
మీఁదకెక్కించెను. అక్కడ నౌకరులతని నొకగదిలోనికిఁ దోడ్కొ
నిపోయి నుపవిష్టునిఁగావించిరి. ఆకుర్చీతలాడ మెత్తఁదనమునకో,
రివ్వునపైకి వచ్చుటకో శర్మరిత్తవడి చూచుచుండఁగా యజమా
నుఁడు తరుణ వయస్కుఁడు వచ్చి సలాముచేసి 'తమకేమికావ
లెను' అని యాతఁడడుగఁగా శర్మబలవంతముగాఁ దెచ్చుకొనిన
ధైర్యముతో 'నేనేదైన వ్యవహారమారంభింపవలెనని యున్నది.
మీసలహా నపేక్షించి వచ్చినాను' అనఁగానే 'నాఫీజు 45 రూ
పాయలు నాసలహావల్ల మీకామొత్తము 15 దినములలో రాని
యెడల నేను మరలా యిచ్చెదననుచు రు 45 లకురశీదు వ్రాసి
యిచ్చెను. శర్మతెచ్చినవి రు 50 లనోటు. అది అతనికిచ్చియూ
రకుండెను. ఇదిగోచిల్లర 5 రూపాయలు'అని యాతఁడిచ్చి యిఁక
వ్యవహారము మాటలు. మీదేయూరు.

శర్మ—రాజపూడి.
అతఁడు—ఏజిల్లా
శర్మ—కృష్ణాజిల్లా

అతఁడు సరియే ఇఁకమీకేమియుఁ జెప్పనక్కరలేదు. అని
యొక బుడిపెముట్టెను. తత్క్షణమే నిగనిగలాడు పుస్తకముల యర
యొకటి యెదుట ప్రత్యక్షమాయెను. అందులో కె (K) అను
నక్షరము గల గ్రంథమునుదీసి, గొగ్గిగీతలను జూపి, యనుచు

నన్నాడు. "అయ్యా మీజిల్లాయిప్పుడు 45 డిగ్రీల నాగరకతకు వచ్చినది. ఉండండి. మరల బుడిపి నొక్కుచున్నాడు. ఇంకొక గ్రంథమాల ప్రత్యక్షము. అందులో 1 మొదలు 100 వరకు అంకెలుగల నూరుగ్రంథములుగలవు. వానిలో 45 డిగ్రీకిఁదగినవి 450 వ్యాపారములున్నవి. ఉండండి.

అంతాధనము-తెలివిసున్న
అంతా తెలివి-ధనముసున్న
ఎక్కువ తెలివి-తక్కువధనము
తక్కువ తెలివి-ఎక్కువధనము
తెలివి-ధనము

ఇట్లు వాణిజ్యము 5 భాగములుగా నున్నది. ఇందులో మీకేదికావలెనో 10 నిమిషములలోఁ గోరుకొనుఁడు. నేను మరల వచ్చెదను. అనుచుఁ దలుపుమూసికొని క్రిందికిపోయి మైలు దూరముగానున్న యొకవర్తకునితో నేమియోమాటలాడి తిరిగి నిర్ణీతకాలమునకు వచ్చుచుండెను.

శర్మకేమియుఁ దోఁచలేదు. ధనము విస్తారముగాలేదు. తన తెలివినెప్పుడు తాను బరీక్షించుకోలేదు. తోడివారందఱు తెలివిగలవాఁడ వనుటయుఁ బరీక్షలలో మాత్రము దప్పిపోవుటయుఁ దండ్రిపోవుటయు నుద్యోగము దొఱకకపోవుటయు, మాత్ర మీతఁడెరిగిన యవస్థలు.

కాలము జరుగుచున్నది. ఇఁక రెండునిమిషములున్నవి. నౌకరు నుబిలిచి యజమానుఁడెక్కడ'యని యడిగెను. నౌకరుఁ 'అయ్యా వారొకవర్తకునితో మాట్లాడివచ్చుటకుఁ బోయినారు. వచ్చెదరు' అనెను. అప్పుడేవచ్చెదరా యనుచుండఁగా కరకరమను శబ్దము వినఁబడెను. నౌకరు "అయ్య వచ్చినారని" తొలఁగెను.

అయ్య వచ్చి ప్రక్కగదిలోఁ బనిచూచుకొనుచుండెను. పదినిమిషములయ్యెను. గట్టునఁ దలుపుఁదీసికొని యజమానుఁడు ప్రత్యక్షమాయెను.

శర్మతో ననుచున్నాఁడు. "ఏమినిశ్చయించినారు ఇందులో నేవిషయమున కర్హులు. శర్మయనుచున్నాఁడు." నేను మీరప్పుడే వచ్చెదరనుకోలేదు. ఇంకను నాకు మనస్సు తెగలేదు. రేపు మఱల రానా యనఁగా నాతఁడు వల్లకాదు. ఇంకను పది నిమిషములకు మఱల వచ్చెదనని విసుఁగుకొనుచుఁ బ్రక్కగదిలోనికిఁబోయి సంగీతమును వినుచుండెను 10 నిమిషములయ్యెను. ఆలాపించినరాగము కాలనిర్ణయమునుబట్టి యూహఁబడెను. శర్మకు సంగీతము తెలియును. కాఫీరాగ మాలాపింపమని పెద్దకేకవేసెను. ఆలాపనము లేదు. యజమానుఁడువచ్చెను. శర్మ యిట్లనుచున్నాఁడు. హిందూస్థానీ తోడి కొంచెము సంకరమయినను కంఠస్వరము శ్రావ్యముగా నున్నది. ఇది మైసూరు బాణీ, ఇదే యిప్పటిపద్ధతి. హాయిహాయి యివిగో రు 5 లు యియ్యండి ఆపాటకునికి. యజమానుఁడు నవ్వి "వద్దు వద్దు మీరేమి యూహించినారు." శర్మ ఆలోచించుచుండఁగా రాగాలాపనతోఁ బట్టితిని. శుద్ధతోడియని మొదట నూహించితిని. కాని అది హిందూస్థానీతోడిగా సంక్రమింప మొదలుపెట్టినది.

'సరే—వ్యవహారవిషయముమాట'
శర్మ—మీరే యేర్పఱచండి.
వ్యవ— సరే మీకేమి యాస్తిగలదు.
శర్మ—నాయొద్ద రెండువేలున్నవి.
వ్యవ—తెలివిమాట.
శర్మ—నాకుఁ దెలియదు.

వ్యవ—(నవ్వి) సరే మీకు సంగీతమం దభిరుచిగలదని తెలిసినది. సంగీతవ్యాపారము సాగించుటకు మీజిల్లాలో 45 డిగ్రీలే నాగరికత. అందువలన విస్తారలాభము రాదు. మీరు దక్షిణదేశమునకుఁ బోగలరా.

శర్మ—అబ్బో అంతదూరమా.

వ్యవ—మీవూళ్లో జనమెంత.

శర్మ—45,000

వ్యవ—సరే. సంగీతపాటకులున్నారా.

శర్మ—పదుగురుమాత్రము గలరు.

వ్యవ—యిదియొకటే చాలదు. ఉండండి అని బుడిపె. నొక్కగానే 'యమ్' అను గుర్తుగల గ్రంథస్థపేటిక ప్రత్యక్షమాయెను. అందులో సి. అని గుర్తుగల సన్ననిగ్రంథమును దీసి ఇవిగో సంగీతపుపనిముట్లు తంబూరు, ఏక్‌తార్, ద్వితార్, త్రితార్, పంచతార్, వీణె, ఇవిగో వానిలోని రకములు. ఫిడేల్లు ఉండండి. బుడిపె నొక్కెను. గట్టున గ్రంథస్థఫలకము ప్రత్యక్షము—అందులోని ఒక్కొకగ్రంథమును తీసి ఇవిగో 1000 రకములు. రు 1-4-0 మొదలు 1000 వరకు విలువగలవి.

సారంగ—ఇవిగో 72 రకములు.

మద్దెల—206 రకములు.

తబలా—115 మోస్తరులు.

తాళములు—కంచులోని భేదములనుబట్టి 400 రకములు, ఆకారమునుబట్టి 111.

వీనికి కావలసిన తీగెలు, రజను, గుఱ్ఱపువెంట్రుకలు, కమానులు, పిన్లు, కట్లు, వార్నీసులు, మెత్తుపీటలు, బిరడాలు, రకమువారి యేపనిముట్లకైన సరిపోవునవి వేలకువేలు.

ఈవిధముగా సంగీతమును వృద్ధిచేయుటకు వలయు పనిముట్లన్ని యున్నవి. ఇవియిప్పుడు మనదేశమునఁ దయారగుట లేదు. ఇవి యన్నియు నన్యదేశములనుండి తెప్పించవలయును. అంతశ్రమ యక్కరలేకుండ మనహిందూదేశమున కలకత్తా, బొంబాయి నగరములలోఁ బైనిఁజేర్కొనఁబడిన వస్తువులను దయారుచేయు కంపినీలవారి కేజంట్లున్నారు. వారి ద్వారావాని తెప్పించుకొని వ్యాపారము నడుచుచుండవలెను.

ఇప్పుడు గ్రామోఫోనులు బయలుదేరినవి. వానితో నిరంతరము గొప్పవ్యాపారము జఱుపవచ్చును. మనదేశమందు గల పాటసామానులు, పాటకులలో మేలయినవారినిఁగుదిర్చి వారి పాటలను బిళ్ళములపై కెక్కించునట్లు చేయుటకు బూనుకొందురా.

శర్మ—చిత్తము.

వ్యవ—అట్లయినపక్షమున (బుడిపెనొక్కెను వెంటనే పుస్తకముల యరయొకటి గిఱ్ఱునఁ దిరుగుచుఁ దరికివచ్చి నిలచెను.) ఒక గ్రంథముతీసి అమెరికాలో 32 కంపెనీల వారీవ్యాపారము చేయుచున్నారు. ఇంగ్లాండులో 44 కంపెనీలు, జర్మనీలో 76 గలవు. జపానులో 3 గలవు. వారికి నేను వ్రాసెద దస్కత్తు చేయుము. శర్మ దస్కతుచేయుచున్నాఁడు.

వ్యవ—మీకంపెనీకి నామకరణముచేయుఁడు.

శర్మ—మీరేచేయుఁడు.

వ్యవ—అందులకు రు 8 లు ఫీజు.

శర్మ—చిత్తం—(బిక్కమొగముతో) తర్వాతఁ బంపవచ్చునా.

వ్యవ—ఆహా! అట్లేచేయుము. (బుడీపె నొక్కుచున్నాఁడు. మాటల గిల్టున పుస్తకములపలక వచ్చుచున్నది. అందులో యన్ అను గుర్తుగల యరలోని మొదటిగ్రంథమునుతీసి ముందు పెట్టుచున్నాఁడు. అందులోనివన్నియు పేరులే. అన్నియును మనోహరములయిన నామములే. ఏపేరుపెట్టినను సరిగా నున్నట్లే తోఁచెను.

చివరకు 'సంగీతనిలయము' అని పేరుపెట్టినారు. దీనికి గిల్టుఅక్షరములతోఁ బేరు చెక్కించుట ముందుపనియని వ్యవహారస్థుఁడు చెప్పుచున్నాఁడు. శర్మ "సరే"యనుచున్నాఁడు. ఆఫలకముచేయువారు బొంబాయిలోనున్నారు. అడుగు 1కి రు 5 లు మీకెన్నియడుగులది కావలయునని యడుగఁగా శర్మ మీయిష్టమనుచున్నాఁడు.

తరువాత కొన్నికొన్ని లెక్కలబుక్కులు చూపించి యిట్లుచెప్పుచున్నాఁడు. లెక్కలే వ్యవహారమున కాధారము, సత్యమే వర్తకమునకు జీవగఱ్ఱ. క్రమమయిన లెక్కలుంచుకొనుము. అప్పుడు వృత్తిపన్ను మొదలగు పన్నులెక్కువగా నీకెవరును గట్టలేరు. ఇప్పటిదినములలో దస్కతులు సృష్టిచేయు మోసగాండ్రెందరో కలరు. కాఁబట్టి నీవు వ్యాపారమునల్పు ఖాతాదారులకువ్రాసి వారినమూనా దస్కతులను దెప్పించుకొని యుంచుకోవలెను. నీదస్కతులను వారికిఁ బంపవలెను. మిక్కిలి మెలకువగానుండుము. ఇదిగో నీదగ్గరనుండు వస్తువులనుగూర్చి పత్త్రికలలో నోటీసులలో వ్రాయఁదలఁచినప్పుడా గ్రంథమును దెఱచి యాయాసంబంధమయిన విషయములు దీసి యందలి మాటలనే తారుమారుచేసి వ్రాసి ప్రచురింపుము. ఎంతవేగముగా శాశ్వతముగా నీదగ్గర సరకులను వన్నెచిన్నెలతో గడిగడియకు నీవితరులకుఁ దెలియజేయుదువో యంతయభివృద్ధిగా నీ వ్యాపారము నడచుచుండును. వ్యాపారమునకుఁ బ్రచురము జీవము.

ఇంకొకసంగతి. నీవుప్రచురపత్త్రికలను బంపఁదలంచినప్పుడు 1900 కంటె 10,000 పంపుట మంచిది. ఇందులో సూక్ష్మమయిన తర్కము గలదు. నీప్రచురణపత్త్రికను జదువు మొదటి వందలో నొక్కఁడును నీదగ్గర వస్తువును గొనకపోవచ్చును. రెండవ వందలోఁ బదిమంది కొనవచ్చును. 18 వ వందలో నూరుగురును గొనవచ్చును. కాఁబట్టి యెక్కువగాఁ బ్రచురణము సేయవలయును. ఇదియే పరమరహస్యము. వస్తువు వెలలో మూఁడవవంతు పెంచి యాపెంపు ప్రచురణమునకు వినియోగింపుము.

ఇటురమ్ము. ఒకప్రచురణమును వ్రాయుపద్ధతి నేర్పెదను. గ్రామోఫోను దీసికొనుము. జి. అనునక్షరమును దీయుము. అందులో మాటలను జూచుకొనుము.

'సంగీతమును నీయింటి బాసిసగాఁ జేసికొనుము.'

నూరార్లిచ్చినను నీయింటికిరాని ధనము, భవాని, గోదావరి, మూసా, మొదలగువారి మనోహర గీతములు విను నదృష్టము నీకువద్దా

నీ కేమి కావలెను? పటాలపు సంగీతమా బెంగాలీ బాబుల వాగ్ధోరణియా? సమస్తమయిన పక్షుల పలుకులాలించెదవా? కోటిరూపాయీలు సంపాదించిన గోహరుజాన్ పాట వినవలయునని యున్నదా?

వ్రాయుఁడు నేఁడేవ్రాయుము ఒకకార్డు. మీయింటికి నొకపెట్టెవచ్చును. పాడించి విని నీకుకావలసినన్ని యుంచుకొని తక్కినవి తిరిగి పంపించివేయుము.

నీకెంతలోఁ గావలయునంటే యంతలోనే సంగీతపుపెట్టె వచ్చును. పోనీ యొక్కసారిగాకపోతే మానె నెలకుఁ గొంతచొప్పున నీయవచ్చును. కిస్తీపద్ధతి కావలయునో వ్రాయండి. శర్మ యనుచున్నాఁడు. ఏమండీ, ఈవ్రాతచమత్కారము. ఈ మాటలను విన్నతరువాత నెవఁడు మానఁగలఁడు. అందులకనే వర్తకులు లక్షాధికారు లగుచున్నారు.

వ్యవహారస్థుడనుచున్నాఁడు. "ఇది యొక్కటేకాదు. యే విషయమును జూచినప్పు డావిషయమే హృదయంగమ మగునట్లు వ్రాయఁబడి యుండును. మీకనుభవము ముదిరినకొలఁది యావిషయములు తెలియును."

ఐస్క్రీము. మంచుమిఠాయి మంచుమిఠాయి అని యొకరును, సోడా కిల్లీ కారాకిల్లీ సోడా లిమినెడు అని యొకరును, బరాబరును చేయుచుండఁగా బండి టక్కున నిలిచిపోయెను.

15వ ప్రకరణము.

బండి నిలచినను, మఱలఁ గదలినను గూడ మాబండిలోని వారి కానవలయుదలి విషయములను బర్యాలోచించుటతోడనే సరిపోయినది.

మాబండిలోని కీసారి యొకపండితుఁడును సంపన్నుఁడగు నొక గృహస్థుఁడును వచ్చిరి. వారొప్రక్కను లలిత కెదురుగాఁ గూర్చుండిరి. వారితో నొకబాలిక 14 సంవత్సరముల వయస్సుగలది మొకను దొరసానులవలె మెడపట్టి, గూడలెత్తిపట్టినట్టుండు దొరసానుల చొక్కాయి యును దొడఁగెను. మొగమున బొట్టుగాని,

కన్నులకుఁ గాటుకగాని లేదు. ఇంగ్లీషు గ్రంథమొకటి చేత నుండెను. మెడనుండి సన్నని గొలుసుతోఁ దగిలించుకొఁబడి బ్రహ్మచారుల మాధుకరపుజోలెను జ్ఞప్తికిఁ దెచ్చు, తోలుసంచి యొకటి వ్రేలాడుచుండెను. ముక్కుననతికి యొంటిత్రాటితో వ్రేలాడు సులోచనములు మెఱసిపోవుచుండెను. ఈమె తండ్రితో 'నాన్న మీ రిలా కూర్చోండి నే నలా ఆ అమ్మాయిదగ్గిర కూర్చుంటాను' అని గంభీరస్వరముతోఁ బల్కినప్పు డెల్లరిదృష్టియు నాకాంతపయిఁబడెను. ఆమె పలుచగాఁ గొంచెమెక్కువపొడవుగానుండెను. మొగమును జూడఁగా నూనూఁగుమీసపు జాడ లుండెను. కంఠముందలిధ్వని పురుషకంఠస్వరసామ్యమును బొందఁగోరుచుండెను. చాకచక్యము చెప్పనలవిగాకుండెను. చూపులో మందత లేదు. నడకలోగూడ మాంద్యమున్నట్టు కానుపించదు. పురుషులనిన నెబ్బెట్టుగానున్నట్టుగూడఁ గానుపించదు. లలిత ప్రక్కనున్న యీమె పినతండ్రితో నెంతో చనువుగా మాటలాడ మొదలుపెట్టఁగా నాతఁడే జంకినట్లు కానుపించెను. బండి నడచుచుండెను. చొక్కాజేబులోని గడియారమునుజూచి 'నాన్నగారూ మీకు ఫలహారమునకు వేళయయినది. ఇవిగో జంతికలు' అని వానిపై వేడి చల్లారకుండ థర్మల్ పాత్రలోని పాలనుబోసి గాజుపళ్ళెములోఁ బెట్టి యందిచ్చెను. అతఁడు వానినిఁ దినుచుండెను. ఆకన్యకయుఁ గొంచెముగాఁ దినమొదలుపెట్టెను. వారితో వచ్చిన పండితుఁడనుచున్నాఁడు. పంతులుగారూ! మనమచ్చటకుఁ దిగునప్పటికి 5 గంటలు దాటునేమో?

పంతులు—కానియ్యండి. 8 దినములు కాజుయలుసెలవు పెట్టినాముగదా.

పండి—సెలవులో ట్రాన్సుఫరుకాదుగద.

పంతు——ఇప్పుడు డిప్యూటీకలెక్టరులు చాలతక్కువగనున్నారు. అదిగాక నేను మున్ననే అమ్మాయి వివాహామైనదాకా ట్రాన్సుఫరు చేయించవద్దని మాట్లాడివచ్చినాను అందుల కేమి భయములేదు. పిల్లవాని జాతకము చూచినారా.

పండి——జాతకము బాగుగనేయున్నది గాని——

పంతు——కాని యని సందేహపడుచున్నారేమిటి.

పండి——గోదావరీశ్యామాసంబంధము మనకు కుదురుతుందో కుదరదో యని యనుమానముగా నున్నదిలెండి.

పంతు——మీకాసందేహ మెందుకు? చేపెట్టెదీసి యిదిగో వియ్యంకుడు వ్రాసిన ఉత్తరము. 10,000 వేలు వరశుల్కము. 2000 బట్టలు. సీమచదువు. ఇవి మీ రిచ్చుటకు నొప్పుకుంటే సంబంధము నిశ్చయమే, మా అబ్బాయి పంచమి నాటికి చెన్నపట్టణమునుండి యింటికి వచ్చును. అప్పటికి వాని పరీక్షలయిపోవును. తప్పక ప్యాసుకాగలడని వారి ప్రొఫెసరు వ్రాసినారు. పిల్లవాని ఫొటోగ్రాఫు పంపినారు. అమ్మాయి, ఆఫొటోగ్రాఫు తే అమ్మా! అనగానే మీనాక్షి యతిగర్వముతో వక్షస్థలమందు దాచిన దానిని దీసి యిచ్చెను.

పంతులుగారు దానివంకజూచి విశాలమైన కన్నుదురు, ఆకర్ణాంతములగు నేత్రములు, ఐశ్వర్యమును సూచించు చూపు పసందైన వలువలగు చేతులలో దలముత్తు చిన్నరుమాలు మొలిచే తున్నను మొలికందదగిన న్యాగుమీసము, పొడుగు కంఠము. కార్యనిశ్చలతను దెలుపు మొగము చిట్లింపు. ఇవియన్నియు నేల మామీనాక్షి కిష్టమగుట, ఇంకేమిగావలెను. అతుడ్డవాడు సీమ పరీక్ష యయినదాక పెండ్లిచేసికోననియు, వరశుల్కములను బుచ్చు

కోననియు వ్రాసినమాట నిజమేగాని మావియ్యంకుడు పాధ్యాయుడు ఆ స్త్రీయంతయు వాయన స్వార్జితము. కాబట్టి కేవలము కుర్ర వానిమాటసాగదు. అదిగాక యీయబ్బాయి హోషువకుడగినట్టుగా నమ్మాయి కింగ్లీషు సేర్పినాను. ఒకవేళ సీమకు రమ్మంటే వెళ్ళుటకై తగిన ధైర్యస్థైర్యములు గలుగుటకేకాదండీ మిమనేరీ దొరసానినిబెట్టి యీమారీతులన్నియు నలవాటు చేయించినాను. ఒంటరి భయము పోయినది. మగవాళ్ళతో మాట్లాడుటకు భయము వసిగ్గు పోయినది. ఇంగ్లీషుగ్రంథము కొంచెమునట్టుగా జదువు తుంది, ఆ దుస్తులు, అన్నీచూస్తే మా అమ్మాయి దొరసాని టోపీ పెడితే దొరసానే అంటారు.

పండి——అతంగుగూడా పరిపోయింవిలెండి.

పంతు——దొరల తెలుపు బాగుండదు గాని మనవారి మొలుపు ప్రశస్తమైన రంగే.

పండి——మీనాక్షి వంకజూచి 'వెనుక నేను ఏడాదిక్రిందవచ్చి చూచినప్పుడమ్మాయికి కన్నులనిండా గాటుక, కుంకుమ బొట్టు, పట్టుచీరె, మోచేతులు దాటని రవిక, మెడలో నగలు, చేతికిగాజులు, కాలికిమట్టెలు, కడియాలు అన్ని ఉండేవి.

పంతు——అప్పుడమ్మాయిని కోరీవారి కియ్యవలెననుకున్నాము. ఆ యన నిష్ఠాపరుడు, దేవతార్చనము, బ్రాహ్మణసంతర్పణ ములు, అంతా అదోఖత్తులెండి, వారు చూడడానికి వస్తామంటే అలా, మన మామూలుపద్ధతిలో నుంచాము. ఇప్పుడు సీమలో కలెక్టరుపరీక్షకు చదివేవానిని చేపట్టు భాగ్యమబ్బునప్పు డందులకు తగిన వేషభాషలుండ వద్దా, మీరేమిటి అలా ఆలోచిస్తున్నారు.

పండి—మన ఆచారాలే మంచివండి. స్వధర్మమే మంచిది.

పంతు—అదో పెద్దవిషయము. ఆవిషయమిప్పుడు వద్దు. మన పిల్లకింత ఆస్తిపరుఁడు, తెలివిఁగలవాఁడు, ఉద్యోగస్థుఁడు, స్ఫురద్రూపి రావడం ముఖ్యంగదా.

పండితుఁడు బండిలోనివారివంకఁ దేఱిపాఱఁజూచుచున్నాఁడు. శ్రీమంతునివంకఁ జూచి 'అమ్మాయిగారిని ఒక్కసారి ఆ బొమ్మకాగిత మియ్యమనండి' యని యడుగఁగా నాచిన్నది ఫొటోగ్రాఫు నిచ్చుచున్నది. అది జూచి శ్రీమంతునిఁజూచి తనలోఁ దలపంకించుచున్నాఁడు.

శ్రీమంతుఁడీమీనాక్షిని నిలువెల్లఁ బరీక్షించుట వసంతము కనిపెట్టెను. వసంతము శ్రీమంతునిచెవిలో నేమియో చెప్పుచున్నాఁడు. శ్రీమంతుఁడు నవ్వుచు మఱల వానిచెవిలో నేమియో చెప్పుచున్నాఁడు.

ఈ వాలకమును లలితజూచియుఁ జూడనట్లుచూచి, శ్రీమంతునివంక బిక్కమొగముతోఁ జూచి దిక్కులు చూచుచున్నది.

శ్రీమంతుఁడు లలితవంక దయారసముతోఁ జూచుచున్నాఁడు. మీనాక్షి మఱలఁ దన ఫొటోగ్రాఫును గైకొని వక్షస్థలమున నొక్కుకొనుచున్నది.

మీనాక్షిమాత్ర మిటునటుఁజూడక తన తండ్రితనకై వెచ్చపెట్టనున్న ధనమును తలంచుకొని తన గొప్పఁదనమునుగూర్చి యుబ్బును. ఆయుబ్బుతోఁ గపోల యుగళికెంపెక్కును. తనభర్తయొక్క శ్రీమత్త్వమును దలంచుకొనును. ఇంగ్లాండు దేశమ్మును దానుగూడఁ జూడవచ్చు ననుకొనును. ఒకవేళనట్లు వీలులేనిపక్షమునఁ దనభర్త కలెక్టరుగావచ్చి యీరాజధానిలో నుండగాఁదాను

కలెక్టరుభార్యయై దొరసానులవలెనే క్లబ్బులకుఁ బోవుచు, భర్తతోఁ బ్రతివిందునకు మీటింగునకుఁబోవుచు, లేడీస్ అండు జంటిలుమేనసక నెవ్వఁడైన జంటిలుమేన్ అనఁగానే తానెట్టిగాఁజూచుటయు వారుతత్క్షణమే లేడీస్ అండు జంటిలుమేన్ అను మార్చుకొనుటయు ననేకులు డిప్యూటి కలెక్టరులే తనదగ్గరకు వచ్చుచుండుటయు, సరఫరాలు, తానుపెనిమిటితో రాజ్యాంగ విషయములనుగూర్చి గూడఁ బ్రసంగించుటయుఁ దన డ్రాయింగు రూము ప్రత్యేకముగా నుంచుకొని యెప్పుడు నేదోయొకపని పెట్టుచు నూరిలో యూరోపియను స్త్రీలతోఁ దిరుగుచుండుటయు దన బంధువులు మున్నగువారు తన యదృష్టమునకు నైశ్వర్యమునకుఁ గన్నెఱ్ఱఁబడుటయు మున్నగు విషయములను గూర్చి తలపోయుచు నాతలపోఁతల కనుగుణముగా ముఖవిలాసమును మార్చుచుండెను. ఈ వైఖరులను వాగ్ధీరుఁడును వసంతముఁను గనిపెట్టినట్టు వారి దృష్టివలనఁ గానుపించెను.

లలిత సకలసౌజన్య మూర్తి, సదమలగుణశోభిత, గ్రంథకర్త్రి, బుద్ధిమతి, పరోపకారి, ఆర్యధర్మానురక్త, నిష్కళంక, ఆడంబర రహిత, ధీరశాంత. మీనాక్షి పశ్చిమఖండ నాగరకతామూర్తి. గర్వయుక్త, పురుషాకార, ధీరలలిత, ఉభయులు శ్రీమంతునిఁ గాంక్షించియున్నారు. ఉభయులొక్కచోటనే యున్నారు. దైవసంఘటనము చిత్రము. శ్రీమంతుని బుద్ధినిఁ బరీక్షించు సమయము వచ్చినది. మీనాక్షిని నిరాకరించెనా జనకునాజ్ఞ మీఱవలయును. లలితను స్వీకరించుట మానెనా యాత్మవంచనము. బ్రతికియున్నంత కాలము లలితను స్మరించుచుండ వలయును. మీనాక్షినివివాహమాడకమానినచో మీనాక్షి మఱియొకరినందులకుఁ దగినవేషముతోఁ బెండ్లియాడఁగలదు. లలితమనస్సు గంభీర

మైనది. ఒకవేళ వివాహమునే పరిత్యజించి శ్రీమంతునే యెప్పుడు దలఁచుకొనుచు సన్న్యాసివలెఁ దిరుగునేమో. ఒక్క యుక్త కాలము మాత్రమున్నది. శ్రీమంతుఁడెప్పుడును దండ్రిగుదిర్చిన కన్యను బెండ్లాడుదునని వ్రాసియుండలేదుగాని రయిలుప్రయాణములో నొకతెను గామించి తన పుత్రోవృద్ధిగోరు జనకుఁడేర్పఱచిన కన్యను మానుటయుక్తమా? శ్రీరాముఁడు జనకువాక్యమును పాలించుటకేకదా కష్టతరమగు నరణ్యవాసము చేసెను. అయితే ప్రహ్లాదుఁడు తండ్రిమాటను బరిత్యజించుటచేతనే భగవద్భక్తుఁడాయెను. వీనినిఁబట్టి విచారింపఁగా విషయమునుబట్టి నడచుట శ్రేయస్కరమని తోఁచుచున్నది.

ఒకవేళ వివాహమునే పరిత్యజించి దేశసేవఁజేసిననేమి? అందువలనఁ దల్లిదండ్రులకు దుఃఖము, లలితకు దుఃఖము, లలితను దల్లిదండ్రులను దుఃఖసముద్రమునఁ బడవైచితినిఁ గదాయను తీరని దుఃఖము సంప్రాప్తమగును. ఈదుఃఖపర్యవసాయి యగు నాటకమువలన లోకమునకుమాత్ర మేమి ప్రయోజనము గలదు. మనశ్చాంచల్యమును బ్రకటించుకొనుట తప్ప జగద్ధితమైన ప్రయోజనము కానుపించదు. కాఁబట్టి వివాహమాడుటయే మంచిది. అయితే లలితనే వివాహమాడవలయును. ఇది యెట్లుజరుగునని శ్రీమంతుఁ డాలోచించుచుండెను. రైలు నిలచెను. స్టేషను వచ్చినదేమోయని చూచితిమిగాని స్టేషనులేదు. ఇది యేమిచిత్రమని యందఱును విషాదమగ్నులయిరి.

---

16 వ ప్రకరణము.

బండిలోని వారందఱునుదిగి మెట్టుటలో మాబండిలోని కొక పండితుఁడువచ్చెను. బండికడ్డముగా నెవఁడో దుర్మార్గుఁడు పెద్దబండలను దొర్లించుటచేత బండిమధ్యమార్గమున నట్లాగెనని వాగ్గీరుఁడు చెప్పెను. యాత్రార్థి తానుదిగవలసిన స్టేషను సమీపించుటచేత మూటముల్లె కట్టుకొని సిద్ధముగానుండెను. వసంత మామెమూటలను దింపుటకై శ్రీమంతుని బండిలోనుండి యామెదరికి వచ్చియుండెను. అతఁడిప్పుడు మీనాక్షిని నఖశిఖపర్యంతము పరీక్షించుచుండెను. క్రొత్తగావచ్చిన పండితుఁడు జ్యోతిశ్శాస్త్రవేత్తయని పెండ్లివారి పండితునికిని వతనికిని జఱిగిన యుత్తరప్రత్యుత్తరములవలనఁ దేలెను.

జ్యోతిష్కుఁ డనుచున్నాఁడు. “నాకు సిద్ధాంత ముహూర్త జాతకభాగములేగాక కేరళశాస్త్రములందును గొంచెము పరిచయము గలదు. కాని కేరళప్రశ్నల కుత్తర మెవ్వఁడోగాని చెప్పను” వసంత మనుచున్నాఁడు. “శాస్త్రములు పండితులకుఁ బిచ్చివమ్మకముగల ప్రజలయొద్దనుండి ద్రవ్యమపహరించుటకుఁ గల్పింపఁబడిన గారడీలుగాని కేవలశాస్త్రములు గావు. దైవముభవిష్యద్ జ్ఞానము మనుజులకు గలుగనీయఁడు.” జ్యోతిష్కపండితుఁడీ మాటలు విని మందహాసము చేయుచున్నాఁడు. “మీమందహాసమునకు కారణమగపించదు. ఏకనక్షత్ర జన్మలగు కుమ్మరివానికిని, రాజకుమారికి నేకఫలము గలుగుచున్నదా.” అని వసంతమనగా జ్యోతిష్కుఁడునవ్వుచున్నాఁడు. “ఏల నవ్వెదరు నాకు మీశాస్త్రములందు నమ్మకము గల్గించుఁడు.” అని యనుగఁగా నాతఁడనుచున్నాఁడు. “నీపేరు వసంతము. నీవిప్పుడు పరీక్షయిచ్చి వచ్చుచున్నావు”

అనఁగా "నిజమేగాని మూలనున్న ముసలమ్మగూడ నివి చెప్పఁగలదనెను." పండితుఁడు నవ్వుచు "నీట్రంకుపెట్టె నిటుదెమ్మ"నఁగా వసంతము తెచ్చెను. జ్యోతిష్కుఁ డనుచున్నాఁడు. తాళముచెవి యిటుదెమ్మనఁగా నాతఁడిచ్చెను.

పండితుఁడు దానినిఁ గైకొని యిదిగో వ్రాసికొనుము. ఇఁక మాట్లాడకుము. వసంతము వ్రాయుచున్నాఁడు.

జ్యోతిష్కుఁడనిన మాటలు. "వసంతమున దీపెట్టె. ఈ పెట్టెలో 76 బియను నూరురూపాయిలనోటున్నది. వసంతము పెండ్లియాడఁదలచిన పిల్ల ఫొటోగ్రాఫున్నది. ఆతనికిఁ దండ్రి వ్రాసిన యుత్తరమున్నది. ఆయుత్తరము వ్రాసిన దస్తూరీ మంచి దస్తూరి. ఉత్తరమును చదువుచున్నాఁడు."

శ్రీరస్తు చిరంజీవులయిన వసంతమును మీతండ్రి కోటీ రామమూర్తి ఆశీర్వదించి వ్రాయున దేమనఁగా.

నిన్ననే మనయింటికొక డిప్యూటికలెక్టరుగారి కుమార్తెను నీకిచ్చెదమని యొక పండితుఁడు వచ్చి ఆపిల్ల ఫోటోగ్రాఫు నిచ్చినాఁడు. దానిని నీకిందుతో వేరేటపాలో పంపినాను. వారు రు 5000 లవరకు కట్నమిచ్చెదరని చెప్పియున్నారు. నేను మా పిల్లవానిని అమ్ముకోనని జబాబుచెప్పినాను. పిల్ల ఆర్యధర్మములు పాటించునట్టిదై, శిష్టాచారధర్మ ప్రవర్తన గలిగినయెడల నేనంగీకరించెదనని వ్రాసినాను. ఇప్పటికాలపు పిల్లలవలె పిచ్చియూహలు గలదియైన పక్షమున మావాఁడొప్పుకోనఁడని వ్రాసినాను. నీవు వరకట్నమును నిషేధింప వలసినదని వ్రాసిన ఉత్తరము నాకందినది. సంతోషించినాను మనకు రు 4000 ఋణమున్నమాట నిజమేగాని ఋణవిముక్తికై నిన్నమ్ముఁదలఁచుకోలేదు. పరీక్ష కాఁగానే త్వరగా బయలుదేరి రావలెను. శ్రీమంతుని తండ్రి

కట్నముల కాశపడుచున్నాఁడట. శ్రీమంతుని యూహలు నాకు తెలియవు.

నీవు సీమకు పోదలఁచిన యెడల మనము ముందుగా కొన్ని సంగతులను గూర్చి మాట్లాడవలసి యున్నది.

ఈయేఁడు మన చిన్నమ్మికి వివాహము చేయవలసియున్నది. నీక్షేమసమాచారములను తెలుపుచు వ్రాయుచుండుము.

ఇట్లు,
కోటీ రామమూర్తి.

వసంతము వ్రాసి నివ్వెరపడి చూచుచున్నాఁడు. పండితుఁడనుచున్నాఁడు. మీచెల్లికీయేఁడు వివాహముకాదు. నీ జేబులో రు 4—6—3 లున్నది తీసిచూడుము. వసంతముచూడఁగా నంతేయున్నది. అందఱాశ్చర్య పడుచున్నారు. జ్యోతిష్కుఁ డనుచున్నాఁడు. "బాబూ! వసంతరాయఁడూ, పూర్వశాస్త్రములు నిజమేనా? ఇదిగో! తాళముచెవి. మీనాన్నగారు వ్రాసిన ఉత్తరము తీయి చూతము. ఆఫోటోగ్రాఫేదీ?"

వసంత మాయుత్తరమును దీయుచున్నాఁడు. వాగ్ధిరుఁడా యుత్తరమును వసంతము వ్రాసినదానిని డిప్యూటికలెక్టరును, సరిచూచుచున్నారు.

ఉత్తరమును జూచి, వసంతమువంకఁ జూచి, యాతని సోగకన్నుల సొగసుఁదనముఁజూచి, అతఁడు కట్నములు పుచ్చుకోనని వ్రాసిన దీక్షయు, దానికి వానితండ్రి యంగీకరించుటయుఁదలంచి యేమియో ఆలోచించుచు "ఉత్తరము సరిగా నున్నది. మనదేశమం దిట్టి ఘనవిద్యలున్నవని యిదివరకు వింటినిగాని యిట్లుప్రత్యక్షముగా నెప్పుడును జూచు భాగ్యము లభించలేదు.

నేఁడు మీబోఁటి పండితుల భాగ్యము లభించుట గొప్ప యదృష్టము.

పండితుఁ డనుచున్నాఁడు. 'ఈశ్వరవిలాసము కొనియాడఁ దగినది. మనుష్యుఁడు తనకొలఁదితో దైవసృష్టిని, మహిమను గొలిచి, తనకగోచరములగునవి యెల్లను నసంభవమని తలంచు దురభ్యాసము, ఇంగ్లీషు చదివికొనినవారిలో నెక్కువగానున్నది. వసంతరావుగారూ! ఇప్పటికైన మీకు మనశాస్త్రములయందు నమ్మకము గలిగినదా మీరు సీమకుఁ బోవువారు, అందువలన మీకు మన శాస్త్రములయందలి గౌరవమును జూపుటకై దుస్సాధమైన యీపనిని నెరవేర్చినాను.

వసంతము నమ్రుఁడై 'అయ్యా! మీబోఁటులు కొందఱుండుటచేతనే యింకను మనపద్ధతులయందు గౌరవమున్నది. కాని సముద్ర తరంగములవలె పశ్చిమఖండాదర్శములు వచ్చి ముమ్మలము కొనుచున్నవి. ఏమిచేయుదము.'

వాగ్గిరుఁడందుకొని యిట్లనుచున్నాఁడు. 'హిందూమతమునందు జీవముండుటచేతనే యింతవరకెన్ని విపత్తులు ఘటిల్లిన నెదుర్కొని నిలిచియున్నది. కొన్నాళ్ళు మహమ్మదీయాచారములు, యుక్తిచేతను, ఖడ్గముచేతను గూడ మనలో వ్యాపింపజేయ బడినను, మఱియొకప్పుడు నిరీశ్వరత్వమును, శాక్తేయమును విజృంభించినను, కర్మభూమియగు నీ భారతఖండమున ప్రాచీనార్యులచే స్థాపింపఁబడిన యుపనిషద్రహస్యములు స్థిరముగా నెక్కొనియున్నవి.

ఇప్పుడు విద్యార్థులు చేయవలసిన పని యెక్కువగాఁ గలదు. ప్రాక్పశ్చిమ ఖండములయందలి యాదర్శములను సూక్ష్మదృష్టితోఁ జూచి సమన్వయము చేయవలయును.

భరతఖండ వాసులకు దైవభక్తి, వైరాగ్య సంపదలకు భంగమురాకుండ దేశరక్షణమునకు వలయు నూతనమార్గము లుపదేశింప వలయును. ఇంకను—

అని యేమియో చెప్పఁబోవుచుండఁగా డిప్యూటీకలెక్టరు గారాపండితునిఁ బిలిచి "అయ్యా! నాకొక ప్రశ్న చెప్పెదరా" యని యడిగెను. పండితుఁడందులకు నొల్లెయనెను. ఏమిప్రత్యుత్తరమువచ్చునో యని బెదరుచు, నాప్రశ్నమునకు సమాధానము నీ కాకితమున వ్రాసియిచ్చెదరా యని కాకితమును, కలమును జేతికిచ్చెను. అతఁడది గైకొని వాని ప్రశ్నమును, దానికి జబాబును వ్రాసియిచ్చెను.

ఆప్రత్యుత్తరము జూచి యాతఁడు నిర్విణ్ణుఁడై మీనాక్షి కిచ్చెను. మీనాక్షి జూచుచుండఁగా నాయక్షరములు లలితకుఁ గాన్పించెను. లలిత యెంతయో యుప్పొంగెను.

శ్రీమంతుఁడు లలితముఖపద్మము వికసించుటను జూచి సంతోషపడెను.

లోకము భిన్నరుచి గలది. వసంతము దృష్టియంతయు మీనాక్షియందు లీనమాయెను. మీనాక్షి చాకచక్య మాతని నాకర్షించెను.

యాత్రాధికాని వసంతముతో ననుచున్నది. 'నీవుసీమకుఁ బోయినపుడచట మాంసాహారముఁ దినననియు, నచటిస్త్రీలను మాతలవలెఁ జూచెదననియు, స్వజాతి స్వధర్మములకు భంగకరముగా వర్తింపననియు నాకుఁ బ్రమాణము చేయుమనెను.'

వసంతమనుచున్నాఁడు. 'అమ్మా అంతేకాని నేను సీమకుఁ బోవుట కలెక్టరుపనిచేసి ధనార్జనము చేయుటకుఁగాదు. భారతఖండమునందలి వనస్పతులను రసాయనకపరిశోధనల మూలమున

తెచ్చి, వానినుండి వెలువడు మహాఫలములను భారతీయులకు వెదజల్లి, ఆయుర్వేద వైద్యమును పునః ప్రతిష్ఠింపవలెనని నా సంకల్పము బేబరునాఁడెవ్వడో వైద్యవృక్షములను బరిగ్రహించిన పిమ్మట తిరిగియట్టి కృషి జరుగలేదు నిరంతర సముద్ర వ్యాపారమువలన, వృక్షములకు ఖండాంతర సమ్మేళనము జరిగినది. పశ్చిమఖండ వృక్షములు మన పెఱటి కల్పకములవలె నున్నను వాని నుపయోగించుకొనుటకు మనకుఁ దెలియకున్నది. ఇట్టివనేకములు కనుగొనఁబడవలసినవి కలవు. అందులకై సీమకుఁ బోఁదలఁచియున్నాను. మనదేశీయులు పరిపాలనమున కర్హులుగ జూపుటకును, వీలగునంతవరకు మనదేశమందలి ధనములో నేకొంచెమైనను నామూలమున మనదేశములోనే వ్యయపడుటకును నాకువలెనే యనేకులు సీమకుఁబోయి యచటి విద్యాశాలలలోఁ గల విద్యాసంపత్తినిఁ జూరఁగొని దేశపరిపాలనమునకుఁ దోడ్పడవలెనని నాకోరిక'

ఈపలుకులు యాత్రార్థిని కంతగాఁ దెలియలేదు కాఁబోలు ఆమె యిట్లనుచున్నది. 'నాకవియన్ని తెలియవు. మాంసము తిననని, దొరసానులను మాతృభావమునఁ జూచెదనని, మతము మార్చుకోనని, ముఖ్యముగా నీమూఁడుపనులు చేస్తానని ఒప్పుకొంటివా నీసీమచదువుకయ్యేడబ్బంతా నేనే యిచ్చివేస్తాను. అని కన్నులనిండ నీరుదెచ్చుకొని పుల్కరించెను.

వసంతము మీరుచెప్పినట్లే చేసెదనని ప్రమాణము చేసెను. బండి నడచుచుండెను. మీనాక్షి యీపల్కులను వినుచుండెను. డిప్టీకలెక్టరాపలుకులను విని యాత్రార్థినిదిక్కు మొగమై నిరుడు బ్రహ్మోత్సవపు దినములలోఁ బెద్దతిరుమలలోఁ జంటిపిల్లలకుఁ బాలుపోసినది మీరేనా? యని యడుగఁగా నామెనవ్వుచు

మీరప్పుడచ్చటికి వచ్చితిరా? ఏమిపనిమీద వచ్చితిరనగా నేనప్పుడు చంద్రగిరిలోఁ గలెక్టరుగా నుంటినని చెప్పెను.

యాత్రార్థిని మీనాక్షివైపుఁ జూడఁగా నామె 'మీరు నాకప్పుడిచ్చిన శ్రీరాములవారిమాడ యిదిగో వాచిగొలుసులో వేసికొన్నాను. మీరేనా- అబ్బో యెంతమారిపోయినారు. నేనెవరో యనుకున్నాను. ఎంతపొరపాటు క్షమించండి.

యాత్రార్థిని యనుచున్నది. "నేను ప్రపంచమును విడిచిపెట్టినాను కాని నన్ను ప్రపంచము విడువలేదు. శరీరమున్నంతకాలము శరీరధర్మములు తప్పవు. అట్టి యనివార్యమైన కర్మమాత్రమే చేయుచున్నాను. చేయుచున్నానని యహంభావమేల? నాతో నిమిత్తములేకుండ నట్టికర్మము నడచుచున్నది. ఆకారణమువలన నేనెవరి నెక్కడఁజూచినను జ్ఞప్తియం దుంచుకొనుటలేదు. నన్నెఱిఁగినవారెవరు నదియొకతప్పుగా నెంచరు. కాని లలితను జూపుచు నీచిన్నదానినిఁ జూచినదిమొదలు నాకెన్నఁడులేని యానందము గల్గుచున్నది. చిన్నదయ్యు గొప్పవిషయము లనేకములు సంవత్సరముల కొలఁది తఱచిచూచినగాని తెలిసికొనఁ జాలనవి సులువుగాఁ గనిపెట్టఁగల శక్తిగలదిగా నున్నది."

లలిత శ్రీమంతునివంకఁ జూచెను. శ్రీమంతుఁడు లలితవంకఁ జూచెను. ఈ యిరువురిచూపులుచూచి యాత్రార్థిని 'అమ్మా మంచిమగఁడే. నీకు దగినవాఁడు. అనఁగానే జ్యోతిషపండితుఁ డందుకొని వారిరువురికి సంఘటనము పొసఁగును. అది బ్రహ్మ ముబ్బంతులవ్రాసియుంచినాఁడనుచు 'భాబూ తమ గోత్రమేమి, యనఁగా శ్రీమంతుఁడు హారితసగోత్రుఁడనియెను. లోకజ్ఞుఁడందుకొని 'భారద్వాజగోత్రమునకును హారితసగోత్రమునకు ననాదినుండి సంబంధముల్ ప్రసిద్ధముగా జరుగుచునే యున్నవనెను.

లలిత పినతండ్రితో 'బాబయ్యగారు, ఈగ్రంథమాయనకీయ్యండి' అనగా లోకజ్ఞుఁడిచ్చెను.

ఇది యుపాయనమాయని వసంతము నవ్వుచు మేమిది వరకె యీగ్రంథము లలితారచనమని యందలిచిత్రమునుబట్టి కనుగొంటిమనెను. వాగ్ధీరుఁడు శ్రీమంతునిఁబిలిచి నీయంగుళీయకమా కవయిత్రి కిచ్చెదవాయనెను. సరేయని శ్రీమంతుఁడట్లు చేసెను.

ఇట్లనుకొనుచుండఁగా బండి నిలిచిపోయెను. తిరుమణి తిరుచూర్ణముల ధరించిన వైష్ణవపుంగవులు బండ్లలోనికివచ్చి "అయ్యా యాత్రార్థులెవరయినఁ గలరా మేము సమస్తసదుపాయములను జేసెదము. తమపేరు తమపేరో తమరిదివరకొకసారి వచ్చినట్లున్నారు. రండి, రండి! స్వామిదర్శనము చక్కఁగాఁ జేయించెదము. స్వామివారి కళ్యాణోత్సవమిప్పుడే. స్వామిరంగరంగవైభవముల నలరారుచున్నారు.

17వ ప్రకరణము.

శ్రీమంతుని జనకుఁడు, జననియు, పిల్లలతో బంధుగులతో సింహాద్రియప్పన్న యుత్సవమనియు, పట్టణమునుండి వచ్చుచున్న కుమారునిఁగూడ సింహాచలేశ్వరుని దర్శనము చేయింతమనియుఁ దలంచి స్టేషనులోనికివచ్చి కుమారునిరాక నిరీక్షించుచుండిరి. శ్రీమంతుఁడున్న బండిదగ్గరకేవచ్చి యాతనిసోదరి 'అన్నయ్యా, దిగు, రా, అమ్మ నాన్న అంతా వచ్చియున్నారు మనమిప్పుడింటికివెళ్ళము. నీకు జబ్బుచేసినప్పుడమ్మ మొక్కుకుంది సింహాచలము తీసికొనివెడతామని అందులకని అంతా వచ్చియున్నాం, రా, దిగు." శ్రీమంతుఁడు నవ్వుచు సామాను సద్దుకొనుచు

న్నానమ్మాయనెను. ఇంతలో నాపె 'అన్నయ్యా, ఆ అమ్మాయియెవరురా' లలితవంకఁజూపుచు 'శకుంతల బొమ్మవలె ఉంది' అనెను. వాగ్ధీరుఁడామెనుజూచి 'ఆ బొమ్మను మీయన్నయ్య మీయింటికి తీసికొనివస్తున్నాఁడమ్మా. మీరందఱుకలిసి ఆడుకొందురుగాని' యనఁగానామె 'అన్నయ్యా నీపెండ్లామురా, నాన్న నీపెండ్లి చెయ్యాలనుకుంటున్నాఁడులే. అందుకే యింటిముందు మేడవేయించాఁడు. ఇళ్ళన్ని సున్నాలువేయించడము గోడ్లపాకతీసి మఱ్ఱిచెట్టుదొడ్లోవేయించడము, ఇంకా చాలామార్పులు నాన్న చేయించాఁడనెను. శ్రీమంతుఁడు 'సరేలే ఇదిగో నాతోలుపెట్టె యిది తీసికో యిదిగో ఆపిలు ద్రాక్షపండ్లబుట్ట. వానినా బాలికగైకొని 'అన్నయ్యా నాపట్టుపరికిణీ తెచ్చేవా బుల్లితమ్ముఁడికి మంచి ఫ్లానలు తెమ్మనివ్రాసెనే, ఆఉత్తరమందిందా, వాఁడికీమధ్య దగ్గుగావుంది. డాక్టరు మందిస్తున్నాఁడు. నాలుగుదినములనుంచి దగ్గడంలేదనే అంతా బయలుదేరి వచ్చేం. అదుగో అమ్మ నీకోసం ఎలాచూస్తున్నదో చూడు. ఎప్పుడూ నీమాటే చెపుతుందిరా. నీకు మినపసున్ని దాఁచి తెచ్చింది. అనుచుండఁగా శ్రీమంతుఁడు దిగెను.

లోకజ్ఞుఁడు లలితయు దిగిరి. వసంతం, వసంతం, అని కేకలువినఁబడెను. వసంతము తేరిపారఁజూడఁగా వసంతముతండ్రి యగపించెను. వారును సింహాచలేశ్వరుని తిరుణాలజూచుటకై వచ్చియుండిరి. రైలుబండిలో ముప్పాతికవంతుజనము దిగినట్లు కానుపించిరి. డిప్యూటీకలెక్టరును, కుమార్తెయు, జ్యోతిష్కుఁడు అంతా దిగిరి. వాగ్ధీరుఁడు నాతో 'యేమండి మీరెక్కడికివెళ్లుచున్నారోగాని యిక్కడదిగండీ యీవైభవము చూచిపోవుదురుగాని యనెను. నేనునుదిగి స్టేషనులోనికిఁబోయి నాటికెట్టుమీఁద

వ్రాయించుకొని సామాను దింపుకొంటిని. అందరము గలిసి బయలుదేరి సింహాచలముకొండ నంటియున్న విజయనగరము మహారాజావారి సత్రములో దిగితిమి.

అచ్చటినుండియే యనాసఫలరుచులు మమ్ములముకొనియెను. సత్రములో యెట్టియరటిగొత్తు లేవానికేని జిహ్వాచాపల్యమును బుట్టింపకమానవు.

వాగ్ధీరుఁడు, లోకజ్ఞుఁడు, లలిత, శ్రీమంతుఁడు వాని జననీజనకులాదిగాఁగలవా రొకచెంత విడిసి నెమ్మదిగాఁ బెండ్లిమాటలలోనికి దిగిరి. శ్రీమంతుని చెల్లెలు తండ్రితో నాన్న యీ అమ్మాయిని అన్నయ్యకు పెండ్లిచేసి మనయింటికి తీసుకొనిపోదామని లలితదగ్గరకువచ్చి 'నీవు మాయింటికి వస్తావా. నీకు మేడ కట్టివుంచాం. పెద్దగది. దానిముందు సావిడి. ముందూ వెనక వాసారాలు. గులాబీచెట్లు, బుల్లిబుల్లి అరఁటిచెట్లు అన్నీవున్నవి. రా! మాయింటికి. లలిత నవ్వుచు నూరకుండెను. లోకజ్ఞుఁడు మీనాన్నగారు రమ్మంటే వస్తున్నామమ్మా యనెను. వాగ్ధీరుఁడు శ్రీమంతుని జనకునితో మాట్లాడెను. వారిరువు రావలకుఁబోయిరి.

మీనాక్షి వసంతమును జూచి యాతనిదృష్టి తనయందుంచుటను జూచి యాతనిపై ననురాగవతికాసాగెను. తండ్రితో నాకీతని యందిష్టమనెను. ఆయుద్యోగియు సరేయని శ్రీమంతుని జనకుని దగ్గరకేగెను. ఆతఁడీయుద్యోగిని సత్కరించి 'ఏమిచెయ్యను మావాఁడు మూర్ఖముపట్టు పట్టినాఁడు. అదిగాక ఆతని సోదరియు, తల్లియు లలితనే చేసికోవలెనని తలంచుచున్నారు. ఈమె యెక్కడినుండి వచ్చినదో దైవమాయ తెలియదు. మీ చిన్నదానిని మావాఁడే అతఁడును శ్రీమంతునికి

తీసిపోవువాఁడుగాఁడు. ఆతనికిచ్చి పెండ్లిచేయించండి. మావాఁడు కట్నముపుచ్చుకోఁడట. నేనేమి చేయను. మీరిచ్చే కట్నముతో భూములుకొని వసంతునకిచ్చి యాతని సీమలకు బంపండి. కాదని ఒకవేళ మనము బలవంతముగాఁ బెండ్లిచేసినను వారిరువు రెడమొగము పెడమొగములతోనుండిన నేమిలాభము. కాని నేనిట్లగునని తలంపలేదు. పిల్లవాఁడు మూర్ఖించియున్నాఁడు. ఇంత చదువుచెప్పించి, వానితో విరోధపడి నేనుసేయునది యేమిగలదు. నేను పెద్దవాఁడనైనాను. ఇఁక యిల్లుదిద్దుకోవలసిన భారమతనిదే నాకేమికావలెను. కట్నములు పుచ్చుకోఁడట అట్లయిన నాకాడంబరము లెందులకు. ఈసింహాచలాలయములోనే వివాహము చేసెదను. మీరుండి శుభకార్యము జరిగించివెళ్ళండి. మా బంధుజనులు చాలమంది వచ్చియేయున్నారు. ఇదిగో రెండువేలు పంపమని విశాఖపట్టణము గజపతివారికి వ్రాసి తెప్పించెదను.

మీరు నామాటవిని వసంతమున కియ్యండి. నేను వసంతమును వారి వారిని మిమ్ములను సంధాన పరచెదను రండి. మీరు మరియొకలాగు ననుకోకండి. అతఁడు నాకు దగ్గరబంధుఁడు. మీఅమ్మాయి సుఖపడుతుంది. అదే మనకు కావలసినది. వారికి విశాఖపట్టణములోఁ బెద్ద లోగిలివుంది. ఇప్పుడు పదిసంవత్సరములనుండి అక్కడేవున్నారు. రండి యనగా వారిరువురు పోయి జ్యోతిష పండితునితో మాటలాడుచున్నారు.

యాత్రార్థిని వసంతముతో ననుచున్నది. శ్రీమంతునితో లలితను బెండ్లాడమని చెప్పు. నీ కామీనాక్షిని వివాహమాడవలెనని యున్నదా ఆ చిన్నది నీవంకఁ జూచుచున్నది.

ఆచిన్నదానిని నేను తిరుమల దేవాలయములోఁ జూచినాను. అప్పుడు మనదేశపు కట్లు బొట్టుతోనున్నది. ఎంతో

ముద్దులు మూటగట్టుచున్నది. కాని యిప్పు డెందులకనియో దొరసానివేషము వేసినది. అది యొక వినోదమై యుండనోపును. లేదా శ్రీమంతుని వివాహమాడుటకై, యాతఁడు సీమ చదువునకుఁ బోవువాఁడని విని యట్లుండిన నాతనికి హితముగా నుండునని తలంచి యిట్లు వేషమునుమార్చి యుండును. ఇప్పటి కాలమునకును మాకాలమునకును జాల వ్యత్యాసమున్నది. అప్పుడు వివాహవిషయ మింత చిత్రముగా లేదు. యుక్తవయస్సు రానిదే మగవాఁడు వివాహమాడెడివాఁడు కాఁడు. కొంచెమెదిగిన పిల్లతండ్రి సంప్రదాయమును,కులీనత నెంచి యొకరియింటికిఁబోయి ఇదిగో మాపిల్లను మీచిరంజీవి కియ్యవలెనని వచ్చినామని చెప్పుటయు సరేయని వారంగీకరించుటయు సంతటితో లగ్ననిశ్చయము, తర్వాత వివాహము ఇంతే" యనుచుండఁగా వసంతము మీనాక్షియందు దనకుఁగల యభిలాషమును వెలిబుచ్చెను. ఇట్లు వీరిరువురు సంభాషించుచుండఁగా, జ్యోతిషపండితుఁడును, డిప్యూటీకలెక్టరును వసంతము తండ్రితో మాటలాడిన పిమ్మట వసంతముతో మాటలాడుటకై వచ్చి "అబ్బాయీ, మా అమ్మాయిని నీ కియ్యవలె ననియున్నది" అనఁగాఁనే నాతఁడు చిరునగవు నవ్వి 'మావాండ్ల నడుగండి' అనెను. జ్యోతిష్కుఁడనుచున్నాఁడు. ఇఁక నొక జాములో మీనాక్షీ వసంతముల వివాహసమయము తటస్థించుచున్నది. వేళ్ళుమడచి గోచార మట్లున్నది. సమస్తశాస్త్రములు కాలయంత్రమున లీనమై యున్నవి. కాలతత్త్వము నెఱింగినవారికిఁక దెలియరాని దేదియునుండదు. లలితా శ్రీమంతుల వివాహమును స్ఫుటాక్షర పంక్తితో బ్రహ్మవ్రాసి యుంచినాఁడు. దానిక్రింద మీనాక్షీ వసంతముల వివాహమును వ్రాసినాఁడు. ప్రతివాఁడు నాబ్రహ్మ వ్రాతలను జదువలేఁడు. ఇది

వాస్తవము. లెండు. జనులు గుంపులుగూడి సింహాచలము నెక్కుచున్నారు. ఆసింహాచలేశ్వరుఁడు సంపత్కరుఁడు. డిప్యూటీకలెక్టరు "అమ్మా నీకీవసంతమం దిష్టముకలదా ?" అనఁగానే నామెసిగ్గుతో "లేకేమి" ఆతఁడును సీమచదువు నకుఁబోవును. వారును పట్టణవాసమందే నివాస మేర్పఱచుకొనినారు" అనుచు మరికొన్ని సంగతులను దండ్రితోఁజెప్పుచుండెను.

వసంతము జనకాదు లీమీనాక్షివంకఁ దేరిపాఱఁ జూచుచుండిరి. వసంతమును శ్రీమంతుఁ డిరువురు కేలఁ కేలుగీలించి పచారుగా ననాసతోటవైపునకు జనుచుండిరి. సత్రమునకువచ్చు బంధువులొకళ్ళ నొకళ్ళ గుర్తించుకొనుచు, ఎన్నాళ్ళకు జూశామోయి వీరన్నా యనఁగా, మీదయ ఆలావుంది. నాబోఁటి బీద వాఁడిమీద మీకెందులకు దయయుంటుంది." అనెను.

మఱియొకప్రక్క నొకఁడొక స్త్రీకేలు పట్టుకొని "ఇప్పుడైనావస్తావా- మాయింటికి నాన్న అమ్మా అంతా నిన్ను తీసికొని రమ్మన్నారు" అనఁగా నామె "తమ్ముఁడూఁ నాకు వచ్చుటకేమి సందేహము గలదు. మీబావగారికిప్పుడు శరీరము నిమ్మళించినది. సింహాచలంమొక్కు తీర్చుకొని వెడదామని వచ్చినాము. అరుగో మీబావగారు. ఆకొట్లలోఁ దిగినాము, నేను కొబ్బరికాయలు. అరటిపండ్లు, హారతికర్పూరము, కొనుటకు వచ్చి నిన్ను జూచినందులకు చాలసంతోషము, నేనువేసిన జేమచెట్టు కాయలు కాస్తున్నదా ? ఒక్కకాయైనా తినుటకు వీలులేకపోయినది. బుల్లితమ్ముఁడు పిందెలన్ని నలిపివేస్తున్నాఁడు కాఁబోలు. వాఁడికేమైనా బుద్ధి వచ్చిందా ? నే నేమొక్క పెట్టినా వాఁడు పీకివేసేవాఁడు. ఓమాటు నాన్నగారికెవరో పారిజాతపు మొక్క

తెచ్చియిస్తే నేనది మన దక్షిణపుగది దొడ్లో గాదికి ఎడమ ప్రక్కగా మనము మామూలుగా బీరపాదు వేసేవాండ్రమే, అక్కడవేసేను, నీళ్ళుపోసేను. అంతా అయింది. ముచ్చెమటలు పోసినవి. ఇంట్లోకివచ్చేను. ఎప్పుడువెళ్ళేడో బుల్లితమ్ముఁడు, నిము మములో పీకివేసి ఆవుముందర వేసేఁడు. మరిచిపోయినాను. మన ఆవు యీనిందా? కోడెదూడా పెయ్యదూడరా? ఈమాటు యీనితే ఆదూడ నాది. మొదటియీత పెద్దఅక్కయ్యదిలే, నాకక్కరలేదులే. నే నంత అన్యాయానికి ఒడికట్టుకోను. తమ్ముఁడూ నీవొక్కడవేనా వచ్చింది' అని యమాయకవు ప్రేమతోఁ బల్కరింపఁగా నాతఁడనుచున్నాఁడు. ఈయేడు యుత్సవముబాగా సాగుతుందని మనవూరివారు చాలామంది వచ్చారు. అక్కయ్యా! వెనుక లలిత అని ఒకఅమ్మాయి యుండేది జ్ఞాపకం వుందా. నీవు నాలుగోక్లాసులో చదువేటప్పుడు ఒకటోక్లాసు చదువుచుండేది. పెద్దకన్నులు బారువెండ్రుకల పిల్ల. ఆపిల్ల యిప్పుడెంత దయిందనుకున్నావు. నీవు అత్తవారి యింటికి వెళ్ళకముందే చాలా తెలివైంది అనుకునే వాండ్లా ఇప్పుడో పెద్దగ్రంథం వ్రాసింది. ఆగ్రంథమువంటి గ్రంథం మేమెక్కడా చూడలేదని గొప్పగొప్ప పండితులే అన్నారు. అనఁగా నామె "అవును తమ్ముఁడూ ఆపిల్ల మంచితెలివితేటలు గలది. ఆపిల్ల పినతండ్రి మంచివాఁడు. అతనికి భార్యలేదు. పిల్లలులేరు. ఎప్పుడూ లలితా అంటూ చుట్టుకొని తిరుగుచుండేవాఁడు. ఆపిల్ల అంతదైందిరా? మరి పెండ్లియిందా" అనఁగా నాతఁడనుచున్నాఁడు. 'పెండ్లి అయినట్టే ఇవాళ బహుశః కొండమీఁద సింహాచలస్వామి సన్నిధానమున జఱుగుతుందికాఁబోలు.' అయితే తమ్ముఁడూ, వారు చాలా కలవారుకదా! ఇలా ఒక్కరోజు కొండమీఁద పెండ్లిరా?

అనఁగా నాతఁడనుచున్నాఁడు. ఇప్పుడు చాలమంది వైదురోజుల బెడద పడలేక ఒక్కనాఁడే చేసికొనుచున్నారు. అదిగాక స్వామి సన్నిధానమాయెను." అననామె 'వారివారందరూ వచ్చేరా లలితయేది ఓమాటుచూచి మాట్లాడివద్దాము "యని యిరువురు లలిత నన్వేషించుచుండిరి.

18వ ప్రకరణము.

దైవవిధానముగొని యీఁడుచు నేనును కొండ యెక్కుచుంటిని. ఇరుప్రక్కల సలిలధారలు. కంటి కింపునింపు పైరుపచ్చలు, త్రోసికొనివచ్చు జనము, భక్త్యావేశమును వెలిఁగొల్పుభజనలతో మధ్యమధ్య అప్పన్నా! సింహాద్రి అప్పన్నా! యనుకేకలు, ఆపద్బాంధవా మహాప్రభోయను రోదసీకుహరమునిండు మహాధ్వానములు, చేగంటలు, తంబురలు, మృదంగధ్వానములు బధిరపంగ్వంధులగు భిక్షుకులయార్తనినాదములు కొండెక్కుచుండఁగానమ్మా "బాబు" అని యేడ్చు శిశువినోదములు తల్లులరుసరుసలు. ఇక్కడ విశ్రాంతిస్థలము విశాలము. ఈదొనలోనీరు త్రావుదము. ఇదుగో శ్రీమదాంజనేయులు ప్రత్యక్షదైవము ఆపదుద్ధారకుఁడు మహానుభావుఁడు మ్రొక్కండి కొట్టండి కొబ్బరికాయలను పుణ్యావచనములు, మరల పర్వతారోహణము, మధ్యమధ్య నిలుచుట, నిలుచునప్పుడెల్ల గుమిగామూఁగు భిక్షుకులతొందర

కిన్నెరస్వరతుల్యమగు గానము, వంటసామానులు, మూటలు ముల్లెలు మోసికొని వెళ్ళవలెనని పర్వెత్తుపదాతులకలకలము, ఇట్లుండఁగా "లెండి లెండి" విజయనగరము మహారాజుగారువచ్చుచున్నారను హెగ్గడులు చోపుదారులు, సవారిమోతలు, ఇసుక జల్లిన రాలని జనసంఘములో నీతల్లేమియని యొకభక్తుఁడరచునప్పటికి మహారాజు బోయలనునిలిపి నమ్రుఁడై పాదచారుఁడై వచ్చుట మహాసత్త్వసంపన్నుఁడగు నానందగజపతిని దర్శించి జనులు "బాబూ జయము జయమ"ని యుత్సాహపూరితులై చేయు నినాదములు. మరియొకవిశ్రాంతిస్థలము రావిచెట్టునీడక్రిందఅరుగు, అరుగున కెదురుగా శ్రీసీతారామలక్ష్మణులు పూజలు, అర్చకులు, పళ్లెములు బట్టఁగా మహారాజు గుప్పెడుకాసులను బోయుట, ఆపైన మరియొకఘట్టము, అరఁటితోటలు సింహాచలాధీశ్వరుని గోపురదర్శనము. అపూర్వకళాసమన్వితమగు శిల్పచాతుర్యము. జీవకళలొసఁగు చిత్రములతో నాహ్వానముచేయు సింహాచలాలయము ఇరువైపుల పందిళ్లు, ప్రబంధకీర్తన, పుష్పలావీజనము, విడిమొగ్గలు, పూగుత్తులు, దండలు, హారములు, విరబూచిన పూవులు, మల్లెలు మొల్లలు, కరవీరములు,ఎఱ్ఱసంపెంగలు, పాటలీపుష్పముల చెట్లు, చేమంతుల గుట్టలు, గన్నేరులకుప్పలు, మరువము, దవనము, ఏమిసౌరభము! కనుద్రిప్పిచూచితిమా ఎఱ్ఱయరఁటి, చక్కెరకేళీ అనాసప్రోవులు, పనస, పంపరపనస, కమలాఫలములు, ఇంకను ముందునకు సాగితిమా చిత్రవిచిత్రములగు బిందెలు, తప్పేలలు, కూజాలు, మరచెంబులు, పళ్లెములు, యివియని యననేల సమస్తవిధములైన పాత్రసామాను. ఇఁక రెండడుగులు—పూర్వసువాసినులగుంపులు, జితేంద్రియులై, పుణ్యక్షేత్రదర్శనమే జీవపరమావధిగా, లోకసేవయే విధాయకకృత్యముగా, పటాటోపరహితమైన

జీవయాత్రయే, ముఖ్యాదర్శముగా సంచరించు హిందూపుణ్యసువాసినులు లంగఅక్కడఁ జేరనేలయని చూతునుగదా—చిత్రచిత్రములైన తాచిప్పలు సన్నగాచారలులేక మెరయుచుండెను. ఒక్క మహిళజంట తాచిప్పలబేరమాడుచుండెను. మరియొకసుదతి ఊరగాయకై నిలువుతాచిప్పవిలుచుచుండెను. ఒక్కసువ్రతబుల్లి తాచిప్పచేతఁగొని, విడిచిపెట్టలేక ముద్దుపెట్టుకొని, దానినిఁగొనుటకై ద్రవ్యములేమికిఁ జింతించుచు ననుచున్నది. "ఏమోయి, ఈతాచిప్ప నాకు కావాలి, డబ్బులులేవు. నేయెఱిఁగినవాండ్రెవరైన వస్తారేమో అప్పుపుచ్చుకొని యిస్తాను. మరోరికి అమ్మకుండ నుంచుతావా! స్వామిదర్శనము చేసికొని తిరిగివస్తాను' వర్తకుఁడామాటకేమనునో విందామనుకొనుచుండఁగా నాతఁడనుచున్నాఁడు. "నేనెట్లా వుంచను అనేకులువచ్చుచు పోవుచుండు స్థలమిది. దానిభాగ్యమెంత! కావలసినతీసికొనిపొండి. ఈసారి యాత్రకువచ్చినప్పుడియ్యవచ్చును" ఈమాటలు వినఁగానే నాయొడలు పుల్కరించెను. భారతదేశమా! ఏమినీభాగ్యము ఆమె యేమియనునో యని వినుచుంటిని. ఇట్లనుచున్నది. "ఏమయ్యా, షావుకారు నీతాచిప్ప నేను డబ్బియ్యకుండ నెట్లు తీసికొనిపోఁగలను. ఒకవేళ మళ్లీ నీయాత్రకువచ్చులోపల చచ్చిపోయిన, నీఋణవిముక్తికై తిరిగి జన్మమెత్తనా! అమ్మో! అంతపనా! నాకువద్దు కానీ ఇంకాస్వామి తిరుణాలసాగలేదు. ఎవరైన మావూరివారురారా వారినడిగి పుచ్చుకొంటాను. వర్తకుఁడనుచున్నాఁడు కన్నీళ్ళు పుల్కరించుచు "అమ్మా నీదగ్గరయేమియున్నది." ఆమె మూట విప్పి చూచి నాదగ్గర పావులాయున్నది.' వర్తకుఁడు, నాకంములో ఒక బేడయియ్యండి అనుచున్నాఁడు, ఆమె 'అంతచాలా? శేరు అర్ధరూపాయిఅన్నావుగదా కొలచూడనీ' వర్తకుఁడుకొలిచి అర్ధశేరు

పావులా అగునుగాని మీకు బేడకిచ్చెద 'ననఁగా నీమెయనుచున్నది. నేనట్లుపుచ్చుకోను. పావులాయియ్యవలెను. నాకు ఒకరు రూపాయిన్నర బాకీయున్నారు. పోని యీపావులా యియ్యవలెనంటె ఇది ప్రొమిక్కబడికానుక. ఇది నీకిచ్చుటకుగాని, నేను తినుటకుగాని వీలులేదు. ఇట్టిసందర్భమున నానందగజపతివచ్చి యీబేరమునుగని 'వర్తకునితో అణాచిప్ప యిచ్చివెయ్య' మనెను, వర్తకుఁడనుచున్నాఁడు. "ఆమె పుచ్చుకొనదు, సర్కారువారు కనుక్కోవచ్చు"ననగా మహారాజుగారు స్వయముగా 'అమ్మా అది మీరు తీసుకొనండి మేము లెక్కయిచ్చెదము" ఆమహాసాధ్వి నవ్వుచు మీకు ఋణపడినను, వర్తకునికి ఋణపడినను స్వామికి ఋణపడినను ఒక్కటే. ఋణము వ్రణము. నాముక్తి పోదా? వద్దు. నాకు ఒకరు రూపాయిన్నర బాకీవున్నారు. వారు వస్తారేమో చూస్తాను లేకపోతేమానే ఇంకా స్వామితిరుణాల సాగలేదనెను, ఆనందగజపతినమ్రుఁడై అంజలిబంధముతో 'అమ్మా సింహాచలేశ్వరుఁడు నీయందేమాకు ప్రత్యక్ష దర్శనమిచ్చుచున్నాఁడు. నీపేరెవరు నిన్నుగని మాజన్మసార్థకమైనది. ఔరా యీశ్వరవిలాసమని" అక్కడనట్లే నిలిచెను. స్వామి కోవెలద్వారమందుకంటె నీమహిళామణి సన్నిధానమందు జనము క్రిక్కిరిసెను! ఆనందగజపతి నిశ్చేష్టితుఁడాయెను. నేను విభ్రాంతుఁడనైతిని వాగ్ధీరుఁడెట్లోయిచ్చటికి వచ్చియున్నాఁడు. గజపతిక్షితీంద్ర ఆమె దైవావతారము. ఆమెకుఋణపడిన మహామహుఁడు తాకతప్పఁడు. సింహాచలేశ్వరుఁ డిప్పుడు గుడిలోలేఁడు, మూలవిరాట్టు కళావిహీనముగానున్నది. ప్రాయశః యీయమ ఋణప్రదాతను, వెదకితీసుకొని వచ్చుటకుఁబోయియుండును' ఇట్లనుచుండగా గుంపులోనుండి యొకఁడు జనమును ద్రోసికొనివచ్చెను. ఆతనిఁజూ

చి యీమె 'జానకి రామయ్యా'నీదగ్గరయేమైన లెక్కయున్నదా యనెను. అతఁడనుచున్నాఁడు.' 'నీకు బాకీయున్నరూపాయిన్నర తెచ్చినాను. ఇదుగో తీసికొమ్మని చేతిలోవేసెను. అమె సంతోషమునకు మితిలేదు. అందులోనుండి పావులాతీసి వర్తకునికిచ్చెను. వర్తకుఁడు పుచ్చుకొని కన్నులనద్దుకొని దానినిఁ బ్రత్యేకముగా దాఁచెను. ఆనందగజపతి ఆయమతో మాకుసెలవా" యనెను. ఆమె "నాసెలవేల మీరు మహారాజులు నేనొక బీదబ్రాహ్మణిని" అనఁగా నాగజపతి యనుచున్నాఁడు. "మూర్తీభవించిన తేజోరాశివి. దైవమును వశముచేసికొనిన తపశ్శాలినివి నిన్ను జూచి నీయందుఁ బ్రతిష్ఠింపఁబడిన యీశ్వరవిలాసము జూచిన భవబంధములు పాయును. నేఁడు సుదినము"న నామె నాకేమో మీమాటలర్థము కాలేదు. నాకు తపస్సురాదు. నాకు తేజస్సు లేదు. ఈబుల్లిరాచిప్ప బాగున్నది. ఇదికొన్నాను. మాజానికిరామయ్య మంచివాఁడు. అప్పు అదనుకురాదు. అయినాయిచ్చాఁడు. చాలామంది రాచిప్పలు కొన్నారు. దీనికిమీరింతగా ననుట నాకు తెలియుటలేదు." అనగా వాగ్ధీరుఁడమ్మా! నీమహిమ నీకు దెలియదు. తపస్సనఁగా కాళ్ళు ముడుచుకొని ముక్కులు బిగపట్టి ఊపిరినాళములు బిగదన్నుట కాదు. నీతినిఁ బ్రపంచవర్తనమందు ప్రతిక్షణము ప్రవేశపెట్టుటయే తపస్సు—నీసత్కర్మమే తపస్సు. అదియే యానందగజపతి వంటి మహాప్రభువును నీదరిఁ జేర్చినది. ఆమె యిట్లనుచున్నది. "మీమాటలు నాకుఁ గంపమును గలిగించుచున్నవి. మహారాజుగారి డబ్బు పుచ్చుకోలేదని మెగతాళి చేయుచున్నారా. నాకాయన బాకీలేఁడు. నేనెట్లాయన ద్రవ్యమును బుచ్చుకొందును" వాగ్ధీరుఁడందుకొని "అమ్మా నీనిరతియే తపస్సు. ఋషులనాటి బిడ్డవు. ఏమండీ జానికిరామయ్యగారు

మీరాయంతట మీరు వచ్చినారా యీయేయుత్సవమునకు" నఁగా జానకిరామయ్య యన్నాఁడు. "నేనీయేడు రావలెననుకోలేదు. ఒకజాముక్రింద నాకీసంకల్పము గలిగినది. ఇఁక నాఁగలేకపోయినాను. రూపాయిన్నర ఆమెది యామెకియ్యవలెనను తీవ్రచలనము కలిగినది. అప్పుడు రైలువేళయైనది. వచ్చియిచ్చి ఋణముతీర్చుకున్నాను. ఇంతే" ఈపల్కులు విని యందాశ్చర్య వివశులైరి. స్వామి కళకళలాడుచున్నాఁడు. తిరుణాల బయలుదేరవలయును. రమ్మని శ్రీవైష్ణవుఁడు వచ్చి పిలువగా ప్రభువుతో పాటందఱచట నుండి వెడలిరి. స్వామి తిరుణాల తిరువీథులు వేంచేయుటకు రంగరంగ వైభవముల బయలుదేరెను. మంగళవాద్యములు కొండల నుండి ప్రతిధ్వను లీనుచుండెను. జనము క్రిక్కిరిసి యుండెను. కొండమీఁద సత్రములో లోకజ్ఞుఁడును యాత్రార్థినియు వంటలు చేయించుచుండిరి. కొంచెమిటు కల్యాణమంటపములో రెండువేదికల దగ్గర నిరువురు పెండ్లివారుండిరి. లోకజ్ఞుఁడు లలితను మంగళస్నానము చేయించి తీసికొనివచ్చెను. శ్రీమంతుఁడు మంగళస్నానము లాచరించి వచ్చెను. మెరసిపోవు మధుపర్కములను గట్టుకొని లలితా శ్రీమంతు లిరువురు తలఁబ్రాలు పోసికొనిరి

కొంచెమిటు, మీనాక్షీవసంతములును తలఁబ్రాలు పోసికొనిరి. యిరువురు స్నేహితుల కొక్కసారి వివాహము. జ్యోతిష్కుఁ డమందానంద కందళిత హృదయుఁడై మిన్నుఁ జూచుచుండెను. ఆనందగజపతి లలితా వివాహముజూచి "ఈమెయేనా నవలాలలిత" అని వజ్రపుటుంగర మొసఁగి యామె గ్రంథరచనకై యొక యగ్రహార మొసంగెను. తనరాజ్యమందలి యుద్యోగస్థుని పుత్రికయగుటచేత మీనాక్షి కొకయంగుళీయకము నొసఁ

గెను. ఆసందర్భమున వాగ్ధీరుఁ డమృతవాక్కులతో గంభీరోపన్యాసమును జేసెను. వధూవరులు నందఱీనీతులకు తలలూపిరి. నూతన మిథునములు లేచి గుడిలోనికి వేంచేసి స్వామిదర్శనము చేసి, మ్రొక్కి స్వామినిసేవించి కొండదిగి మహానందమునఁ దమ గృహముల కేగిరి. నేనును నాదారినిఁ బోతిని.

సమాప్తము.

END OF
TITLE